

ఆర్.యస్.మూవీస్
మల్లమ్మకథ
నిర్మాత: బి.వెంచురామయ్య
దర్శకత్వం: అక్కినేని సంజీవి
మాటలు: వేటూరి
సంగీతం: ఎస్.పి.కోదండపాణి



చలం సమర్పించు
శ్రీ రమణచిత్ర ఇంటర్నేషనల్ వారి
దేవుడమ్మ

జ్యోతి

జూన్ 1973

సచిత్ర మాస పత్రిక సంపుటి 11, సంచిక 5.

విషయసూచిక

ముఖచిత్రం అంజలీ పిక్చర్స్ 'భక్తతుకారాం'లో అక్కినేని నాగేశ్వరరావు

సంస్థాపకులు . మేనేజింగ్ ఎడిటర్

శ్రీ శే వి వి రాఘవయ్యా శ్రీమతి వి. లీలావతి రాఘవయ్యా

చిరునామా జ్యోతి, 7 A శివాజీ స్ట్రీట్, టి నగర్, మద్రాసు-17

సంవత్సర చందా రు 12/-. (ప్రత్యేక సంచికతోసహా). రు 15/-


శ్రీధర్
ప్రొడక్షన్స్
సమర్పించు
నిర్మాతలు
సూర్యచంద్రరావు
గిరిబాబు
దర్శకత్వం
కెయస్ ప్రకాశరావు
సంగీతం రమేష్‌నాయుడు
సౌత్ డిస్ట్రిబ్యూటర్స్: లక్ష్మీ కంబైన్స్
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

తొలిమాట

ఎంత ప్రయత్నించినా సరియైన కాలానికి జ్యోతిని పాఠకుల కందించలేకపోతున్న కారణం జ్యోతి ప్రచురింపబడుతున్న మద్రాసు నగరంలో ఇంకనూ మెరుగుపడని 'కరెంటు కోత' వున్న పరిస్థితి జూలై సంచికను జూలై ఒకటో తేదీకి ముందుగానే పాఠకులకు అందేలా ప్రయత్నం చేస్తున్నాము.

* * *

గత సంచికలో మామాటగా చెప్పినట్లే జ్యోతి సినిమా శీర్షికలో మార్పును మీరు గ్రహించగలరు మీ అభిరుచుల కనుగుణంగా ఎప్పటికప్పుడు 'నావెల్టీ' చూపించాలని మేము చేసే ప్రయత్నాలు పాఠకుల మన్ననలు పొందగలవని ఆశిస్తాము. పాఠకుల సలహాలు, విమర్శలు ఎల్లప్పుడూ ఆహ్వానిస్తోనే ఉంటుంది జ్యోతి.

* * *

ఈ సంచికలో ఒక ఆకర్షణ యువతి, యువకుడు, ప్రేమ, పెళ్ళి, వీటికి ఓ కార్టూనిష్టు రూపకల్పనగా ఈ సంచికలో ప్రచురించిన శ్రీ జయదేవ్ కార్టూన్లున్నాయి

* * *

'డెత్ ప్రజంటేషన్'లాంటి గుండెలు పిండే కథలకు కథావస్తువు దొరకనీయని సమాజం మన కెన్నటికొస్తుందో?

వె. వేణుగోపాలరావు

ఫిలింఫేర్ 'ఉత్తమ' మళయాళ చిత్రం చంపరతి ఆధారంగా,
'ఉత్తమ' నటి రోజారమణితో న్యూవేవ్ చిత్రం!



శ్రీ గౌరి ఎంటర్‌ప్రైసెస్ వారి

కన్నెవయసు

తెలుగు న్యూవేవ్ చిత్రము

నిర్వహణ ఎస్. భావనారాయణ నిర్మాత ఎస్. వి. నరసింహారావు

దర్శకత్వం O S R ఆంజనేయులు

ఉత్తరాలు

"జ్యోతి" ని నేను ప్రతినెలా తప్పక చదువుతాను. మే నెల 'జ్యోతి' జ్యోతిలా వెలిగిపోతున్నది. కథలు ఇంట్రస్టు గా యున్నవి.

'పతిత–పతివ్రత' చిన్నదేకాని రచయిత సంఘంలో జరుగుతున్నది చక్కగా చెప్పారిందులో. ప్రతి నెలా ఇలాగే మంచి కథలతో, మీ చేతులలో చక్కగా ముస్తాబై, మా హృదయాలలో సదా 'జ్యోతి' వెలుగుతుండాలని ఆకాంక్ష.

—శుక్లశ్రీ, నిజామాబాద్

'ఈ కథ ఎలా ముగుస్తుంది నేస్తం' చాలా బావుంది. 'ఆశ మిగిల్చిన నిరాశ' సారోఫుల్‌గా వున్నది. దీనిని రచించిన కె. వి. జె. మోహనరావుగారికి మా అభినందనలు. 'మరో ప్రేమ కథ' సీరియల్ ఈ సంచికకే 'హైలైట్', 'కబుర్లు' అనే శీర్షిక వలన మాకు తెలియని ఎన్నో విషయాలు మా కు తెలిశాయి. చలసాని ప్రసాదరావుగారికి మా హృదయపూర్వక అభినందనలు. ఇంకను సినిమా శీర్షికకు సరాగమాల హైలైట్. జోక్సు మమ్మల్ని చాలా కడుపుబ్బ నవ్వించాయి. ఈ నెల జ్యోతిపత్రిక మమ్మల్ని ఆనందసాగరంలో ముంచితేల్చిందంటే నమ్మండి.

పి. వేణుమాధన్, డి.ఎల్.ఎన్.ఆర్. నాయుడు, ఎన్. కె. అశోక్‌కుమార్, ఆర్. నారాయణప్రసాద్.

సూర్యాపేట.

ఈ నెల 'జ్యోతి' బాగుంది. కథలలో నరసింహంగారి 'సతీవ్రతుడు' అద్భుతంగా ఉంది. కథ ఎంత లైట్‌గా, హాస్యంగా మొదలవుతుందో, అంతకంటె ఎక్కువ విషాదంగా, ఎవ్వరూ ఊహించలేనంత గుండెలుపిండే దుఃఖంతో ముగుస్తుంది. గణేశ్‌పాత్రోగారి 'మరో ప్రేమ కథ' కోసం నెల నెలా ఎదురు చూస్తున్నాను, చదవగానే మళ్ళీసంచిక ఎప్పుడో రావడం అనిపిస్తుంది. 'సరాగమాల' లాంటి శీర్షికకు తక్కువ స్థలం కేటాయించడం విచారకరం. మూర్తిగారి కొత్త సామెతలు నవ్వు తెప్పించాయి.

— జి. భూపాల్‌రెడ్డి, నిజామాబాద్

మే 73 జ్యోతి ముఖచిత్రం ముచ్చటగా వుంది. ఈ నెలలో చ ల సా ని ప్రసాదరావుగారి 'కబుర్లు' నా కెంతగానో నచ్చాయి. సతీవ్రతుడు, తారుమారు, రచనలు ఇంటరెస్టుగా వున్నాయి. 'ఆశ మిగిల్చిన నిరాశ' చదివినవారు ఇంకెప్పుడూ అలాంటివాటికి దూరంగావుంటారనటంలో సందేహంలేదు.

— ఆర్. వేణుగోపాలరావు
కమ్మూరు.

కబుర్లు



చలసాని ప్రసాదరావు

కళాసేవ అనేది ఈ అణుయుగంలో ఓ మాడర్న్ దురదగా రూపొందింది. అకాడమీలు పుట్టాక గోకినకొద్దీ పెరిగే సుప్రసిద్ధ రోగంగా సదరు దురద స్థిరపడి పోయింది. అందువల్ల సహజంగానే మన కళారంగాలన్నింటా ఈ దురద గొడ్లే ప్రత్యక్షం. వారే కళా ప్రముఖులు! వారు మెచ్చిన దురదే కళ: వారికి నచ్చిన పుళ్లే కళాఖండాలు.

ఈ దురదగాండ్లను దృష్టిలో ఉంచుకునే కాబోలు వెనకటికో పెద్ద మనిషి 'కళోద్ధరణకై మనం చేయవలసిన 'త్యాగములెవ్వి'' అనే ప్రశ్నకు సమాధానంగా "వాటి జోలికి పోకుండుటయే!" అని సెలవిచ్చాడు!

'కళ' అనగా చిలుంపట్టిన తప్పేలాలకు కళాయి వేయించుట అని నిర్వచించగల కళా సుబ్బిశెట్ల రాజ్యం మనది. కళనో త్రాసులో, చింతపండును మరో త్రాసులో వేసి మరీ సునాయాసంగా ఖరీదు కట్టేయగల కళాయి షరాబుల చిలుం సమాజం మనది. కనుక పై సమాధానం ఇచ్చిన పెద్దమనిషి నిజాయితీని మనం సులభంగానే గ్రహించగలం!

'పూర్వం ప్రభువులే కళాపోషకులు. ప్రస్తుతం ప్రజలే ప్రభువులు గనుక వారే కళాపోషకులు' అని సుబ్బిశెట్టిగారి గుమాస్తాల్లాంటి కళాకారులు కొందరడపాదడపా ప్రవచిస్తూంటారు. వారు అనుభవజ్ఞులూ, బ్రతకనేర్చినవారూనూ. పెళ్ళికో పంచరత్నం, తద్దినానికో సంగీత కచేరీ, సమర్తకో డాన్సు ప్రోగ్రాం సాగించి, ఆ వచ్చిన తండులాలతో సంసారం నెట్టుకురానేర్చిన అదృష్టవంతులు వాళ్ళు.

వీరి సంగతెలాఉన్నా ప్రస్తుతకాలంలో నిజమైన కళాపోషకులు బ్లాక్‌మనీదండిగా గల పనిలేని మంగళ్లనేది మాత్రం ఖోస్లా కమిటీకూడా కాదనలేని నిజం.

అడ్‌హాక్ కమిటీల్లోనేగాదు, కళా సంస్థల్లోనూ వీరే ప్రముఖులు-సుబ్బిశెట్టిని అడ్‌హాక్ కమిటీలోనో తద్దినపు భోక్తల కమిటీలోనో మెంబరుగా వేస్తే అందులో విశేషం ఏమీలేదు. బొజ్జగల శతభోక్తల్లో వీడూ ఓ భోక్త అవుతాడంతే. అందుకని ఎంతో కొంత చింత

పందో, బెల్లమో భూరి విరాళంగా పుచ్చుకుని కళాసంస్థల పెద్ద పీటలు సదరు సుబ్బిశెట్లకు రిజర్వుచేయడం సత్సాంప్రదాయమయిపోయింది.

ఈ విషయంలో వీరికి పోటీదారులెవరూ లేరు. తెల్లటోపీ లెట్టుకుని, టోపీలు వేస్తూ కాలక్షేపంచేసే నిక్షేపరాయుళ్ళు తప్ప. వీళ్లకివి అలంకారాలుగా కాక అవసరాలుగానే తయారయ్యాయి.

ఈ కళాసేవకులు(ప్రభుత్వంవారు ఉదారంగా యిచ్చే గ్రాంట్లతోనే అనుకోండి) ఘనంగా కళాసంతర్పణలు చేయిస్తుంటారడపాదడపా! అమాయకులు విస్తళ్ళు వెదుక్కుంటూంటే వీళ్ళుమాత్రం సదరు సంతర్పణలకు ప్రారంభోత్సవం చేయనే తెంచిన టోపీదాసుతో లావాదేవీలు సరిజేసుకుంటూంటారు.

“చూడండీ! మేమెందరికి ఇలానిత్యం కళాన్నదానాలు చేస్తున్నామో! వచ్చే ఏడాది సంతర్పణలకు మీరు రెట్టింపు గ్రాంటివ్వాలి సుమండీ! అన్నట్లు, మరచేపోయాను, మా బామ్మర్దిగాడు మొన్నే మెట్రిక్ పరీక్ష రాశాడు. ప్యాసవుతాడు లెండి, పేపర్లు దిద్దేవాళ్ళు కొందరీ సంతర్పణలోనే ఉన్నారు. మార్కులు వెయ్యక చస్తారా' మీరు మాత్రం మర్చిపోకుండా మీ డిపార్టుమెంటులో మా వాడిని ఆఫీసరుగా వేయించాల్సిందే!” అంటూ ఇల్లు చక్కబెట్టుకుంటుంటారు.

ఈ బాపతు కళా సుబ్బిశెట్టిగారొకర్నా మధ్య ఓ అమాయకుడు ఇంటర్వ్యూ చేస్తూ “మీకు ప్రత్యేకాభిమానం గల సృజనాత్మక కళ ఏమిటండీ?” అని ప్రశ్నించాట్ట! అందుకా మహానుభావుడు పిర్రగోక్కుంటూ “ఇన్‌కంటాక్స్ లెక్కలు తయారు చేయటం” అని సెలవిచ్చాట్ట తడుముకోకుండా!

ఇదేదో జోక్ అనుకోనక్కర్లేదు: ఈ బాపతు సృజనాత్మక కృషి మన అకాడమీల్లోనే జాస్తీగా ఉందని ఆ మధ్య ఘనమైన ఏలినవారే ఖోస్లా కమిటీని వేశారు, విచారించమని.

సదరు ఖోస్లా కమిటీ వారీ మధ్య ఘనమైన మన భాగ్యనగరానికి ఏతెంచారు: ఇక్కడి కళాసుబ్బిశెట్ల పరిచయం పొంది ధన్యుల మవుదామని. వారి గౌరవార్థం ఓ అకాడమీ అధ్యక్షుల వారు విందుజేసి తనకు ఇష్టులైన కళాకారులను కూడా కొందర్ని పిలిచేరు; సదరు అధ్యక్షులవారి ఇష్టులైన కళాఖండ నిర్మాతల్లో ఇద్దరికి ఒకరంటే మరొకరికి పడదు: అందుకని ఒక కళాఖండం ఎంత చింతపండుకు సమానం అనే సరదా చర్చరాగా వారిద్దరూ వాదోపవాదాల్లో పడి తిట్టుకున్నారు.

ప్రేమ పెళ్ళితో సమాప్తం అన్నట్లు మన వాదోపవాదాలు కూడా తన్నులాట్లోనే గదండీ ముగిసేది. అలాగే వారిద్దరూ

చివరకు "నీకేం తెల్సురా ముసలికుంకా?" అంటే "నీకేం తెల్సురా కుర్రకుంకా? అరకిలో చింతపండు అయిదు కళా ఖండాలకు సమానంరా?" అనుకునే దాకా వచ్చి ఆఖరికి వారిలో ఒకరు ఫోర్క్, మరొకరు రొట్టెలచాకూ తీసుకుని ఒకరి మీదొకరు లంకమీది కెగిరిన ఆంజనేయుల వార్లలా లంఘించేరట.

దాంతో బెదిరిపోయిన ఖోస్లా కమిటీ వారు "అయిదరాబాదులో చాలా మంది ఉత్సాహ వంతులైన విప్లవ కళాకారులున్నారు!" అనుకుని విమానం ఎక్కేశారు. ఇది మన తెలుగు కళాకండముల రంగమునకే గర్వకారణం గదా!

ఇది ఓపిగ్గా చదివిన వారిలో కొందరు అమాయకులు అనుకోవచ్చు "ఈ కబుర్ల రాయుడికి మన కళాఖండముల రంగము మీదా, ఘనమైన మన మహత్తర కళా కండముల రచయితల మీదా ఏదో కసి ఉన్నట్లున్నదే!" అని.

నిజమే! ఈ నాటి ఈ కృత్రిమ విలువల కృతక సమాజపు కళల మీద కసిలేని వారెవరేనా ఉండగలరా?

ఉంటే మాత్రం వారి ఆరోగ్యాన్ని గురించి అనుమానించవలసిందే! బాధపడవలసిందే!


తిమిర సమీరం

తిమిరం సమీరమైతే
తీతువు దాని సవ్వడి.
మిణుగురు దాని వేగం.
దివాంధం ఆవేగం.
ఘలందక్కని కార్మిక స్వేదం
దాని తేమ.
ఎగిరివచ్చే చింపిరి విస్తరాకు
బలాత్కరించబడ్డ లేమ.
ఆ అబల ఆక్రందన దాని సుడి.
ఆ సమీర వేళ
పాపం ఆనే విహంగం
కేరింతలతో స్వేచ్ఛగా ఎగురుతుంది
సత్యం కూల్చబడుతుంది
తిమిరం = ?
అధికారపు అజగరాల
ఆహారం అది.
కనబడకుండా పరుగులెత్తే
ఆకాశపు నది.
తిమిరం సమీరమైతే
తీతువు దాని సవ్వడి.
కలి దానికి గుడి.
గతం దానికి నూపురం
భవితవ్యం-ఏమో కావచ్చు మరి గోపురం

—సుధామ

యువతరానికి వెల్గుబాట, గతతరపు పెట్టని కోట

తాతాజీ



ఎప్పటి కప్పుడు సాహిత్య ప్రయోజనం పరమ లక్ష్యంగా పెట్టుకుని సాంఘిక, ఆర్థిక, నైతిక విలువలను అంచనా కట్టిన మహా మేధావి రచయిత. అందుకే అన్ని తరాల వారికీ ఆత్మీయులయ్యారాయన. అనుపమానము, ఆదర్శవంతమూ అయిన కృషితో ఆంధ్ర సారస్వతానికి కొత్త జిలుగు, కొత్త పుష్టి యిచ్చిన మహా మనిషి.

ప్రసిద్ధ పండితులు, పత్రికా రచయిత విమర్శకులు, సంస్కరణాభిలాషి, సహృదయుడు, ప్రగతిశీలుడు, యువతరానికి వెల్గుబాట, గత తరపు పెట్టని కోట తాతాజీ-కన్నుమూయడంతో-ఒక సాహితీ యుగం అంతరించిందనే చెప్పాలి. ఏరీ అటువంటి మహనీయులు మనకి? పాత కొత్తల మేలుకలయికల పంటను కంట చూపకల్గిన మహామనుషులేరీ ఇంక? 86 సంవత్సరాల కురువృద్ధు. మహామహుల లక్షణాలను పుణికి పుచ్చుకుని సామాన్యునికి అతీతంకాకుండా నిలబడిన, దిట్ట. వయః ఎనభై ఆరేగాని తాతాజీ మనసెప్పుడూ పాతికే. అంత పెద్ద వయసులో కూడా వర్తమాన సాహితీ కార్యక్రమాలతో సన్నిహిత సంబంధం ఏర్పరచుకొని తన మనస్సును నిత్యనూతనంగా గతం

లోని మంచిని పంచుతూ,వర్తమానంలోని మంచిని గ్రహిస్తూ - అటు ప్రాచీనులకీ యిటు నవీనులకీ కూడా సన్నిహితులూ హితులూ అయ్యారు తాతాజీ. ఎవరినైనా సరే—ఆప్యాయంగా పల్కరించి వారి అభిరుచులను గ్రహించి వారి కనుగుణం అయిన సలహాలనిస్తూ యువతరానికి ఆప్త మిత్రులయ్యారు తాతాజీ.

దాదాపు ఆరు దశాబ్దాలపాటు తెలుగు భాషకు, తెలుగు సాహిత్యానికి, తెలుగు సంస్కృతికి ఎనలేని సేవచేశారు. పాత పాళీ కొత్త పాళీలతో తెలుగు సాహితీ ప్రియులపై చెరగని ముద్రవేశారు తాతాజీ. 'కొండెగాడు' 'సమదర్శిని' 'జనవాణి' 'కాగడా' మొదలైన పత్రికలకు సంపాద కత్వం వహించి తెలుగు పత్రికా రచనకి ఒరవడి ఏర్పరచారు. నేడు మనకు అల వాటు అయిపోయిన వ్యావహారిక భాషకు పునాది వేసినది తాతాజీ అంటే సత్య దూరం కాదు. తెలుగు భాషకు కొత్త గొంతుని, కొత్త శైలిని కొత్త అందాన్ని హుందాని యిచ్చిన ఘనత తాతాజీకే దక్కుతుంది.

ఆంధ్ర భాషాభ్యుదయానికి ధర్మారావు గారి కృషికి చిహ్నమే వారికి శ్రీ శృంగేరీ పీఠాధిపతులు ప్రసాదించిన ఆంధ్ర విశా రద. ఆయన బహుగ్రంథకర్త. పాత పాళీ, కాగడబ్బా ఆంధ్రతేజము, మబ్బు తెరలు మొదలైన ఖండకావ్యాలు, ఉషః కాలం, కొవ్వురాళ్ళు అనే నవలలూ విలాసార్జునము, తప్తాశ్రుకణం, అవన్నీ నీకళ్ళేనా అనే నాటకాలూ, దేవాలయం మీద బూతుబొమ్మలెందుకు? ఇనుప కచ్చ డాలు, పెళ్లిదాని పుట్టుపూర్వోత్తరాలు మొదలైన పరిశోధనా గ్రంథాలు, పారి జాతాపహరణం భావప్రకాశిక, విజయ విలాసం, హృదయోల్లాసంవంటి వ్యాఖ్యాన గ్రంథాలు,కొత్తపాళీ,ఆలిండియాఅడుక్కు తినేవాళ్లూ, ఓనమాలువంటి హాస్యగర్భిత మైన వ్యంగ్యరచనలూ అనేకం వారి కలం చిందించింది. అవి ఎప్పటికీ సరికొత్త వూహలు రేకెత్తిస్తాయి మనలో.

మాలపిల్ల, రైతుబిడ్డవంటి సంస్కార వంతమైన సినిమాలకు కూడా వీరు రచన సాగించారు.

ఎప్పటికప్పుడు సాహిత్య ప్రయోజనం పరమలక్ష్యంగా పెట్టుకుని సాంఘిక ఆర్థిక నైతిక విలువలను అంచనా కట్టిన మహా మేధావి రచయిత తాతాజీ. అందుకే అన్ని తరాలవారికీ ఆత్మీయులయ్యారాయన. అనుపమానమూ, ఆదర్శవంతమూ అయిన కృషితో ఆంధ్ర సారస్వతానికి కొత్త వెలుగు, కొత్త పుష్టి యిచ్చిన మహామనిషి తాతాజీ.

సంపూర్ణంగా జీవితాన్ని అనుభవించిన పూర్ణపురుషుడు.

సెప్టెంబరు 19, 1887 లో పుట్టి, మే 5 నాడు కాలధర్మం చెందడంతో ఒక వేగుచుక్క రాలిపోయింది —- తెలుగు సారస్వతాకాశంలోంచి. కాని వారు మిని మిమ్మిన సాహితీ తారలు ఎప్పటికీ సాహితీ బంధువులకు దారిచూపే దీపకళికలుగా నిలుస్తాయి.

—కె. రామలక్ష్మి..



బొమ్మల్లో తేడాలు చూడండి !

పైన కన్పించే రెండు బొమ్మలూ చూడ్డంతోనే ఒకటిగా కన్పించినా ఆ రెండు బొమ్మలలో ఆరుచోట్ల తేడాలున్నాయి. ప్రయత్నిస్తే సులభంగానే మీకు కన్పిస్తాయి చూడండి. అంతగా మీరు కనుక్కోలేకపోతే ఈ సంచికలోనే 31 పేజీ చూడండి.... ఒక్కమాట సార్ 31 పేజీ చూసేముందు మరోసారి ప్రయత్నించి చూడగూడదూ:

స్పెషల్ ప్రివ్యూ

నవోదయ ఆర్ట్ పిక్చర్స్

జగమే మాయ


'ఒయాసిస్'

ఫార్ములా చిత్రాల ఎడారిలో దాహంతో గొంతుక తడారిపోతున్న తెలుగు ప్రేక్షకులకు ఒయాసిస్‌లు కావాలి! తెలుగు ప్రేక్షకుల దాహం తీర్చే ఒయాసిస్ కావాలంటే సాహసం అనుభవం, పట్టుదల మూర్తీభవించిన వ్యక్తులు కావాలి! ఆ వ్యక్తులు ఓ ఒయాసిస్‌లాంటి చిత్రాన్ని నిర్మించాలి!

యస్ సర్స్! వస్తున్నాం! కేవలం ఉపోద్ఘాతమే గాక, మీకు త్వరలోనే ఓ ఒయాసిస్ సంధించబోతున్న



చిత్రీకరణ ప్రారంభం. నిర్మాత శ్రీ సుబ్బారావు, నిర్వాహకులు శ్రీ పూర్ణచంద్రరావు పంపిణీదారులు శ్రీ శివరామకృష్ణయ్య. నటి విజయలలిత చిత్రంలో ఉన్నారు.



నటించేముందు స్క్రిప్టును పఠిస్తూ.......


శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, శ్రీ పి. వి. సుబ్బారావు గార్ల 'రికార్డు బ్రేకింగ్ ఫీట్' గురించి తెలుపబోతున్నాం.

'ది రికార్డ్'

శ్రీ ఎ. పూర్ణచంద్రరావు (ఫార్ములా పద్ధతి గిట్టదు. కొత్తదనం, కొత్త ప్రయోగం! తెలుగు ప్రేక్షకుల కెప్పుడో అందించిన దిట్ట. రౌడీరాణి, పాపం పసివాడు వాటికి వెనుకనున్న బలమైన చెయ్యి) నిర్వహణలో, శ్రీ పి. వి. సుబ్బారావు (నూతన తారలను పరిచయం చేస్తున్న శ్రీ సుబ్బారావుగారికి సినిమా ఫీల్డులో అనేక సంవత్సరాలుగా నిండైన అనుభవం వుంది) నిర్మించిన జగమేమాయ అనేక విధాలుగా ఓ రికార్డు. అతి తక్కువ వ్యవధిలో — కేవలం 27 రోజుల్లోనే మొదటి షెడ్యూలు... సారీ అలవాటు చొప్పున వచ్చేసింది... కేవలం 27 రోజుల్లోనే మొత్తం చిత్ర నిర్మాణం జరిగింది... జగమేమాయ మీ కన్నుల విందు కలిగించేలా, అతి సుందరమైన ప్రకృతి రామణీయకత ప్రతిఫలించే మైసూరులోని కూర్గుకొండల ప్రాంతంలో చిత్రీకరించటం జరిగింది — ఇది రికార్డు.

'న్యూఫేసెస్'

ఎంత గొప్ప నటీనటులైనా సరే మనం చూసే ప్రతి సినిమాలోనూ వారే కనిపించడం అనేది అటు చలనచిత్ర పరిశ్రమకుగాని, ప్రేక్షకుల ఓపికకుగాని అంత ఆరోగ్యకరమైంది కాదు. అందుకే



మురళీమోహన్



గిరిబాబు


కొత్తదనం ఆశించే ప్రేక్షకలోకం ఎప్పుడూ 'ఉయ్ వాంట్ న్యూ ఫేసెస్' అంటూ వుంటారు మీ కోర్కెల పంటగా, నిర్మాతా, నిర్వాహకుల సాహ సాల ఫలితంగా తెలుగు చలనచిత్ర రంగంలోకి ఎంతో ఆత్మవిశ్వాసంతో కాలూనుతున్నారు నలుగురు కొత్త తారలు.



సునందిని



విజయ



'ఈక్వల్ రైట్స్'

ఎక్స్‌ప్రెషన్ కొంచెం తప్పయింది మన్నించాలి ఉద్దేశ్యం ఏమిటంటే స్త్రీ పురుషులకు సమానంగా అవకాశం కల్పించబడింది అని— ఇద్దరు హీరోలు— ఇద్దరు హీరోయిన్‌లు కేవలం 27 రోజుల్లో పూర్తి చెయ్యబడ్డ చిత్రంలో నటించామనే తృప్తితో పాటు, తెలుగు నటీనటులుగా తీర్చిదిద్దటంలో నిర్వాహకులు శ్రీ ఎ పూర్ణచంద్రరావుగారి సహకారం పూర్తిగా పొంది, దర్శకులు



నూతన గాయని సుజాత

ఐ యస్ మూర్తిగారి సలహాలు బుద్ధిగా విని, నిర్మాత శ్రీ పి వి సుబ్బారావుకీ, ఆయనతో పాటు తమను త్వరలోనే చూడబోయే ప్రేక్షకులకూ పూర్తి తృప్తినిచ్చేలా నటించగలిగామనే సంతృప్తి చెందారు త్వరలోనే మీరూ నూతన తారల 'జగమే మాయ' చిత్రం చూసి మంచి చిత్రం చూశామనే తృప్తి పొందుతారు

'ది లక్కీ ఫోర్'

'జగమేమాయ'లో ముఖ్య పాత్రలు వహిస్తున్న అదృష్టవంతులు మురళీ మోహన్, గిరిబాబు, సునందిని, విజయలు

'మురళీమోహన్'

పుట్టింది పశ్చిమగోదావరిజిల్లా చాటపర్ర విద్యాభ్యాసం విజయవాడ అక్కడే వ్యాపారం కొన్ని బహుమతులు పొందిన నాటకానుభవం వుంది— స్ఫురద్రూపి, స్నేహశీలుడు, హితభాషి, మితభాషి కలిగి వెలిసి మురళీమోహన్— ఇప్పుడు మొదటి ప్రయత్నంలోనే నటనలో ఉత్తీర్ణుడయ్యాడు మురళీమోహన్ మంచి భవిష్యత్తువైపు దృష్టి సారించి త్వరలోనే మీ అభిమాన థియేటర్


కూడ తెరపై మీకు కనిపించి మీ ఆశీస్సు పొందాలని ఆశపడుతున్నాడు

గిరిబాబు


మంచి నటనాకౌశలం, చక్కని ముఖ వర్చస్సు, చేపట్టిన వృత్తికి న్యాయం చేకూర్చాలనే పట్టుదల కలిసి గిరిబాబుగా రూపొందాయి ఒంగోలు సమీపాన వున్న రావినూతలలో ఈ 'తార' జననం చలనచిత్ర సీమలో నటుడిగా తన జీవితాన్ని మలచుకోదలచుకొన్న యీ యువకుడికి ప్రముఖ దర్శకులు ఎస్ డి లాల్ గారి ద్వారా నవోదయా ఆర్ట్ పిక్చర్స్ నిర్వాహకుల పరిచయం కలిగే అదృష్టం కలిగింది ఆ అదృష్టం జగమే మాయ చిత్రంలో ముఖ్య పాత్రధారిగా అందలం ఎక్కించింది ఎక్కిన మెట్టు దిగనవసరం లేకుండా, మరొకటి, మరొకటిగా మెట్లెక్కుతూపోయే విధంగానే, నటుడిగా తనకో సుస్థిరస్థానం లభించే విధంగానే - తనకొచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు

సునందిని

అందం, ఆకర్షణ, చక్కని అంగసౌష్టవం ప్లస్ నటనలో ఫస్ట్‌క్లాస్ మార్కులు యీ జీక్వల్టు. నవోదయా ఆర్ట్స్ ఫైండ్ సునందిని. ప్రముఖ కళాకారిణి శ్రీమతి జి. వరలక్ష్మికి మేనకోడలైన సునందిని ఇంతకుముందు సినిమాల్లో నటించకపోయినా, ఏకలవ్య శిష్యరికం చందంగా అత్తగారి వెంట తరచు షూటింగులకు పోతూ, ఊహల్లో నటిగా మారి — అలాగే పరిణతి పొంది — ఆ పరిణతి పొందిన అద్భుతమైన నటనలో శ్రీ పూర్ణచంద్రరావుగారిచ్చిన అవకాశం వుపయోగించుకొని మీ ముందుకు రాబోతూంది



కొత్త కెమెరామెన్ కె. యస్. మణి



విజయ

స్వగ్రామం తెనాలి ప్రాంతంలో—సినిమాలో నటించాలనే ఉత్సాహం చిన్నప్పుడున్నుంచీ, పెద్దగా వుండేది—నవోదయా ఆర్టు పిక్చర్స్‌వారి కొత్త తారల చిత్రప్రయోగంలో ఒక ముఖ్య పాత్రకు ఎన్నుకోబడింది. ప్రేక్షకులకు మధురానుభూతి నందించి, యువకుల హృదయాల దోచుకొని ఎంతోమందికి 'డ్రీమ్‌గాళ్'గా పేరొందే అవకాశం విజయకుంది—విజయలాంటి నటీమణుల్ని తెలుగులోకి తేగలిగే శక్తి నిర్మాత శ్రీ పి వి సుబ్బారావు, నిర్వాహకులు శ్రీ ఎ పూర్ణచంద్రరావుగార్లకుంది

నాట్ ది యండ్

నవోదయాఆర్టు పిక్చర్స్‌నిర్మాతలు నూతన తారలను ప్రోత్సహించటంతో తెలుగు చలనచిత్రసీమకు తాము ఉడతాభక్తిగా చేసే సేవకు 'యండ్' అనుకోలేదు ఉత్సాహవంతులు, అనుభవజ్ఞులూ, అర్హతలున్నవారూ అయిన టెక్నిషియన్స్‌కి మాత్రం ఎందుకు ప్రోత్సాహం ఇవ్వరాదూ? అనుకొన్నారు ఫలితం మనకో మంచి కెమెరామన్ మరియూ మంచి గాయనీ పరిచయం కాబోతున్నారు—వారే

శ్రీ కె. ఎస్ మణి

ప్రముఖ కెమెరామన్ శ్రీ కన్నప్పకు అసిస్టెంట్ అలియాస్ కుడిభుజంగా విశేషానుభవం గడించిన శ్రీ మణికి మొట్టమొదటిసారి 'స్వంతంగా' యీ 'జగమేమాయ' చిత్రాన్ని చిత్రీకరించే బాధ్యత నప్పగించారు నిర్మాతలు అతి తక్కువ వ్యవధిలో అందులోనూ అంతా ఔట్‌డోర్‌లో చిత్రీకరించటం—ఇదంతా ఓఛాలెంజ్. ఆ ఛాలెంజ్‌ని ధైర్యంగా ఎదుర్కొని తన ప్రయత్నంలో పూర్తిగా కృతకృత్యుడయ్యాడీ మణిలాంటి కెమేరామన్ మణి

శ్రీమతి సుజాత

నవోదయా ఆర్టు పిక్చర్స్ తెలుగు ఫిల్మ్‌గోయర్స్‌కి ఓ శ్రావ్యమైన కంఠాన్ని బహూకరిస్తున్నారు ఆ కంఠం స్వంతదారు శ్రీమతి సుజాత. కేవలం లలిత సంగీతమే గాక శాస్త్రీయ సంగీతం మెళకువలు కూడా తెలిసిన ఈ గాయని కోయిలగానాన్ని మరపించే గానమాధుర్యాన్ని జగమేమాయ ద్వారా మీ కందించబోతోంది.

'ఓల్డ్ ఈజ్ గోల్డ్'


కొత్తతారలను పరిచయం చేస్తున్న నవోదయా ఆర్టు పిక్చర్స్ నిర్మాతలు పై సామెతను మరువలేదు 'ఓల్డ్ గార్డ్స్' లోంచి మరికొన్ని మెరికల్ని ఎన్నుకొని మీ కందిస్తున్నారు నూతన తరహా పాత్రలో కుమారి విజయలలిత, నవ్వించే విభాగానికి అధిపతిగా రాజ్‌బాబు, పద్మశ్రీ చిత్తూరు వి నాగయ్య మీకు జగమేమాయ చిత్రంలో మూడు ముఖ్య పాత్రలలో కన్పిస్తారు

'జగమేమాయా?'

ఈ ప్రశ్నకు సమాధానం హిస్టరీ పుస్తకాల్లోనూ దొరకటంలేదు, పురాణాల్లోనూ దొరకటంలేదు, మనిషి సంపాదించే విజ్ఞానసంపదలోనూ దొరకటంలేదు అయినా ఈ ప్రశ్నకు సమాధానం కోసం ప్రయత్నం మానడు మనిషి. అందుకే మనిషి గొప్పవాడు. గొప్పవారైన మనుషులే, ఈ ప్రశ్నకు సమా



ధానాన్ని వెదుకుతూ 'జగమేమాయ' సినిమా తీశారు. జగమేమాయ సంగతెలా వున్నా, కలయో, కెమెరా ట్రిక్కో, లేక మెస్మరిజమో మరోటో మరోటో అన్న రీతిలో నమ్మలేనివిధంగా ఓ ప్రొద్దున్న బయలేరి, సామానుసర్ది, పెక్కీపి యన్లనూ, ఆర్టిస్టులనూ, వెంటబెట్టుకొని మైసూరులోని ఔట్‌డోర్ లొకేషన్స్‌కి వెళ్ళి-బయల్దేరిన తర్వాత సరిగా 28 వ రోజు పుదయానికి చిత్రం పూర్తిచేసుకొని తిరిగి మద్రాసు రావటం మాత్రం మీరు నమ్మవలసిన నిజం



'రహస్యం'

ఇక జగమేమాయ చిత్రకథ . సారీ సారీసారీసర్ ... ప్రేక్షకులకు చిత్రం చూస్తున్నప్పుడు కలగవలసిన అనుభూతిని చెరపడం మా కిష్టం లేదు అందుకే కథ రహస్యంగావుంచేస్తున్నాము! అయితే కథలో పటుత్వమూ, మీరూహించలేని మలుపులూ, చిత్రీకరణలో వేగమూ, నటనలో పరిణతీ, మీరు (సినిమా చూడ్డానికి) వెచ్చించిన డబ్బులకు మించిన అనుభూతీ మీకందిస్తుందనేదిమాత్రం గ్యారంటీ చేస్తున్నదీ చిత్రం అనే రహస్యాన్ని మాత్రం చెప్పేస్తున్నాము.

'దియూనిట్'

జగమేమాయ చిత్ర నిర్మాణ సారధి శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, నిర్మాత శ్రీ పి.వి. సుబ్బారావు, దర్శకత్వం ఐ.యన్. మూర్తి, కెమేరా చేపట్టినవారు శ్రీ కె. యస్. మణి, సంగీతం శ్రీ సత్యం నిర్వహించగా సాహిత్యం శ్రీ గొల్లపూడి (కథ స్క్రీన్‌ప్లే, మాటలు) డా॥ సి. నారాయణ రెడ్డి, కొసరాజు (పాటలు) చేపట్టారు. నృత్యం సుందరం నిర్వహించగా అన్నిటినీ 'హార్బిన్' వారు చాలు. జగమేమాయ చిత్రాన్ని ప్రేక్షకులకు చూపించువారు: లక్ష్మీ ఫిలింస్ వారు. జగమేమాయ చిత్రాన్ని విజయవంతం చేయువారు: మీరు! అవును మీరే!

ఈ నెల విడుదలలు

ఈ నెల చెప్పుకోదగ్గవిషయం పాలిడార్ రికార్డులపై విశ్వవిఖ్యాత హిందీ చిత్ర సంగీత దర్శకుడు సి. రామచంద్ర చేసిన మొదటి తెలుగు చిత్ర గీతాలు విడుదల కావడం. చిత్రం పేరు "నిజంచెబితే నమ్మరు". ఈ మూడు రికార్డులపై విడుదలైన అయిదు పాటల్లో మూడు పాటలు ఎంత ఆనందదాయకంగా వున్నాయో, మార్దవాన్ని, మాధుర్యాన్ని యెంత అందంగా మేళవిస్తున్నవో వింటేగాని నమ్మరు సి. రామచంద్ర సంగీతంతో పూర్వ పరిచయంలేనివారు.

అన్నిటినీ మించిన పాట ఎస్. జానకి మృదుమధురంగాపాడిన "ఏమని పాడును యీ వీణ" రెడ్డి సాహిత్యము సి. రామచంద్ర యేర్పరచిన వరస, వాద్యగోష్టి సువర్ణానికి సువాసనలు. ఈ రికార్డు (2067 124) రెండవ ప్రక్క ఈశ్వరి పాడిన "ఏం ఎందుకని" కాస్త ఘాటు మోతాదులో శృంగారం ఆశించేవారికి కొంగుబంగారం.

ఈశ్వరి పాడిన రెండు భాగాల ముజ్రా నృత్య గీతం "స్వర్గమంటే" వేణుగోపాల్ రచన (2067 125) అటువంటి పాటలకు మచ్చుతునక. కన్నడ. హిందీ భాషల్లోకూడా చిన్న ముక్కలున్నాయి ఇందులో సి. రామచంద్ర చితల్కరన్ తన కంఠంతో "భాయిజీ కుఛ్ హిందీమేతో సునాయియేనా" అనడం మనం వినడం ఒళ్లు పులకరించడం వరుసగా జరిగే విషయాలు.



సి. రామచంద్ర

మూడవ రికార్డులో (2067-126) రెండు యుగళ గీతాలున్నవి. "ప ద రా పోదాము బస్తీకి" అన్నది సిద్ధహస్తులు కొసరాజు వ్రాయగా యిటువంటి పాట పాడడంలో ప్రసిద్ధ కంఠులు జమునారాణి, పిఠాపురం భలే సరదాగా పాడారు. "నేను కోరింది నీలోనేవుంది" అన్న దాశరధి రచన బాలసుబ్రహ్మణ్యం వసంత పాడిన యుగళగీతం. వరసపరంగాచూస్తే అనుపవ సౌందర్యమూర్తి యీ ప్రేమగీతి.

ఈ రికార్డులు అన్ని వూళ్ళలో పాలిడార్ డీలర్లవద్ద దొరకాలి. ఒకవేళ దొరకకపోతే యీ క్రింది అడ్రసుకి 2500 రూపాయలు మనియార్డరుద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టరు పోస్టు ద్వారా మీకు అందే యేర్పాటు చేయబడింది, మూడు రికార్డులకు తక్కువ రికార్డులు పంపబడవు.

OOHA ENTERPRISES
2, Sixth Main Road,
BHAKTAVATSALU NAGAR
MADRAS-600020

"విచిత్రబంధం" ఎల్. పి. (MOCE 7009) యిప్పటికి (ఛా ఛా) వచ్చింది. వెనక అట్టపై తప్పులతోసహా. అయితే పాటలు విని ఆనందించడానికి అది ఒక ప్రతిబంధకం కాదు. అన్ని పాటలు పూర్తిగా వున్నవి. అలా వున్నందున మరీ బాగున్నవి. "భళిభళి వినరా" అన్న బుర్రకథ (అక్కినేని, సత్యనారాయణ సంభాషణలతోసహా) 'అందమైనజీవితం'. సంగీతం కె. వి. మహదేవన్. రంగుల్లో ముఖచిత్రం బాగుంది.

మరొక్క ముఖ్యవిషయం "జగమే మాయ" చిత్రంలో అదే పల్లవిగల పాట కొసరాజు వ్రాయగా, సత్యం స్వరపర్చగా ఎస్. పి. బి. తలతిరిగేలా పాడారు. ఇది త్వరలోనే రాజుబాబుపై చిత్రీకరించబడుతుంది, ఈ మధ్యనే రికార్డు చేసినందువల్ల గ్రామఫోను రికార్డుగా వచ్చేందుకు కొంత ఆలస్యమవుతుంది, మీరు వివిధ భారతి శ్రోతల కార్యక్రమానికి వ్రాసి విని మీకెలావుందో తెలుప ప్రార్థితులు.

—రికార్డుబంధు.
కేరాఫ్ "జ్యోతి"



మొట్టమొదటిమారుగా

ప్రఖ్యాత హిందీ సంగీత దర్శకుడు

సి. రామచంద్ర

సుమధుర సంగీతం

కృష్ణచిత్ర వారి

"నిజం చెప్పితే నమ్మరు"

పాలిడార్ రికార్డులలో వినండి.

2067	124	"ఏం ఎందుకని" ఎల్. ఆర్. ఈశ్వరి. "ఏమని పాడును" ఎస్. జానకి.
2067	125	"స్వర్గమంటే ఇక్కడుందోయ్" 2 భాగాలు— ఎల్. ఆర్. ఈశ్వరి,
2067	126	"నేను కోరింది" బాలసుబ్రహ్మణ్యం, వసంత. "పదరా పోదాము" జమునారాణి, పిఠాపురం.

మీ పాలిడార్ డీలరువద్ద

నేడే వినండి!

నేడే కొనండి!!



మహా మనిషి

కె. రామలక్ష్మి

(గతసంచిక తరువాయి)

భయంతో లేడిలా పరుగెత్తింది వసంత.

తోటలో యిల్లు చేరేసరికే బాగామంటలు అలుముకున్నాయి. దూరంలోంచే మంటల మధ్య నల్లని నీడలా కన్పించింది యిల్లు. భయం మరింత ఎక్కువ నాయింది వసంతకి ఆ దృశ్యం చూస్తే. కాని దగ్గిరగా వెళ్లాక గాని తెలియలేదు మంటలు ఇంటి వెనకవైపునలేచాయని. ఒక్క పరుగున యింటి వెనకవైపుకి పరుగెత్తింది. 'రావుగారూ' అంటూ. ఇంటికీ మంటలకీ మధ్య జనం వున్నారు. వాళ్ళు ఆవేశంతో ఒణికిపోతున్నారు. వాళ్ళ చేతుల్లో చాపాటి కర్రలు, గునపాలు–మంట వెల్గులో మెరుస్తున్నాయి.

గాలి బాగా వీస్తూందేమో మంటల నాలుకలు ఆకాశాన్నంటాలని తాపత్రయ పడుతున్నాయి. కాలుతున్నది ఎండుగడ్డేమో లక్షలూ కోట్లూ మిణుగుడు పురుగులు ఆకాశాన్నలుము కున్నట్టు నిప్పుకణాలు ఎగురుతున్నాయి. కొత్తగా రాజుకుంటున్న చోట్ల నల్లని పొగ లుంగలు చుట్టుకొని

సీరియల్

స్తంభంలా పైకి లేవాలని చూస్తూంది. 'ఈ గుంపు ఏం చేస్తుంది?' అంటూ కొంచెం ముందుకిసాగింది.

వాళ్ళలో ఎవరూ ఏం మాట్లాడంలేదు. కోపంతో కళ్ళ నిప్పులు కురుస్తున్నారు. ఏమాత్రం రెచ్చకొట్టినా రక్తం ప్రవహించక తప్పనిపరిస్థితి. అప్పుడే వసంత కళ్ళ రావుగారు పడ్డారు. ఆయన చాలా గంభీరంగా నిలబడి వున్నారు, చేతిలో చిన్న పిస్తోలుంది, అది చూసి ఎక్కడలేనిధైర్యం వచ్చింది వసంతకి.

'షూట్. రావుగారూ, కాల్చండి.' అంటూ భయంకరంగా అరిచింది. అరుస్తూనే—వెనక వైపున వున్న మెట్లు ఎక్కాలని ముందు కురికింది. కాని గుంపులో ఒకడు వంగి ఆమె పాదం పట్టుకున్నాడు. 'ఎక్కడి కెడతావు!' అన్నట్టు.

క్షణంలో సగంలో జరిగిపోయిన యీ పనికి అంతకంటే మెరుపులా రియాక్టయింది వసంత. ఒక్కసారి వాడు పట్టుకున్న పాదం బలంకొద్దీ విదిలించింది. యాధాలాపంగా పట్టుకున్నాడేమో పాదం వెళ్ళి వాడి గెడ్డం కింద తగిలింది బలంగా. 'అమ్మోయ్!' అంటూ వెనక్కి పడ్డాడు వాడు! అప్పటికే వాడి గెడ్డం మీద రక్తం చిందింది.

అప్పటిదాకా అంత గంభీరంగావూపిరి కూడా తీసుకోకుండా నిలబడిన జనంలో యీ సిల్లీ సంఘటన—అలజడి రేకెత్తించింది. 'దొంగ వెధవా, అంతాతాగి ఆడదానిచేత తన్నులుతిన్నావు కదరా!' అన్నాడొకడు. జనం అనుకోకుండానే గొల్లున నవ్వారు. తలగుడ్డతీసి గెడ్డం ఒత్తుకుంటూ లేచాడు పడ్డవాడు. 'ఓహ్' లేవాడండీ వీరుడు' అంటూ హేళన చేశారు. అంతా ఒకటే గోల. వాటి మధ్యనుంచి పరుగున వెళ్లి రావుగారి వెనక్కి-వెళ్ళి ఆయనచెయ్యి పట్టుకుంది వసంత. 'కాల్చండి. చూస్తా రెందుకు? వాడు వస్తున్నాడు. కాల్చండి.' అంటూ పిచ్చిదానిలా అరవడం మొదలు పెట్టింది, 'ఫరవాలేదు' అన్నట్టు వసంత చేతిని తన చేతిలోకి తీసుకున్నారు రావుగారు

ఇంత నాజూకుగా వుండే అమ్మాయి అలా ఓమగవాడిని అమాంతం పడేసేసరికి అప్పటిదాకా అక్కడ పేరుకున్న ఉద్రిక్తత సడలింది. అందరూ ఒకేసారి గోల గోలగా మాట్లాడ్డం ప్రారంభించారు.

అంతలో వీరాయివెంట చరిదాస్ఫుబూడు వూరంతా తరలి వచ్చింది.

మంటలింకా లేస్తూనే వున్నాయి.

రావుగారు వసంతచేయివదిలి ముందుకి నడిచారు.

"నన్ను చంపాలనే కదా వచ్చారు. చంపండిరా, చంపండి, ఎందుకింకా ఆలస్యం?' అంటూనే చేతిలో పట్టుకున్న పిస్తోలు కింద పారేశారు,

వసంత భయంతో ఒణికి పోయింది.

కాని ఒక్కడూ ముందుకి అడుగు వెయ్యలేదు

'అవునురా, మీరుట్టి పిరికి వాళ్ళు ఎవరో చంపేయ మన్నారు ఎందుకు అనేనా అడక్కుండా వచ్చేశారు అవునా? వెళ్ళండి, యింకా చూస్తారేం,' అంటూ గుంపులో వీరాయిని చూసి 'ఒరేయ్ వీరా వెళ్ళండి ముందా మంటలు ఆర్పండి' అని అందరినీ ఒసారి కలయ చూశాడు

ఎవరూ కదలలేదు

"వెళ్ళండి, యీ సంగతి యింతలో సమసి పోయిందని అనుకోకండి, రేపు దీనికి సంజాయిషీ మీరే చెప్పాలి" అన్నారు

వాళ్ళలో ఓ ముసలాడు మటుకు కొంచెం ముందుకొచ్చాడు

వాణ్ణి చూసి నవ్వుతూ 'ఏంసుబ్బయ్యా' అన్నారు రావుగారు

"అదే బాబూ పొలం సంగతి" నసిగాడు

వాడికేసి ఓ క్షణంసేపు తీక్షణంగా చూశారు రావుగారు

"అలాగే అన్నీ నా పిలుసు పట్టి అంతేకాని మీ తొందరను బట్టికాదు అయినా మీకు మంచి తలపెట్టే దెవరో మీ కొంపలు కూల్చేదెవరో తెలుసుకోలేక పోతే ఎలా. నాలుగు రాళ్ళకి ముంత కల్లుకి కక్కుర్తిపడి మీ భవిష్యత్తుకే ఎసరుపెట్టే పనులు చేసేస్తారు మీరు అయినా మీ పని మీరు చేశారుగా. యిక నా పని నేను చేస్తా' నన్నారు


'బుద్ధి గడ్డి తింది బాబూ,' అన్నాడు సుబ్బయ్య నీరసంగా

"నే నెన్నోసార్లు మీకు చెప్పాను—నెమ్మదిమీద నేను చేయదల్చుకున్న పనుల గురించి నీకు తెలుసు కదా.' కోపంగా అడిగారు రావుగారు 'నువ్వే యిలాంటి వెధవ పనికి నాయకత్వం వహిస్తే రేపు నీ పశువులకే 'యింత గడ్డి యిప్పించండి' అంటే ఏదీ."

"బుద్ధితక్కువతనందొరా, ఏంచెయ్యం చెప్పండి తిండి గింజలకి అప్పు. పొలం పని చేసి చేతికెంరాదు వడ్డీలు కట్టడానికే దిక్కులేదు—యిక అసలు ఎప్పటికి తీరుస్తాం బాబూ. భూషణం బాబు దగ్గిర డబ్బుంది యిస్తాడు కాని "

"ఇదంతా రెపు, వెళ్ళండి, వెళ్ళి నిప్పు ఆర్పండి ముందరు"

"ఆకలి పీడిస్తుంది దొరా, అలాగే అప్పులూను ఏం చెయ్యం, మాతో ఎవరు మాట్లాడతారు. ఎవరు సలహా యిస్తారు? వాళ్ళ కోసం మమ్మల్ని వాడుకుంటారే గాని మమ్మల్ని కరుణించే దొరలేడు. అందరూ మీ పొలాల కెగబడతారు, వాళ్ళని దాటించి భూషణంబాబు జులుం చెలాయిస్తాడు ధర్మప్రభువుల మంచి గుణంవల్ల బాగుపడేది ఆయినః మాడి పోతున్నది మేము మేం దిక్కులేని వాళ్ళం దొరా, మా గొడవెవడు వింటాడు,



దుఃఖంతో బాధతో చెప్తున్నా సుబ్బయ్య మాటలు ఆ నిశ్శబ్దంలో, చీకటిలో-భయం కరంగా గట్టిగా వినిపించాయి

రావుగారు రెండడుగుల్లో సుబ్బయ్య దగ్గిరికి చేరాడు వాడి భుజం తడుతూ 'మీతో ఎలా మాట్లాడాలిరా? యీ రోజు మీరు మాట్లాడినట్టా?" నవ్వేరు 'కత్తులూ కర్రలూ గడ్డపారలు తోనా?' అన్నారు, 'వెళ్ళండి ధైర్యంగా వెళ్లిపోండి నేను తల్చుకున్నానంటే మీ అందరినీ యిక్కడే జైల్లో పారేయిద్దును. కాని మీ చేతలకి మీరు బాధ్యులుకారని తెలుసు నాకు' అంటూ సుబ్బయ్య భుజం మీద బలంగా తట్టారు వాడి ముఖం వాడిపోయింది వంచిన తల ఎత్త లేకపోయాడు.

మాట్లాడకుండా వెనక్కి తిరిగి'రండ్రా సూ త్తారేంటి? నీళ్ళు తోడ్డం ప్రారంభిం చండి' అంటూ తలగుడ్డ గట్టిగా కట్టుకుని ఆ గుంపులో కలిసిపోయాడు

అంతా హడావిడిగా తోటలో మోట బావిదగ్గిరకి దారితీశారు

అందించేవాళ్లు నీళ్ళు అందిస్తుంటే, జల్లి మంటలు ఆర్పేవాళ్ళు ఆర్పుతున్నారు క్షణకణ మండే మంట మీద నీళ్లు పడే సరికి మయ్ మంటూ చప్పుడు అవుతోంది మండుతున్న వాసనకి రౌడు ఆవిరిమీది వేడి కూడా తోట నాల్గు మూలలా అలము కుంది చూస్తూండగానే ఎర్రనిమంటలున్న ఆ ప్రాంతం అంతా కారు చీకటిలా అయి పోయింది చీకట్లో మనుషుల కదలికలు గమ్మత్తుగా కన్పిస్తున్నాయి నెమ్మదిగా ఆ ప్రాతం సద్దుమణిగింది

బొమ్మలా నిలబడిన వసంతకేసి తిరి గారు రావుగారు ఆయిన పెదవుల మీద సన్నగా నవ్వు వెల్గింది భయంతో ఒణికిపోతూ వసంత ఆయనచేయి గట్టిగా

పట్టుకోవడం, 'కాల్చండి కాల్చండి' అని హెచ్చరించడం జ్ఞాపకం వచ్చాయి ఆయనకి

"ఇక్కడికెలా వచ్చావు వసంతా! యింత రాత్రివేళ" అడిగారు

'నాకు భయం వేసింది మీరు యింట్లో లేరు ఒకవేళ యిక్కడ వున్నారేమో అన్న ఆలోచనరాగానే చాలా భయం వేసింది' అంది కంఠం కింద పిడికిళ్లు బిగించిన రెండు చేతులూ అదిమి పెట్టు కుంటూ అది చూస్తేనే తెలుస్తోంది- వసంత ఎంత భయపడిందో 'అయినా నువ్వెందుకు రావడం?' వసంత దగ్గిరగా నడుస్తూ అడిగారు రావుగారు

వసంత సమాధానం ఏం చెప్తుంది?

మౌనంగా తలవంచుకు నిలబడి పోయింది

దగ్గిరగా వెళ్ళి ఆమె భుజం మీద చేయివేస్తూ

'లోపలికిరా వసంతా కూర్చుని మాట్లాడు కుందాం' అన్నారు

ఆయనతో కూడా లోపలికి నడిచింది వసంత గుమ్మంలోనే వెనక్కి తిరిగి 'నే పట్టుకున్న నీ చిన్నిపాదంలో యింత శక్తి వుందని నాకు తెలియదు సుమా' అన్నారు, వసంత పాదాలకేసి చూస్తూ. సీరియస్‌గా అన్న ఆ మాటలో లేతగా వేళాకోళం ధ్వనించింది వసంత చెవులకి, చీరకుచ్చెళ్ళ కింద నుంచి కన్పిస్తున్న తన పాదాలని కొంచెం వెనక్కి లాక్కుంది

రావుగారన్న ఆ మాటల్లో ఆవేశం వున్నా దానితో పాటు వారి పెదవుల మీద చిరునవ్వు కన్పించడం వసంతకి భరింప రానిదైంది

నవ్వుతూ ముందుకి నడిచి హాలుకి పక్కగావున్న గది తెరచి 'యిక్కడ కూర్చుందాం—విశ్రాంతిగా' అంటూగది లో ప్రవేశించారు వసంత ఒక సోఫాలో కూలబడింది. ఆమె మనస్సులో ఏదో తెలి యని అలజడి బయలుదేరింది

"ఇక్కడింకెవరూ లేరు కొంచెం వేడిగా కాఫీగాని టీగాని కావాలా." అడి గారు

'నాకేం వద్దండీ, నా దడ తగ్గేదాకా రెస్టు తీసుకుంటాను చాలు' అంది వినీ వినిపించనట్టు రావుగారు కూర్చోలేదు, వసంతకి ఎదురుగా సోఫా దగ్గిరగా నిల నిలబడ్డారు వసంతకేసే చూస్తూన్నా ఆయన కళ్ళు ఎక్కడో చూస్తున్నట్టున్నాయి

'నే నిక్కడ ఎందుకున్నానో తెలుసా?' అడిగారు

విప్పారిన కళ్ళతో చూస్తూ తెలియ దన్నట్టు తల వూపింది వసంత

"ఆ భవంతిలో ఓ క్షణం కూడా నిల బడలేక! నాకే తెలియని ఏదోభావన నన్ను నిలవనీయ లేదు వదలి పోనీయలేదు ఈ జీవితంలో ఆనందపు అంచులు విషాదపు లోతులు సునాయాసంగా చూశాను. కాని

యింత సంఘర్షణ నాలో ఎప్పుడూ తలెత్త లేదు అందుకే ఆలోచనలని ఒక దారిలో పెట్టుకుందామని ఏకాంతం కోసం యిలా పరుగెత్తి వచ్చాను, మరి నువ్వు?" వసంత కళ్ళల్లోకి చూస్తూ అడిగారు రావు గారు. ఆమె రెండు చేతులూ తన చేతుల్లోకి అందుకుని సోఫాలోంచి లేవదీశారు,

వసంత తల దించుకు నిలబడిందేగాని ఆమె నోట మాట రాలేదు. ఎలా చెప్తుంది ఆమె పడిన ఆందోళన? ఏమని చెప్తుంది?

"చెప్పు వసంతా నువ్వెందు కొచ్చావు?" బలవంతంగా వసంత ముఖం పైకెత్తుతూ అడిగారు

"నాకు భయం వేసింది, వీరాయి ", ఆగిపోయింది వసంత, ఆమెకు మాటలు దొరకడం లేదు, ఆత్రుతతో, ఆవేశంతో పెదవులు ఒణుకుతున్నాయి

'వీరాయి పిలిచాడనే వచ్చావా"

"లేదు లేదు మీరీమంటల్లో చిక్కుకు పోతారేమోనన్న భయం నన్ను ఆలోచించనియ్యలేదు వీరాయే చెప్పకపోతే " ఆయన తీక్షణమైన చూపులముందిక వివరించలేకపోయింది వసంత

"నేనడిగినది ఇది కాదని తెలియ లేదా" రావుగారికంఠస్వరం మందగంభీరంగా వుంది

"అవునునుకోండి అహం అదికాదని" ఒణికింది వసంత

"అయితే అదే యిది!" రావుగారామెని నెమ్మదిగా తన చేతుల్లోకి తీసుకున్నారు ఎంత మృదువుగా అందుకున్నారో అంత బిగియ కౌగలించుకున్నారు "వసంతా!" అన్న ఆయన పిలుపు ఆమె సన్నని మెడలో చిక్కుకుపోయింది

అప్రయత్నంగానే వసంత చేతులు రావుగారి మెడచుట్టూ అల్లుకున్నాయి మంటలు కర్రలు కదలించలేని వసంతని రావుగారి స్పర్శ కదలించివేసింది. భయంతో చలనం ఉడిగిన వసంతలో రావుగారి కౌగిలి సంచలనాన్ని రేకెత్తించింది

కౌగిలి వదలకుండానే వసంత మెడ మీద చేయివేసి ముఖాన్ని కొంచెంవెనక్కి తోశారు ఆమె కళ్ళల్లోకి చూస్తూ "వసంతా! వేటగాడి ఆఖరు బాణంలా వున్నావు నువ్వు నువ్వే నా ఆఖరిమృగానివేమో!" అంటూనే బలంగా ఆమె పెదవులని తన పెదవులతో బంధించారు వసంత చేతులు రావుగారి మెడ మీద బిగుసుకున్నాయి క్షణంసేపు కొన్నికోట్ల ఇంద్రధనుస్సులు ఆమె తలచుట్టూ తిరిగినట్లయింది

ఎంతో ఆరాధనా ప్రేమ ఉట్టిపడే కళ్లతో వసంత ముఖంలోకి చూస్తూ నిలబడ్డారు. "నిజంగానే వసంతా వేటగాడి ఆఖరు బాణపు విలువ నీకు తెలియదు కొట్టితే దానితో కొట్టాలి లేకుంటే ఆ మృగమే కొట్టేస్తుంది నువ్వే నన్ను

కొట్టేసి నిరాయుధుణ్ని చేశావు వసంతా! నిన్ను చూడగానే నాలో ప్రారంభమైన సంఘర్షణనుపట్టే అనుకున్నాను- నువ్వే నన్ను ఓడిస్తావని కాని ఈ రాత్రి ఎంతో తపనపడి, ఎంతో మానసిక పోరాటానికి గురి అయి చివరికి తేల్చుకున్నాను- నిన్ను ప్రేమిస్తున్నానని అందుకే- నా యీ ప్రశ్నకి నువ్వు బాగా ఆలోచించాలి అప్పుడే చెప్పాలి బదులు" అన్నారు వసంత ముంగురులు నిమురుతూ

వసంత పెదవులమీద సన్నగా చిరునవ్వు మొలకెత్తింది

"నేను వేటకాడి ఆఖరి మృగంలాంటి దాన్నన్నారుగా ఆఖరి మృగానికి పోరాటంతో పనిలేదు ఓడించి గెల్చుకుంటుంది" అంది వసంత

రావుగారి పెదవులు నవ్వుతున్నా నుదుటిమీద ముడుతలు చెప్తూనేవున్నాయి- ఆయన ఏదో ఆలోచిస్తున్నారని

"ఏమిటి ఆలోచిస్తున్నారు? నేను ఒకే సారి యుద్ధంలో మిమ్మల్ని గెలుచుకున్నాను రావుగారూ నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను" అంది తలదించుకుని

అమాంతం వసంతను సోఫాలో కూలదోశారు రావుగారు ఆయిన కళ్లు నక్షత్రాల్లా మెరుస్తున్నాయి

వసంత కాళ్లదగ్గిర కూర్చుంటూ "ఏదీ నీ చిరు పాదం!" అంటూ ఆమె చిన్న పాదాన్ని తన రెండు చేతుల్లోకీ తీసుకున్నారు "ఈ మృదువైన పాదమేనా వాడినలా తన్నింది" అన్నారు కాలు చేసి చూస్తూ "వసంతా! నువ్వు చెప్పకపోయినా, నాకు అనుమానాలున్నా కూడా ఎప్పట్నించో అనిపించింది, మనిద్దరిదీ ఒకే దారి అని నీ చిన్న పాదం ఆ రోజు ముల్లు తీయడానికి అందుకున్నప్పుడే గెలుపూ, ఓటమీ ధ్వనింపజేశావు అవునా" అడిగారు వసంత ఏం మాట్లాడలేదు

పాదం వదలి ఆమె చేయి అందుకుంటూ "మళ్ళీ యింకోసారి చెప్పువసంతా నన్ను ప్రేమిస్తున్నానని నన్ను వివాహం చేసుకుంటానని" అన్నారు బ్రతిమాలుతున్నట్టు

ఆయన జుట్టులోకి వేళ్లు పోనిచ్చి ఆప్యాయంగా నిమురుతూ "ఐ లవ్ యూ" అంది వసంత

"అదే సమాధానం నాక్కావలసింది" అంటూ ఆమె మోకాలిమీద తల ఆన్చుకున్నారు రావుగారు ఆ గది కిటికీలోంచి తోటని కలయచూసింది వసంత చీకట్లు నెమ్మదిగా తొలగి పోతున్నా యప్పుడే తెల్లవారబోతోంది ఒకటీ అరా కాకులు అరుస్తున్నాయి "ఈ ఉదయం నేనెప్పటికీ మరచిపోను- ప్రమాదం హింస, మన ప్రేమ!" అన్నారు నవ్వుతూ రావుగారు. "నీకు భయం వేసిందా?" అడిగారు

"భయమా? దాంతో నేను కొయ్యా

జారిపోయాను" ఆ కర్రయా కరారులూ జ్ఞాపకం తెచ్చుకుని ఒణికిపోయింది వసంత. ఆ మూక ముందు నిలబడిన వ్యక్తికి తన హృదయంలో ఉన్న విలువ అప్పుడే- ఆ క్షణంలోనే అర్థం అయింది. ఎటువంటి దారుణం అయిన మృత్యువు వాతపడేవారో అన్న భయం ఆవహించు కుంది వసంతని

"అయితేనేం? వాటికి ఎదురు తిరిగి నా దగ్గరకి రాబోయేవుకదా నువ్వు? ఆ వెధవ నీ కాలు పట్టుకున్నప్పుడు నిజంగా నేను షూట్ చేసివుంటే- మనిద్దరం కూడా అక్కడ చచ్చి పడి వుండేవాళ్ళం" అన్నారు.

"అంత భయంకరమైన పరిస్థితినితోసి రాజంటూ మీరు పిస్టల్ కిందపడేస్తే నా కెంత భయంవేసిందో తెలుసా?"

"పిచ్చిదానా శత్రువుని చకితుణ్ని చెయ్యాలి. అదే యుద్ధంలో నేర్పు' రా, ఉదయించే సూర్యుణ్ని చూద్దాం" అంటూ వసంత చేయి అందుకున్నారు

ఇద్దరూ జంటగా వెనకవైపు వరం డాలోకి నడిచారు ఆకాశం అంతా ఆరెంజి పైంట్ పూసినట్లుంది సూర్యుడు ఎర్రని బింబంగా ఆకాశపుటంచులోంచి లేవాలని చూస్తున్నాడు కనుచూపుమేర పొలాలు పరుచుకుని వున్నాయి కాని కంటికి దగ్గిరగా కాలి నుసి అయిపోయి గడ్డివాములు దిష్టిబొమ్మల్లా అసహ్యంగా వున్నాయి.

"మనం ఈరోజునుంచీ ఒకటి జీవితంలో ఏ కష్టనిష్టూరాలు ఎదుర్కోవాలన్నా- మనిద్దరంఒకటి సరేనా?" అంటూ వసంత భుజాలమీద రెండుచేతులూ వేసి తనవైపు తిప్పుకున్నారు "నిన్ను ప్రేమించడం నాకు ఆశ్చర్యంగా కొత్తగా లేదు వసంతా! నేనీదిశగా తొలినుండీ పయని స్తూనే వున్నాననిపిస్తూంది నువ్వీ రోజు చూపిన నిశ్చలత్వం చూస్తే నువ్వూ నా వైపు పయనిస్తూనే వున్నావనిపిస్తూంది మనిద్దరంకూడా ఒకరికి తెలియకుండా ఒకరం- ఒకరి ప్రమేయంలేకుండా ఒకరం ఈ తిరుగులేని గమ్యాన్ని చేరాలనే పయనించాం" అన్నారు ఆవేశంగా.

అది నిజమే వసంత తల కొంచెం పక్కగా వంచింది, ఆమె నున్నటి చెంప రావుగారి చేతిమీద ఆనింది. ఆ చేష్ట ఎంతో సున్నితంగా, ప్రేమతోకూడినదిగా వుంది అలాగా నిశ్శబ్దంగా యిద్దరూ నిలబడ్డారు

---

12 పేజీలోని బొమ్మల్లో తేడాలు

1. కుంపటి కొకెంలేదు 2 కుండచిన్నది 3 ముఖాన బొట్టులేదు 4 చేతికి గాజులేదు 5 కుర్చీ ఆనుకొనే దగ్గర ఒక చెవ్వ తక్కువ వుంది 6 ఒక బొమ్మలో ఆర్టిస్టు పేరులేదు

ఉదయపు ఎండ మెల్లిమెల్లిగా తోటనంతా ఆక్రమించుకుంటూంది. బంగళాకి దగ్గరలో వున్న పొగడచెట్టు తీయని వాసనలు వెదజిమ్ముతోంది, తేనెపిట్టలు - ఆకులమీదా కొమ్మలమీదా వాలకుండానే పువ్వులలోని తేనెని అందుకునేందుకు గాలిలో నిలబడ్డట్టు నిశ్చలంగా ఓసారి, మరుక్షణంలో కదలిపోతూ ఇంకొకసారి- గమ్మత్తుగా ఆడుకుంటున్నాయి. హుక్కులాటి వాటి ముక్కులకీ, ముద్దుగావున్న వాటి శరీరాలకీ అసలు పోలికే లేదు. కోడిపుంజులు తెగ కూస్తున్నాయి. అక్కడికి అవి అరిస్తేగాని ఎవరూ నిద్రలేవరన్నట్టు.

వింతగా మేల్కొల్పుతున్న ప్రకృతి మధ్య అప్పుడే మేల్కొన్న రెండు హృదయాలు అతి సన్నిహితంగా మాట్లాడుకుంటున్నాయి.

"ఏమిటీ వ్యక్తిలోని ఆకర్షణ? ఏమిటి నన్ను వీరి దగ్గరకు చేర్చి కట్టిపడేస్తూంది అనురాగమా?- మూర్తీభవించిన వారి వ్యక్తిత్వమా? కంటికి కనబడని దేనికీ లొంగుపడని మొండితనమా?" రావుగారిని చూస్తూ స్వగతంలోనే తనని తాను ప్రశ్నించుకుంది వసంత. "ఇవన్నీ అందమైన మాటలు. వాటికి అర్థాలు చాలా పరిమితంగా వుంటాయి. వీటికి అతీతమైనదేదో మమ్మల్ని సన్నిహితులని చేస్తూంది. బలవత్తరమూ, అనంతమూ అయిన దాని ముందు నేనెంతటిదానిని ఎదురు నిలవడానికి" అనుకొంది. "కష్టాలు తలెత్తవచ్చు. అమ్మగారు సంతోషిస్తారు సందేహంలేదు. సరస్వతమ్మగారు, అమ్మో! చాలా కోపం తెచ్చుకుంటారు. యెన్ని అడ్డంకులేనా లేవదీస్తారు, నేనంటె అసహ్యించుకుంటారు. పిల్లలున్నారు. వాళ్ళకీ సంగతి నెమ్మదిగా చెప్పాలి. సుబ్బారావుగారున్నారు " అనుకుంది వసంత. "తప్పకుండా నే చేస్తున్న పని తప్పంటాడు!" సుబ్బారావు జ్ఞాపకం రాగానే వసంతకి అనుకోకుండా నవ్వొచ్చింది. ఆమె పెదవులు చిన్నగా విచ్చుకున్నాయి.

"నువ్వు నవ్వుకుంటున్నావు ఏమిటి వసంతా! ఎందుకో చెప్పు" చేత్తో గట్టిగా భుజం నొక్కారు రావుగారు.

ఆ చేతిమీద తనచేయి వేస్తూ 'అవును నేను చాలా సంతోషంగా వున్నాను. అందుకే నవ్వుతున్నాను" అంది వసంత.

వసంత చేతిని తన చేతిలోకి తీసుకున్నారు రావుగారు, ఆ చెయ్యి మృదువుగా వుంటూనే చాలా బలంగా వున్నట్లు అనిపించింది వసంతకి.

"మనం మాట్లాడుకోవలసిన విషయాలు చాలా వున్నాయివసంతా! ముందు నిన్ను వదలి నేను పట్నం వెళ్ళిరావాలి, అమ్మ మనం చెప్పే వార్త విని సంతోషపడుతుంది, కాని సరస్వతమ్మగారి బెడద నుండి తప్పించుకోవాలి, పాపం ఆవిడని చూస్తే జాలేస్తుంది నాకు, కాని ఆడవాళ్ళ చిన్న చిన్న అసూయలు తప్పవు కదా!" నవ్వుతూ అన్నారు రావుగారు.

(సశేషం)



రచయిత ధర్మం

సార్వభౌమ

"ఏఁవోయ్! ఇదిగో! ఇటురా! నీకో హాపీ న్యూస్!"

"ఏఁటండి! ఉండండి-వస్తున్నా."

"త్వరగా రావోయ్."

"ఆఁ! వచ్చాను-ఏమిటో చెప్పండి."

"బహుమతి ఏమిస్తావో చెప్పు"

"ముందావార్త ఏమిటో చెప్పండి"

"ఊహూ(:....."

"మీ రడిగిందిస్తాను సరేనా! ఇక చెప్పండి"

"ఇస్తావు కదూ?"

"సరే- అన్నానా?"

"అలా అవుతే నీ కథ ప్రచురించటానికి అంగీకరించారోయ్!"

"ఓస్! అంతేనా?" అంటూ ఇంట్లోకి పోయింది కమల.

రామారావు ఉసూరుమని కుర్చీలో కూలబడ్డాడు. కార్డుముక్క మరొకసారి చూశాడు. "శ్రీమతి కమలగార్కి, మీ కథ "పిల్లి-పిల్లా" ప్రచురించడానికి అంగీకరింపబడిందని గ్రహింపగలరు."

కార్డుని నలిపి పారేయాలనుకున్నాడు రామారావు. అయినా లేని ఉత్సాహం తెచ్చుకుని-

"కమలా! ఏ కథ. ఏ పత్రికో తెలుసునా!" అంటూ వంటింట్లోకిపోయాడు.

"ఏదో ఒకటి లెండి "ఎలుకా-ఎల్లమ్మా" లేకపోతే "పిల్లి-పిల్లా" 'రజనీ' పత్రికలో కాకపోతే పద్మరాగం' చిత్ర మాసపత్రికలో-అంతేగా?"

"పిల్లీ-పిల్లా-యేనోయ్! ఎంత ఈజీగా కనుక్కున్నావు! మరి నా బహుమతీ."

"బహుమతి సంగతి తరువాతగానీ ముందు స్నానం చేద్దురు-నీళ్ళు చల్లారిపోతాయి."

"అంతేనా?"

"అంతే!"

"సరే! ఏం చేద్దాం?" అంటూ కాళ్ళీడ్చుకుంటూ వంటింట్లోంచి బయట పడ్డాడు.

"రామారావూ! అయిపోయింది— నీ భార్య రచయిత్రి అయిపోయింది, ఇంక నీ కమల రామారావు భార్య కాదు! నీవే రచయిత్రి భర్తవు!—అయ్యో ఎంత ఖర్మ?" అనుకున్నాడు రామారావు.

"ఏమండీ! ఎంతసేపు! త్వరగా స్నానం కానియ్యండి."

"ఆ(! వస్తున్నా."


రామారావు మళ్ళీ అనుకున్నాడు— "రామారావూ! అయిపోయింది. నీ భార్య రచయిత్రి అయిపోయింది." రామారావు ఉద్దేశంలో కథ పడింది అని సంతోషం పడనివాడు రచయిత అయిపోయినట్లే.

మొట్టమొదట కమలకథ పడిన రోజు. రామారావుకింకా గుర్తే! ఈ రోజులాగానే ఆ రోజు కూడా రామారావు హాప్పీ న్యూసన్నాడు. బహుమతీ అన్నాడు, కథ పడిందన్నాడు. ఎగిరింది కమల. బొంగరంలా తిరిగింది. అలిసిపోయిన బొంగరంలా తన వళ్లో పడి అడక్కముందే బహుమతీ ఇచ్చింది. అప్పటినించీ ఎన్ని సార్లో అలా.

ఆఫీసులో ఏ కార్డు ముక్క వచ్చినా,

"నీ భార్య వ్రాసిన కథ పబ్లిష్ చేస్తారను కుంటా" అని అందరు అనటం మొదలు పెట్టారు. రామారావుకు కొన్నిసార్లు చిరాకేసింది. కొన్నిసార్లు సంతోషము కలిగింది.

"ఇంతవరకు ఆఫీసులోవాళ్లు రామారావు భార్య రచయిత్రి అన్నారు. నేడు– అయ్యో! కమల తనే గొప్ప రచయిత్రి అనుకుంటూంది. రేపు– ఆఫీసులో వాళ్ళు తన్ను రచయిత్రి భర్తంటారు. రామారావూ! నీ పని ఖాళీ—" అనుకున్నాడు రామారావు.



"ఏంటండీ? లోపలేం చేస్తున్నారు? స్నానం చేస్తున్నారా– లేక జపం చేస్తున్నారా?"

"వస్తున్నా" అంటూ పరుగెత్తాడు రామారావు.

"టిఫిను తీసుకుని, కాఫీ తాగిపొండి" అంది కమల.

టిఫిన్‌చేస్తూ "కమలా!" అన్నాడు.

"ఆఁ!"

"సినిమాకెళ్దాం"

"ఓ యస్!"

"నీవేదో నవల రాస్తున్నావు కదా? టైం వేస్టేమో?"

"ఆఁ! అదెంతసేపులెండి! సినిమాకెళ్లొచ్చి ఓ గంట కూచుంటే పది పేజీలు రాయొచ్చు."

"అయ్యో! రామారావూ! అయిపోయింది– చూశావూ! ఇంతకు మునుపు సినిమాకు రమ్మంటే 'కథ రాయాలండీ' అనేది. 'కథ రాయడం అంటే తమాషానా! ఎంత ఆలోచించాలి. ప్లీజ్! మీరు పోయిరండి. నా మూడ్ చెడగొట్టద్దు' అనేది" అనుకున్నాడు రామారావు.

"అయినా కమలా! సినిమా చూసొచ్చి ఆలోచించడం కష్టంకదా?"

"ఆఁ! దానిదేముంది! ముందే ఆలోచించి పెట్టుకొన్నా" అంది.

రామారావు ఆలోచించి–క్విక్‌గా ఆలోచిం "చిసినిమాకు తీసుకుని పోతే ఒక గంట సేపే వ్రాసేది .లేకపోతే పేజీలు పేజీలు మింగేస్తుంది. అయితే మరోకొత్త కథో,నవలో మొదలు పెడుతుంది. "నెవర్! నెవర్, ఇక సహించను! నేను రచయిత్రి భర్తని కాలేను—కాకూడదు!" అనుకున్నాడు.

"పద కమలా! మరి సినిమాకుపోదాం" అన్నాడు.

సినిమాలో రామారావు తెగవాగేసాడు. జూలో కోతిలా తల తిప్పి, తిప్పి వాళ్ళనూ, వీళ్ళను చూసాడు. కమల సంతోషపడింది ఆశ్చర్యపడింది. ఇంతకుముందు రామారావు సినిమాకెప్పుడొచ్చినా మాట్లాడేవాడు కాదు. అతని కసలు సినిమాలంటేనే సరిపోదు. తనకోసం వచ్చేవాడు. ఈ రోజేమో

చాలా ఇష్టంగా చూస్తున్నాడు—అను కుంది కమల.

ఇంటి కొచ్చాక కూడా సినిమాను గురించి ఎన్నో కబుర్లు చెప్పాడు. చాలా గొప్ప మార్పే అనుకుని తెల్లకాగితాలు ముందేసుకూర్చుంది కమల.

రామారావు తీవ్రంగా ఆలోచించ సాగాడు. అప్పుడే రెండు సిగిరెట్లు కాలి పోయాయి. హీట్ ఎక్కువేగాని ఇంజను స్టార్టు కానట్లు, ఇంకా రామారావు మెదడు స్టార్ట్ కాలేదు. మూడో సిగిరెట్టు అంటిం చాడు....నాలుగు....ఆ యి ం ది....స్టార్ట్ అయింది.

"కమలా! లైటార్పేయి! నాకు నిద్దర రావటంలేదు."

"అలావాటేగా! నిద్రపొండి" అంది కమల.

"ఆర్పమంటుంటే!"

"ఓహ్! అలవాటేగదా నిద్రపొండి అంటే."

రామారావు మెదడు బార్‌లైట్‌లా వెలి గింది. "అది కాదు కమలా! కరెంటు కంట్రోలు. ఆర్పేయి. లేకపోతే బిల్లు ఎక్కువవుతుంది."

"అయితే సరే ఆర్పేస్తా నుండండి."

"అమ్మా! ఈ రోజుకు తప్పించు కున్నాము" అనుకుని గెలుపొందినందుకు గట్టిగా విజిల్ వేయాలనుకున్నాడు రామా రావు. కానీ రామారావుకు విజిల్ వేయటం రాదు. కాలరు సర్దుకుందామంటే బనియన్ వేసుకొని ఉన్నాడు.

"కమలా!"

"ఏంటండీ" అంది కమల పరుపు సర్దుకుంటూ.


"ఈ రోజు ఏం రాయలేదు కదా?"

"ఫరవాలేదు లెండి! రేపు పూర్తి చేయచ్చు" అంది.

"అయ్యో! రామారావూ!అయిపోయింది కమల స్త్రీ కావటంలేదు-రచయిత్రి అయి పోయింది. దేవుడా! భగవంతుడా! ఏడు కొండలవాడా-వెంకటేశ్వరా రక్షించు.... ఆఁ దొరికింది – రేపు అడగాలి-వెంకటేశు గాడయితే దీని నుండి తప్పించుకునే మార్గం చూపిస్తాడు." అనుకొని సంతృప్తిగా కళ్లు మూసుకున్నాడు రామారావు.

రామారావు ఏరోజూ లేంది ఆ రోజు ప్రొద్దునే లేచాడు. గబగబా ఆఫీసుకు అర గంట ముందే పరుగెత్తాడు – రామా రావుకు తెలుసు ఆఫీసుకు ఎవరూ అర గంటముందు రారనే అందరూ అర గంట ఆలస్యంగానే వస్తారనీ. అయినా తొందర – వెంకటేశుగాణ్ణి పట్టుకోవాలి. వాడితో సెలవు పెట్టించి, ఇద్దరు కలిసి ఎక్కడికయినా పోయి, ప్రశాంతంగా కూర్చుని ఆలోచించి, వాణ్ణి ఆలోచింపజేసి, తాను రచయిత్రి భర్త కాకుండా ఉండే మార్గం కనిపెట్టాలి.

ఎవరైనా అనొచ్చు-రాయద్దంటే సరి



పోలా అని. ఇది రామారావుకూ తోచక పోలేదు. మళ్ళీ అంతలోనే "అయ్యో! రామారావ్, ఎలా? నీవు రాయద్దంటే ఎలా? ఒకప్పుడు వ్రాయమన్నావు, రాస్తే ఎగిరి దుమికి పోస్టుడబ్బాలో వేసావు. ఏ పత్రిక లోనయినా వేయకుంటే, విశ్వామిత్రుడిలా వాళ్ళను శపించావు. ఆ పత్రికలు కొత్తవి కొని, కోపంతో వాటిని కాల్చి బూడిద చేశావు. ఓహ్! ఈ ప్లాను బాగాలేదు ఈ వెంకటేశుగాడు ఇంకా రాలేదేమీ! ఆ వస్తున్నాడు! వెధవ—తాబేలులా నడుస్తున్నాడు.

వెంకటేశు దగ్గరికి రాగానే రామారావు 'హాఁ! హాఁ!" అన్నాడు

"కాఫీకి పోదాం" అన్నాడు రామారావు. "పదా" అన్నాడు వెంకటేశు. ఇద్దరు కాఫీ తాగారు. రామారావు కుర్చీని ఇంకా దగ్గరికి లాక్కొని జేబులోనించి, విల్స్ పాకెట్ తీసి, వెంకటేశుకొక సిగరెట్టిచ్చి, అగ్గిపుల్ల గీసి అంటించాడు.

"వెంకటేశూ!   "

"ఆఁ!"

"పెద్ద చిక్కు ఏర్పడిందోయ్"

"అప్పుడే అనుకున్నా" అన్నాడు వెంకటేశు పొగ రింగురింగులుగా వదులుతూ.

"నీ సహాయం కావాలి."

"ఆఁ! ఆఁ"

"వీడు! వీడి ఫోజులు! వెధవ రాస్కెల్" అనుకున్నాడు రామారావు.

"పాపం! రామారావూ! ఎంత కష్ట కాలం?" అని తనే అనుకున్నాడు.

"ఈ రోజు సెలవు పెడ్దాం" అన్నాడు రామారావు.

"ఆఁ ..." వెంకటేశు పెదవుల మధ్య సిగిరెట్టు వేలాడుతూంది. గబాలున అన్నాడు రామారావు.

"మ్యాట్నీకి వెళ్దాం!"

"అవూ!" అన్నాడు వెంకటేశు. రామారావుకు చిర్రెత్తుకుంది. "రాస్కెల్! సెలవు పెట్టరా!" అందాం అనుకున్నాడు. అంతలో వెంకటేశు నవ్వి "అబ్బాయీ! నీ అవస్థేమిటి? కధేమిటి?" అన్నాడు.



"చాలా సీరియస్" అన్నాడు రామారావు.

"సిగిరెట్లున్నాయా?" పాకెట్ చూపించాడు రామారావు.

"రైట్" అన్నాడు వెంకటేశు. "రైట్" అన్నాడు రామారావు. పార్కులో కూచుని కథ అంతా విన్నాడు వెంకటేశు. విన్నతర్వాత అయిదు సిగిరెట్లు కాల్చాడు.

ఏమో ఇంకా ఇంజను స్టార్టు కాలేదని చూస్తున్నాడు రామారావు.

"డుర్" అన్నాడు వెంకటేశు. "రైట్" అన్నాడు రామారావు.

"రాయటం వచ్చా?". రామారావు ముఖంలో కొశ్చన్ మార్కు.

"రాయటం వచ్చా?" అని గట్టిగా అరిచాడు వెంకటేశు.

"వచ్చు."

"ఏంటి?"

"రాయటం."

"వెధవా! నీకు కథలు రాయటం వచ్చా?"

"రాదు."

"అయితే రాయటం నేర్చుకొని రాసేయ్" అన్నాడు వెంకటేశు.

రామారావు "ఎలా? కథలు రాయటం ఎలా? ఆఫీసులో ఫైళ్ళు రాయటం కాదు. కథలు రాయటం" అనుకున్నాడు. రామారావుకు బుద్ధి వచ్చినప్పట్నించీ ఒక్కసారేమో రాసాడు అదీ నాలుగవ తరగతిలో 'అనగనగా ఒకరాజు' కథ. "ఇంపాసిబుల్! ఇప్పుడ్రాయలేను" అనుకొన్నాడు.

"వెంకటేశ్! వేరే ప్లాను వెయ్యరా' కావాలంటే ఇంకో పెట్టె సిగరెట్లుతెస్తా' అన్నాడు.

"అబ్బాయి! ఇది ఒకటే మార్గం!" అన్నాడు వెంకటేశు.

రామారావు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. వెంకటేశుకు జాలేసింది!

"పి. జీ. వుడ్‌హౌస్ నవలలయినా చదువు" అన్నారు.

"చదివాను."

"అయితే ఇంకేం వ్రాసేయి."

"వ్రాయలేను– అవిచదివి నవ్వగలను" అన్నాడు రామారావు.

"అంతేనా?"

"అంతేరా,"

"సరే! సిగరెట్ తే పో! అయిపోయాయి."

రామారావు బుర్ర కాస్త సేపు పని చేసింది "ఓకే" అన్నాడు.

"ఓఖే" అన్నాడు వెంకటేశు.

కాలరు సర్దుకున్నాడు రామారావు.

ఒక నెల రోజులు గడిచిపోయాయి.

ఒకరోజు పొద్దున్న. రామారావు ఆఫీసులో కూచొని ఉంటే టెలిగ్రాంవచ్చింది. ఏమిటోయ్! మీ ఆవిడకి నవలల పోటీలో ప్రైజా?" అన్నాడు సీతారామయ్య. రామారావు వణకుతున్న చేతులతో మరొక సారి చదివాడు, పక్కనున్న కూజా ఎత్తి ఖాళీ చేశాడు! చమటతో కర్చీఫ్ పాలిపోయింది. గట్టిగా ఘీంకరించాడు. కాళ్లు విదిలించాడు! ఎగిరి వెంకటేశును కరుచుకున్నాడు.

వెంకటేశు కుర్చీలోంచి కిందపడ్డాడు. "ఏంటిరా? మోటు సరసం" అన్నాడు. రామారావు నాలుక బయట పెట్టాడు. "హ! హ" అన్నాడు.

వెంకటేశుకు అర్థంకాలేదు. టెలిగ్రాం లాక్కొని చదివాడు. "హాయ్!" అన్నాడు. రామారావును కరుచుకుని ముద్దు పెట్టుకున్నాడు.

"వాట్ హాప్పెన్డ్?" అన్నాడు హెడ్ క్లర్కు.

"రామారావు ప్రయిజ్. ఫస్టు ప్రయిజ్.... నవలల పోటీ" అన్నాడు వెంకటేశు.

"ఏంటయ్యా? ఏంటి?" అన్నారు అందరూ.

రామారావు వెంకటేశు కాలరు సర్దాడు.

"రామారావుకు నవలల పోటీలో ఫస్టు ప్రయిజ్" వెంకటేశ

○ చిదంబరం హోటల్ సర్వర్‌కి పది పైసల 'టిప్' ఇచ్చాడు.

'ఇన్సల్ట్ సార్!' అన్నాడు సర్వర్

"ఏమిటోయ్ సర్వారావూ?"

"పది పైసల టిప్ నాకు ఇన్సల్ట్ సార్!_కనీసం ఇరవై పైసలైనా..."

"నిన్ను రెండుసార్లు ఇన్సల్ట్ చెయ్యడం నా కిష్టం లేదోయ్!"

"రామారావుకా. వాళ్ల...."

"కాదు నాకే" అన్నాడు రామాధావు.

"గ్రాండ్ సక్సెస్" అన్నాడు వెంకటేశు.

"నిజమా" అన్నాడు సీతారామయ్య,

"నిజమే అయివుంటుంది. ఆఫీసులో కాగితాలు రామారావీసారి చాలా తీసుకున్నాడు" అన్నాడు హెడ్డు.

"రామారావంటే ఎవరనుకున్నారు– పెరల్స్‌బక్" అన్నాడో ప్రబుద్ధుడు.

"ఆమె ఆడదిరా!" అన్నాడు రామారావు.

"అయితే వుడ్‌హౌస్‌లే" అన్నాడు.

"అవు నవును" అన్నాడు సీతారామయ్య!

"పార్టీ" అన్నారందరూ.

"ఓకే" అన్నాడు వెంకటేశు,

"రైటో" అన్నాడు రామారావు.

పార్టీ అయిపోయింది. హెడ్డు పొగిడాడు రామారావు షేక్స్‌పియర్ అని. వెంకటేశు కాదు పి. జి. వుడ్‌హావుసన్నాడు. రామారావు నేను రామారావునే అన్నాడు.

"అవును రామారావు రావే! షేక్స్‌పియరూ, వోడ్‌హౌసూ ఒకలెఖ్ఖా?" అన్నారందరూ.

ఇంటికి పోయేముందు రామారావు వెంకటేశు జేబులో ఒక సిగరెట్‌ప్యాకెట్ పెట్టి నీ మేలెన్నటికీ మరువలేనన్నాడు.

"ఫరవాలేదు. రేపు ఇంకో ప్యాకెట్ పట్రా" అన్నాడు వెంకటేశు.

"అలాగే" అన్నాడు రామారావు.

ఇంటికి రాగానే "కమలా! చూడు నా ప్రతాపం" అన్నాడు. కాలరు సర్దాడు. మీసం దువ్వాడు, "నువ్వేనా చూడు నా తడాఖా" అన్నాడు.

కమల మల్లెపువ్వులా నవ్వింది. "అవును. మీరు ఆఫీసునుంచి తెల్ల కాగితాలు తీసుకొచ్చి, రాత్రంతా కష్టపడి వ్రాయటం చూసి అనుకున్నాను మీరు నవల రాస్తున్నారని. ఇంతకూ మీరు అసాధ్యులే!" అంది.

"మరేమనుకున్నావు?" అన్నాడు రామారావు.

"శభాష్ రామారావూ! బలే నటించావు. నీ నటనముందు ఎన్. టి. రామారావు బలాదూర్. కమల నమ్మింది. నేను నవల రాసినట్టు. బలే నటించావు. ఆఫీసులో అందరూ నమ్మారు. ఇంతకూ వెంకటేశు జీనియస్. నన్ను రాయి రాయి అని తను రాసేసి నా పేరెట్టాడు. వాడి మేలీ జన్మలో మరవకూడదు. రేపు మరో సిగరెట్ ప్యాకెట్ కొనియ్యాలి" అనుకున్నాడు.

"సినిమాకు– కమలా!" అన్నాడు.

"రైట్" అంది.

"హోటల్ మీల్స్" అన్నాడు.

"ఓయ్యస్" అంది.

మరుసటిరోజు పొద్దున్నే లెటరొచ్చింది "రామారావు, మరొక కధనా సీది" అన్నారంతా

"అఫ్ కోర్సు కావచ్చు" అని తీసుకుని చూశాడు. లైట్స్ ఆఫ్! రామారావు ధన్‌మని కుర్చీలో పడిపోయాడు.

వెంకటేశు మొహంమీద నీళ్లుచల్లాడు. కొద్దిసేపటికి రామారావు మెల్లగా లేచాడు.

ఎవరితో మాట్లాడకుండా బయటకు నడిచాడు.

"రామారావ్! ఏంటిరా?" అని అడిగాడు వెంకటేశ్.

"చూడు" అని కార్డు చూపించాడు. వెంకటేశు చూశాడు. ఇలా చదివాడు "శ్రీమతి కమలగార్కి, మీ నవలకు ఫస్టు ప్రయిజ్ వచ్చింది. మీరు రామారావు అని కొత్తగా కలం పేరు పెట్టుకున్నందుకు సంతోషము"

వెంకటేశు బ్యార్ మన్నాడు.

"అలా అయితే నీవు కాదా రాసింది" అన్నాడు.

"అదికాదురా! నువ్వు రాసి నా పేరు పెట్టావనుకున్నా" అన్నాడు రామారావు.

"లేదురా! నాకు కుదరలేదు. నిన్ను రాయమన్నానుగా. నీవే రాశావనుకున్నా" అన్నాడు.

రామారావు మాట్లాడలేదు. అలా సినిమాలోలా నడిచి వెళ్ళిపోయాడు.

"పాపం! రచయిత్రి భర్త" అనుకున్నాడు వెంకటేశు. *

డెత్ ప్రజంటేషన్

అర్ధిం ముఖర్జీ



"దండాలు బాబూ!" అన్నాడు ముత్యాలు అత్యంత భయభక్తులతో తలగుడ్డను తీసి చంకలో ఉంచుకుంటూ, చేతులు జోడించి.

ముచ్చటగా 'స్వీకరించాం' అన్నట్లు తల పంకించాడు ముసి ముసి నవ్వులతో మీసం మీద చేత్తో, డఫేదారు వెంకటాద్రి.

ఇలా ముత్యాలు దండాలు బాబూ అనడం, అలా ముచ్చటగా, ముసిముసి నవ్వులతో మీసంమీద చేత్తో వెంకటాద్రి 'స్వీకరించాం' అన్నట్లు తల పంకించడం, మూడ్నెల్లనుండీ జరుగుతున్నతంతే ఐతే, ఈ మూడ్రోజుల లేటెస్ట్ సిరీస్‌లో, మూడో రోజున. ఇలా అనడం, అలా స్వీకరించడం ఇది ముప్పై మూడోసారి

పదినిముషాల సినిమా అయిన తర్వాత గాని టైటిల్స్ వెయ్యకపోవడం లాంటి కొత్త సినీ టెక్నిక్‌లా, స్థలం–సందర్భం–సమయాల గురించి కించిత్ ప్రస్తావన కూడా లేకుండా కథ ప్రారంభించినా, పాత్రల పరిచయం తప్పదు గనక, ఇక్కడ ముత్యాలు గురించీ, డఫేదార్ వెంకటాద్రి గురించీ, వీళ్ళిద్దరికీ ఉన్న సంబంధ బాంధవ్యాల సరళి గురించీ కొంచెం చెప్పుకోవాలి.

ముత్యాలు యువకుడు కాదు. మునగాల మున్సఫూ కాడు. జనగాం జమీందారు అంతకంటే కాడు. మరిదేదీ కాక 'ముత్యాలెవరూ?' అన్న ప్రశ్నకు సమాధానం– "ఫాదరాఫ్ లేట్ సోల్జర్ సిమ్మాచలం". గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్లు ముత్యాలు 'ఫలానా' అని చెప్పేందుకు రిఫరెన్స్‌గా 'సోల్జర్ సిమ్మాచలం తండ్రి' అన్చెప్పడం ఏమంత సబబుగా అన్పించక పోయినా, అంతకంటే మరో మార్గంలేదు మరి. ఎందుకంటే, ముత్యాలు కంటే, ముత్యాలు కొడుకు సిమ్మాచలం ఎక్కువ ఖ్యాతి గడించాడు కీర్తిశేషుడై. క్లుప్తంగా చెప్పాలంటే, 'గుడిసె'నుండి పారిపోయిన సిమ్మాచలం మిలటరీలో చేరి, సోల్జర్ సిమ్మాచలంగా మారి, ఆనక మూడేళ్ళ క్రితం 'వార్‌ఫ్రంట్'లో మరణించి లేట్ సోల్జర్ సిమ్మాచలంగా మిగిలిపోయాడు చరిత్ర పుటల్లో (అలాగని, ఆ పుటల్లో సిమ్మాచలం పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడి ఉండాలన్న రూలేం లేదు.)

యుద్ధం ఆయిపోయింది అర్ధరాత్రికి. రాత్రికి రాత్రే ఆలిండియా రేడియోని 'స్వామిముఖం'తో నిద్రలేపి, ప్రసిడెంటూ పైమ్మినిష్టరూ, డిఫెన్సు మినిష్టరూ వగైరాలందరూ నేషన్‌ను ఎడ్రెస్ చేశారు విజయ చిహ్నంగా దేశం దేశం పండుగ జరుపుకున్నారు, పబ్లిక్ ఆఫీసులకు శెలవు ప్రకటించారు. రెండో రోజుకు యుద్ధంలో మరణించిన వారి సంఖ్య, వాళ్ళ పుట్టు పూర్వోత్తరాలు స్టాటిస్టిక్స్ తయారయ్యాయి. ఖచ్చితంగా ఎంతమంది చని పోయారో లెఖ్ఖలు తేలక పోయినా (తప్పులేదు సుమండీ!....ఎంచేతంటే— ఎవరు, ఎక్కడ, ఏ కొండలోయల్లో! ఏ కీకారణ్యాల్లో చచ్చిపోయారో కనిపెట్టడం ఆ బ్రహ్మకైనా తరం కాదే....ఇక!....) మొత్తం మీద ఓ పది అటూ ఇటుగా "ఇదుగో ఇంత మందీ....ఇదుగో వీళ్లూ" అని తేల్చారు. మూడో రోజున దేశమంతా, మాతృదేశ స్వాతంత్ర్య పరిరక్షణలో ప్రాణాలర్పించిన అమరవీరులకు గాను వెలిబుచ్చిన 'మౌర్నింగ్'లో ప్రాణాలర్పించినందుగ్గాను 'రాజ్ ఘాట్'లో చోటులేక పోయినా, ఊరికి ఓ పది మైళ్ళదూరంలో—అందరితోబాటు సిమ్మాచలం పేరు కూడా చెక్కించి, ఉదారంగా ఓ 'టూంబ్'ను ప్రతిష్టించింది పాపం ప్రభుత్వం.


సిమ్మాచలం వీరమరణం చెందాడన్న వార్త మూడ్నెల్లగ్గాని తెలియలేదు ముత్యా

ఖుకు. అతడు చేసిన దేశసేవగ్గాను. గుడిసె నుండి పారిపోయిన్రోజు సిమ్మాచలం తొడుక్కున్న పందల పాక ఖద్దరు చొక్కానూ, ఒక నీరు కావి పంచెనూ, కొన్ని చిరుగుల చేర్పులతో బహుమతిగా పంపింది ప్రభుత్వం ముత్యాలుకు. ఈ బహుమతులివ్వడం అంతటితో ఆగితే, ఈ మూడ్నెల్లనుండీ "దండాలు బాబూ!" అంటూ ముత్యాలు డఫేదారు వెంకటాద్రి (దేవుడికంటే ముందు పూజారి ప్రసన్నత సంపాదించుకోవాలి మరి) చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండకపోను. అలాగే 'స్వీకరించామంటూ' ముసి ముసి నవ్వులతో ... గ్రటా....తల పంకించే అవకాశం డఫేదారు వెంకటాద్రికీ కలగక పోను.

చిక్కంతా, నాలుగు నెలల్రకితం ఒచ్చి పోయిన జనరల్ ఎలక్షన్లతో మొదలైంది ఎలక్షన్లు మరో నెల్రోజులున్నాయనగా, అకస్మాత్తుగా ఇటు ప్రభుత్వానికీ, అటు నాయకులకూ మూడేళ్ళక్రితం యుద్ధంలో మరణించిన క్షతగాత్రులు గుర్తుకువచ్చారు. (ఏ ప్రతిపక్ష పార్టీలే కాకిగోలలాంటి నతాయింపుల్లే కుండానే). కారే రాజుల్ ... రాజ్యముల్ గలుగవే!...." అన్న సామెత కొద్దీ పోయినవాళ్ళు పోయినా, పాపం—వాళ్ళ తాలూకూ "ఇంకా" మిగిలి ఉన్న కుటుంబాల సంగతేమిటని బోల్డు జాలి పడ్డారు. ఏవిటి దారని గుండెలు బాదుకోవడాలూ....చర్చలూ....మంతనాలూ.... మంత్రాంగాల ఫలితంగా "యుద్ధంలో ప్రాణాలర్పించినో ఒక్కొక్క వీరుని కుటుంబానికి (యింకా మిగిలి ఉన్న) 300 రూపాయల నగదు బహుమానం" (నష్టపరిహారం. పైగా సోల్జరే కదండీ మరీ....హిజ్ లైఫ్ డజంట్ కాస్ట్ మోర్ దేన్ దట్....) అన్న రిజల్యూషన్ పాసైంది. ఈ వార్తను ప్రెస్ద్వారానూ, ఆకాశవాణి ద్వారానే కాకుండా సాక్షాత్తు నాయకా గ్రగణ్యులే (అఫ్ కోర్స్.... ఎలక్షన్లలో పోటీ చేస్తున్న వారే నను కోండి) ఎడంచేత్తో చనిపోయినవారి లిస్టూ వారి తాలూకు కుటుంబాల వివరాలూ, కుడిచేత్తో అభయముద్రతో ప్రజల మధ్యకు మోసుకు వచ్చారు. ఇందుకు ప్రతిఫలంగా, అందరితోబాటు ముత్యాలూ, తన ఓటే కాకుండా, పక్షవాతంతో తీసుకుంటున్న తన పెళ్ళానిదీ, తాడుతెగి తన దగ్గరే ఉన్న కూతురుదీ-ఇలా ఆ మాంబాపతులన్నీ కలిపి మొత్తం మీద ఓ ఐదారు వేయించ గలిగాడు ఉడతా భక్తిగా.

ఎలక్షన్లు అయిపోయాయి....ఎలుకలు మళ్ళీ ఎప్పటి మాదిరిగానే కలుగుల్లోకి దూరిపోయాయ్ భద్రంగా.

ఇదుగో—ఇక్కడ్నుండీ అసలు కథ ప్రారంభం. ఉన్న ఒక్క కొడుకూ ఆఖరకు కంటితో చూసుకునేందుక్కూడా అవకాశం లేకుండా అర్ధాంతరపు చావు చచ్చినందుకు కుళ్ళి కుళ్ళి ఏడ్చినా, ముసలితనంలో పని చేయలేక, తప్పక ఏ కొంచెం



చేయగలిగినా, ఎవరూ పనివ్వకా, కుటుంబాన్ని ఈడ్చలేక పోతున్న క్లిష్ట సమయంలో 'సిమ్మాచలం చావు బహుమానం' వల్ల ముత్యాలుకు కొంచెం సంతోషమే కలిగింది.

ముందుగా "ఈ ఫలానా ముత్యాలు, యుద్ధంలో మరణించిన ఫలానా సిమ్మాచలం తండ్రే" అన్న ఋజువు పత్రం కోసం, కరణంగారింట్లో, ఎట్టిని ఏగాణీ డబ్బు తీసుకోకుండా కూతురుని పాచిపనికి కుదిర్చాడు ముత్యాలు. ఆ ఋజువు పత్రంతో మూడెన్నెల్ల నాడు తాలూకాఫీసుకు చేరిన చేరడం-ఈ మూడెన్నెల్ల నుండీ ఇలా రావడం-పోవడం క్రమం తప్పకుండా జరుగుతూనే ఉంది. ఉన్న ఊరు గనక కరణంగారి ముడుపైతే, ఏదో విధంగా చెల్లించుకో గలిగాడు కాని, ఇక్కడిలా ఉంటుందనుకోలేదు ముత్యాలు. మొట్టమొదటగా తాశీల్దారుగారి డఫేదారు వెంకటాద్రే ఈ వాతావరణపు లాలుకాలూ,లుకలుకలూ తెలియ జెప్పాల్సి వచ్చింది ముత్యాలుకు. మొత్తానికెలాగైతేనేం ఎప్పుడో రానున్న ఆ చావు బహుమానం కోసం-ముడుపు చెల్లించుకునేందుకై యీ మూడెన్నెల్లనుండి వస్తువులూ, పరగడపులూ మరి కొంచెం ఎక్కువగా అలవాటు చేసుకోక తప్పలేదు ముత్యాలు కుటుంబానికి

అదీ చాలకపోవడంతో, ఆ రానున్న "బహుమానం'లోనే అంతస్థుకు తగ్గట్టుగా డఫేదారు వెంకటాద్రి మొదలుకుని, ఎల్. డీ. సీ అప్పారావుకీ, ఎక్కౌంటెంట్ ఏకాంబరానికీ, హెడ్ క్లార్క్ శేషావతారానికీ–ఇలా ఆ విషయంలో సంబంధించిన వారందరికీ బహుమానాల రూపంలో షేర్లు వేసి, అలాగని 'ప్రామిస్' చెయ్యక తప్ప లేదు ముత్యాలుకు. కనకనే, ముత్యాలు పెట్టుకున్న అర్జీ కాగితాలు ఒక చిన్న ముద్రతో డఫేదారు వెంకటాద్రి డెస్క్ నుండి బయలుదేరి, నెలకో స్టేజ్ చొ॥న హెడ్ క్లర్క్ శేషావతారంగారి టేబిల్ వరకు మాత్రమే నడవగలిగాయ్.

* * *

మూపై ఏమూడోసారి, ముసిముసి నవ్వుతో, మీసంమీద చేత్తో, డఫేదారు వెంకటాద్రి ముత్యాలు పెట్టిన దణ్ణాలను స్వీకరించామన్నట్లు తలపంకించినా, ఆనక కొంచెం చిరాకుతో.

"ఏటి ముత్యాలూ: నన్నేటి సెయ్యమంటావ్ సెప్పు? నా సేతిలో ఉన్నపని–అదే-ముద్ర-మూడ్నెల్లనాడే గుద్దీసినానా! అయ్‌గారు కొంత 'బిసీ'గా ఉన్నారని సెప్తినా రేదా?? సీ....సీ....ఇట్టా ఇసిగిస్తే లాబమేటి?" అన్నాడు చిటపటలాడుతూ.

పువ్వేసిన ఎడమకన్ను ఎమురెండకు మర్రుమంటున్నా, జోడించిన చేతుల్ని తీసే ధైర్యం లేక "బాబ్బాబు....సచ్చి నీ కడుపున పుడతా? నీ తండ్రిలాంటోడ్ని .... రచ్చిచ్చు బాబూ!" అన్నాడు దీనంగా.

"సరి సర్లే....ఇంతకీ కాఫీ తాగినవా?" అన్నాడు వెంకటాద్రి. అలా అన్నాడూ అంటే "నేను కాఫీ తాగలేదు మరి....!" అని అర్థం వెంకటాద్రి పరిభాషలో. అసలు వెంకటాద్రికే కాకుండా, ఆ ఆఫీస్‌లో పన్చేస్తున్న వెంకటాద్రి మొదలు – అయ్ గారివరకూ అందరికీ తలా ఒక పరిభాషా ఉంది. ఆ భాషలన్నిటికీ అప్పటికే అలవాటుపడిన ముత్యాలు, నిన్న మధ్యాహ్నం ఎప్పుడో ఏదో కాస్త తినగా మిగిలిన పదిపైసలనూ భద్రంగా, బాధగా, మౌనంగా పైపంచ ముడి విప్పదీసి, వెంకటాద్రి చేతిలోఉంచాడు. వెంకటాద్రి ముఖంలో ఇందాకటి చిరాకు లేకపోయినా, అసంతృప్తి మాత్రం తొంగ లేదు ఆ పది పైసల నాణెంతో.

"ఏటో....! ముసిలోడివని సాయం సేద్దావని నేననుకుంటంటే....సరి సర్లే.... సువ్విక్కడ్నే ఉండు. ఓ చణంలో వచ్చేత్తా" నంటూ టీ కొట్టువైపు వెళ్ళిపోయాడు.

గుండెల్లోనుంచి ఎగిసివచ్చే ఆకలినీ, ఆయాసాన్నీ అదిమిపెట్టేందుకు, బరువుగా నిట్టూర్పడం తప్ప మరేం చేయలేక, ఎడమకన్నుని చేత్తో కప్పుకుని వరండాలో ఉసూరుమంటూ కూలబడ్డాడు ముత్యాలు.

ఓ ఐదునిముషాల తర్వాత వెంకటాద్రి రావడం–హెడ్–క్లర్క్ శేషావతారంగారి

చెవుల్లో ఏదో మంత్రం ఊది, అర్జీకాగితాలను తీసుకుని అయ్‌గారి గదిలోకి వెళ్ళడం, మరో పావుగంట తర్వాత, మళ్లీ నేరుగా ముత్యాలు కూర్చున్న చోటుకి రావడం—అంతా వెంట వెంటనే జరిగిపోయింది. ఈ హడావిడంతా చూస్తున్న ముత్యాలుకు, నేటితో తన కష్టాలు తీరినట్లే అన్పించి, కొంచెం తేలిగ్గా నిట్టూర్చాడు.

"ఇదుగో ముత్యాలూ....మాట....!" అంటూ కొంచెం గోడవారగా తీసుకు వెళ్ళి, "సూడు ముత్యాలూ! నా సేతిలో పనైతే ఇమీడీట్‌గా సేసేసేవాడ్ని. కాని, అయ్‌గారు సాలా సిటపటలాడిపోతన్నారు. నీ పని ఇయ్యాలే అయిపోవాలంటే.... అయ్‌గారికో అయిదు పదులు!" (యాభై అని కాకుండా అలా ఎన్ని పదులూ, అంటే ఐదే అని తేలిగ్గా సమాధానం చెప్పగలిగేట్టుగా ఉండాలి గనక అలా చెప్పడం మంచిదని, అయ్‌గారు ఈ ఆఫీస్‌లో కొత్తగా అడుగుపెట్టిన మూడో రోజే పాఠం నేర్చుకున్నాడు వెంకటాద్రి)

ముత్యాలు పని 'అయోమయం – జరామయం' అయింది. "ఇప్పుడేటి సెయ్యడం? అంతసొమ్ము ఎలా తేవడం?" అన్న ఆలోచనలతో,

"సూడు బాబూ!" అని ఏదో నచ్చ చెప్పేలోగానే, "లాబంలేదు ముత్యాలూ! అదిలేందే పనవదు....అసలు నాకు తెలవకడుగుతానూ! యిత్తుల్లేకుండా మొక్కలెట్టా పుడతయ్యయ్యా?" అని కాసేపాగి మళ్లీ, "అసలు నీ బాదేటి? అన్నిత్తుల్లేవ్వనేనా? పర్వాలేదు....నేసెప్తాగా... ఆ బహుమానం వచ్చాక అందులోనుండే తవరుకూడా తీసుకుని, ఈసారికి కాయండి అయ్‌గారూ! అని అయ్‌గార్కి నేనచ్చ సెపుతాన్లే!" అన్నాడు చిర్నవ్వు నవ్వుతూ ఇక్కడొక తిరకాసుంది. అంటే పై పరిభాష-పాపం-వెంకటాద్రి సొంతానిదికాదు-అది అయ్‌గారి పరిభాష అంటే, అలా భక్తుల విషయంలో "శాంతకరుణగా జూపమని నేను దేవరవారికి రికమెండ్ చేస్తాన్లే' అని భక్తులకు నచ్చచెప్పమని వెంకటాద్రికి చెప్పడం – అడపాదడపా – సమయం–సందర్భాలనుబట్టి, ఆ పరిభాషలోని కర్త, కర్మ, క్రియలను మారుస్తూ

○ "ఇదిగో! నిన్నే! శ్రీమతీ!" శ్రీవారి పిలుపు.

"ఏం శ్రీవారూ?"

"పతివ్రతలేం తింటారో తెలుసా!"

"అబ్బే తెలవదు! ఏం తింటారండీ?"

"నేననుకున్నాలే నీకు తెలవదని!"

ఉండటం—అయ్‌గారి పరిభాష. ఆ సంగతి వెంకటాద్రికి తెలుసుగాని పాపం—ముత్యాలి కింకా తెలియదు.

"నిండా మునిగినవాడికి చలేవిటని, ఇంతదాకా వచ్చాక, చేసేదేంలేక "దొరి కింది దక్కడు- పోయిందిపొల్లు- ఉన్నదే గట్టి" అన్న వేదాంతధోరణిలో మౌనంగా తలాడించాడు ముత్యాలు.

వెంటనే డఫేదార్ వెంకటాద్రి రాకెట్‌లా అయ్‌గారి ఆఫీసులోకి దూసుకు వెళ్ళి ఓ కాగితాన్ని పట్టుకువచ్చి ముత్యాలు చేత నిశాని వేయించాడు.

మరో ఐదు నిమిషాల్లో ఎకౌంటెంట్-కమ్-టెంపరరీ కాషియరయిన ఏకాంబరంగారి దగ్గరికి, అయ్‌గారి పెద్ద ముద్ర పడిన కాగితాలు వెళ్ళడమూ- ఆ డబ్బుచ్చుకుని వెంకటాద్రి అయ్‌గారి గదిలో దూరడమూ జరిగిపోయింది. పెద్ద కర్మనాడే పిండాకూడన్నట్లు ఆలస్యంచేస్తే ఎక్కడ చెయ్యిమించిపోతుందో అనే బయంతో ఎకౌంటెంట్ ఏకాంబరం, ఎల్. డి. సి అప్పారావు! హెడ్‌క్లర్క్ శేషావతారంతోసహా అందరూ ఎవరికి వారే ఆత్రుతగా, ఆశగా, ముత్యాలు కూర్చున్నచోటికి వచ్చారు. శేషావతారం వస్తూనే "ఏవోయ్... ముత్యాలూ— బావున్నావా? నీ అర్జీని అర్జంటుగా పట్టి కెళ్ళి దొరగారి సంతకం చేయించి! సీల్ వేయించి పట్టుకు రమ్మని వెంకటాద్రితో పంపానోయ్...." ఈపాటికి అయిపోయి వుంటుందనుకో. మరి నా..." శేషావతారంగారు పూర్తిగా మాట్లాడలేక ముందే ఎకౌంటెంట్ ఏకాంబరం—

"నువ్వేనటోయ్ ముత్యాలూ ..! నీ కొడుకు చావు తాలూకూడబ్బును ఇప్పుడే వెంకటాద్రి ద్వారా పంపానోయ్. ఇంకా అవలేదేమిటి. !" అంటూ నాన్పుడు వ్యవహారం మొదలుపెట్టాడు. ఇంతలో ఎల్. డి. సీ అప్పారావు ఆఫీసులో నుండి ఓ స్టూలు పట్టుకువచ్చి "ఇదిగో! ఇక్కడ కూర్చో ముత్యాలూ! మరీ నీరసంగా వున్నావు సుమా!" అంటూ ఆప్యాయత ఒలకబోశాడు.

ముత్యాలు మాత్రం ఇవేమీ పట్టనట్లు రాబోయే సొమ్ముగురించీ, అందులో వీరందరికీ ఇవ్వాల్సిన దిగదుడుపులెంతా అని ఏవేవో లెక్కలు వేసుకుంటున్నాడు తనలో తాను,


ఇంతలో ఆఫీసులోనుండి అయ్‌గారు హడావిడిగా బయటపడి, ఠంగాబుగా జీపులో ఎక్కి కూర్చున్నాడు. రామునితో కపివరుడులాగా, అంతకన్నా ఆత్రంగా అర్జంటుగా వెనక డఫేదారు వెంకటాద్రి పరుగుతీశాడు. ఇదంతా చూస్తున్న ముత్యాలు గుండెల్లో రాయి పడింది, ఇక వెంకటాద్రితో లాభంలేదనుకుని, డ్రైవర్ కోసం అసహనంగా ఎదురు చూస్తూ, కోపంతో పొగలూ, సెగలూ కక్కుతున్న

అయ్యగారి దగ్గరకు వెళ్లాడు. బక్కచిక్కిన దేహం, పువ్వేసిన కన్నూ, చొక్కా లేని కారణంగా లెక్కించేందుకు అనువుగా కనబడుతున్న పక్కటెముకలూ, మూడొంతుల జీవితపు బరువు మోసి ఒంగిపోయిన నడుమూ— ఈ ఆకారాన్ని చూసి అయ్ గారి కోపం తారామండలానికి అంటింది. "వెంకటాద్రీ— హు ఈస్ దిస్ బెగ్గర్. అసలిక్కడికెందుకు రానిచ్చావ్ .." అని విరుచుకుపడ్డాడు. ఈ హఠాత్పరిణామానికి వెంకటాద్రి 'ముందుకొంచెం అవాక్కయినా, మరుక్షణం తెలివి తెచ్చుకుని ముత్యాలు రెక్కపుచ్చుకుని ఓ పదిగజాలు దూరంగా లాక్కుపోయాడు.

"బాబూ పొద్దోయింది. తవరూ. అయ్యగారూ మళ్లా ఎప్పుడొస్తారో ఏమో! ఆ మిగిలిన సొమ్ము " అంతకంటే సూటిగా అడిగే ధైర్యం లేకపోయింది ఆ పరిస్థితుల్లో ముత్యాలుకు.

"ఏటెహె సుద్దిన సువ్వొకడివి. అయ్యగారి రెండో కూతురిగారికి ఆస్పిటల్లో అర్జెంట్ గా ఆపరేషన్ జరుగుతున్నది. వచ్చేనెల వస్తున రా పో !" అంటూ పరుగున వెళ్ళి జీపు ఎక్కడం, ముత్యాలు ముఖంనిండా దుమ్ము రేపుతూ జీపూ, జీపుతోబాటుగా అయ్యగారూ, అయ్యగార్నంటుకుని డఫేదారు వెంకటాద్రి వెళ్ళిపోవడమూ సెకండ్లమీద జరిగిపోయింది.


స్థాణువై పోయాడు ముత్యాలు. "మళ్ళీ మొదటి తారీకా? ఈ పదేన్రోజులూ ఎట్టా గడపడం? ఏటి సెయ్యడం?" ఆలోచనల్తో—టు, నిన్నటినుండీ తిండిలేక పోవడంతో, కళ్ళుతిరిగి, అలాగే దుమ్ము నేలమీదికి ఒరిగిపోయాడు ముత్యాలు— పాపరాఫ్ ద బిలవెడ్ సన్నాఫ్ మదరిండియా అండ్ లేట్ సోల్జర్ సిమ్మాచలం. పాపం తనకు డబ్బు ముట్టినట్లుగా తనచేత నిశాని వేయించుకున్నారనీ, తహశీల్ దారుగారి రెండో అమ్మాయికి నాలుగో కాన్పుసందర్భంగా, అర్జెంట్ గా ఆపరేషన్ చేయాల్సి రావడమూ, సమయానికి అయ్యగారిదగ్గర డబ్బులేకపోవడం, అందుకు తన కొడుకు 'చావు బహుమానం' ఉపయోగపడుతోందనీ ముత్యాలుకేం తెలుసు? పువ్వేసిన కంటి నుండి ఒక కన్నీటిచుక్క రాలి దుమ్ములో ఇంకిపోవడం వరండాలోని ముగ్గురు ప్రేక్షకుల కళ్ళబడ్డా, చూడనట్లు మామూలుగా అతి మామూలుగా వెళ్ళిపోయారు ఎవరికి వారే ..



సోషలిజ భవితవ్యంలో...

వై. మురళీధర్

నిద్దరోతున్న నిశీధిలో
భీకర ఫీంకారాలు
కర్ణ భేరుల ఢమఢమ లాడిస్తున్నయ్!
కామాంధుల కామపిశాచాలు
ఖడ్గమృగాల కర్కశ చేష్టలౌతున్నయ్!
దరిగానని అబలల ఆర్తనాదాలు
నిశీధి నట్టడుగున మ్రగ్గిమాడిపోతున్నయ్!
ధనమదాంధుల దౌర్జన్యాల వారసత్వ నిశీధిలో
లెక్కకురాని నల్లడబ్బు కట్టలు
మాటుగ సెల్ఫుల అరలలో బేరులుగా తిరిన
ప్రాణంలేని పచ్చకాగితాలు
ప్రాణమున్న మనిషిని తోలుబొమ్మల్చేసి
మానవత్వానికి గుడ్ బై కొట్టిస్తున్నయ్!
నిశీధిన నాటకమాడే నాగులకోరలు
మెల్లిగ శబ్దరహితంగ విరుగవ్!
పెళపెళ పెటపెట ధ్వనులతో, లోకాల
మంగళహారతులతో విరిగి మాడిమసౌతయ్!
నకనకలాడే పేదల జానెడు పొట్టలు
బెకబెకలాడే ప్రేవుల ఆకలిరొదలు
ఏనాడో, ఎప్పుడో, ఎక్కడో-కట్టలు త్రెంచుకొని
భయంకర రూపురేఖలు దిద్దుకొని
కాలసముద్రుని హోరులౌతయ్!
ఆస్థితిరాకూడదు-జరుగకూడదు;
ఇందిర సోషలిజ వజ్రాయుధంలో
పూరించిన శంఖారావంలో
అతుకుల గతుకుల పేదలబ్రతుకులు
పూలతలై పరిమళించి వాసికెక్కాలి.
ఆనాడు-ఆసుమధురక్షణాన
జ్వలించే ధనమదాంధుల గుండెల భగభగలు
పీల్చిన పేదప్రజల రక్తాన్ని ఆవిరిగా వదుల్తయ్!



మనిషి చేసిన మేలు

(పెద్దకథ)

రచన
కొమ్మిసెట్టిపల్లి సూర్యారావు

(గత సంచిక తరువాయి)

"నువ్వేమన్నావ్."

"లక్ష్మి కిష్టమయితే చేసుకుంటా నన్నాను."

లక్ష్మి నవ్వి "మంచి తెలివిగా తప్పించుకున్నారే" అంది.

"అది సరేగాని నన్ను నువ్వు నీవనీ మీరనీ కూడా అంటూవుంటావే, చిత్రంగా వుంది" అంటూ నవ్వేడు రామారావు.

"అదా, అది నా యిష్టం. నాకు వాక్ స్వాతంత్ర్యముంది" అంటూ నవ్వింది లక్ష్మి.

గౌరమ్మ భోజనాలకి లెమ్మని కేకేసింది. రామారావు స్నానానికని లేచేడు. పెట్టె తెరచి తువ్వాలూ పంచ బయటికి తీశాడు. వాటితో బాటే ఒక చిన్న పేకెట్ కూడా తీసి లక్ష్మి కిచ్చాడు. "మీ అమ్మగారు నీకు గాజులు చేయించారట, నా చేతికిచ్చి పంపించారు" అన్నాడు, లక్ష్మి సంతోషంగా పేకెట్ విప్పితీసి చూసింది. "అబ్బ, ఎంత బావున్నాయి! ఏం నీకు నచ్చలేదా" అంటూ రామారావుకి చూపించింది.

"గాజులు గొడవ నాకేం తెలుసు లక్ష్మీ. మూడు వంద లయిందట, బాగుండ కేం చేస్తాయి." అన్నాడు రామారావు. ఈ మాటలు విని గౌరమ్మ వచ్చింది.

"చూడనీండమ్మగారూ. బాగున్నాయమ్మా" అంది.

"అమ్మ చేయించి పంపించిందే" అన్నది లక్ష్మి.

"అవును కదా. మనముండగానే అమ్మగారు పరాబును పిలిచి బెత్తాయించినారు. నాకు తెలదేటి" అన్నాది గౌరమ్మ. రామారావు స్నానానికెళ్ళేడు.

భోజనాలు చేస్తుండగా రామారావు అసలు విషయం కదిపేడు. లక్ష్మిని సెలవు పెట్టి బయలుదేర మన్నాడు. సెల రోజులే అయింది యిక్కడికొచ్చి సెల విస్తారో యివ్వరో అని సందేహించింది లక్ష్మి. రేపు స్కూల్లో కనుక్కుని చెబుతానంది.

ఆ రోజు సాయంత్రం రామారావు లక్ష్మి, కామాక్షమ్మ గారింటికి వెళ్ళేరు. "నా మిత్రుడు మిస్టర్ రామారావు, ఎమ్.ఎ. ఎకనామిక్స్ ఫస్టు క్లాస్ ఫస్ట్. అయినా యింకా ఉద్యోగం లేదను కోండి" అంటూ లక్ష్మి రామారావుని పరిచయం చేసింది.

"రా బాబూ కూర్చో. మా లక్ష్మికి బాగా సన్నిహితు లన్నమాట. కాబట్టి మాకూ కావలసిన వారే" అంటూ ఆహ్వానించింది కామాక్షమ్మ

"కామాక్షమ్మగారూ, నిజం చెప్పాలంటే ఈయన నాకు కాబోయే భర్త." అంది లక్ష్మి.

"ఆహా, అయితే మొదట ఆమాట చెప్పాలమ్మా. సంతోషం బాబూ. కూర్చొండి, కాఫీ టిఫినూ తెస్తాను" అంటూ లోపలి కెళ్ళింది కామాక్షమ్మ.

అయితే మనిద్దరి పెళ్ళి సెటిల్ అయిపోయినట్టేనన్న మాట" అంటూ రామారావు లక్ష్మి చేతిని తీసి పట్టుకున్నాడు.

"ఆహా, కామాక్షమ్మగారి సమక్షంలో" అంది లక్ష్మి నవ్వుతూ.

కామాక్షమ్మ కాఫీ టిఫినూ తెచ్చి పెట్టి రామారావును పరీక్షగా చూసింది. రామారావు అందంగా, ఆరోగ్యంగా వున్నాడు. నిజానికి కామాక్షమ్మ మనసులో లక్ష్మిపట్ల కొద్దిగా అసూయ కలిగింది.

"ఏమిటమ్మా లక్ష్మి ఏదో నవ్వుతూ ఆయన్నేదో వెటకారం చేస్తున్నట్టున్నావు. పాపం, అబ్బాయి అమాయకుడిలా వున్నాడు" అన్నది కామాక్షమ్మ నవ్వుతూ.

"ఏం లేదు కామాక్షమ్మగారూ, పెద్దవారు మీరు. మీ సమక్షంలో మా పెళ్ళి సెటిలయిందనుకుంటున్నాము."

"అంతకంటెనా అయితే నా అదృష్టమే."

"మిమ్మల్ని చూస్తే మా అమ్మే జ్ఞాపక మొస్తుంది" అంటూ లక్ష్మి కామాక్షమ్మ పాదాలకి దండం పెట్టింది. రామారావు కూడా ఆమె పాదాలకి దండం పెట్టేడు. "ఇవాళ నిజంగా మిమ్మల్ని దీవించే అదృష్టం కలిగింది బాబూ. మీ రిద్దరూ అన్యోన్యంగా కలకాలం కాపరం చెయ్యాలి మీ జీవితసుఖం కోసం ఎలాంటి పరిస్థితులనైనా ఎదిరించి నిల

బడాలి. ఏ భయమూ లేకుండా తలెత్తుకు నడవండి" అంటూ దీవించింది కామాక్షమ్మ.

ఆ రాత్రి అంతా అక్కడే భోజనాలు చేసి, రెండో ఆట సినిమాకి వెళ్ళేరు.

మర్నాడు ఉదయం తొమ్మిది గంటలకి భోజనం చేసి లక్ష్మి స్కూలుకి బయలుదేరింది. "నీ కింట్లో తోచకపోతే ఊరంతా తిరిగిరా" అన్నది రామారావుతో. "తోచకపోతే నేనూ మీ స్కూలు కొచ్చేస్తాను." అన్నాడు రామారావు నవ్వుతూ.



"అది గరల్స్ స్కూలు నిన్ను లోపలికి రానివ్వరు. నువ్వో పెద్ద మొగాడివని వాళ్ళ భయం" అంటూ నవ్వింది లక్ష్మి.

ఇంతలో పోస్టు జవానొచ్చి యీ నవ్వులకు అంతరాయం కలిగించాడు. వాడు లక్ష్మి చేతికి టెలిగ్రాం యిచ్చి పోయాడు. లక్ష్మి టెలిగ్రాం చదివి భయంగా మొహం పెట్టింది.

"ఏమిటి లక్ష్మీ చూపించు" అన్నాడు రామారావు.

"నాన్నకి చాల జబ్బుగా వుందట బయలుదేరి రమ్మన్నారు."

గౌరమ్మ కీ సంగతి తెలిసి రాగాలు తియ్యడం మొదలెట్టింది. "అయ్యగారు మీ కోసం బెంగెట్టుకున్నారమ్మా. నేను మరుండనమ్మా యీవూర్లో. పదండమ్మా ఇయ్యాలే పోదాం" అంటూ గొడవ చేసింది.

"గొడవ చెయ్యకు గౌరమ్మా నీ గొడవవల్ల లక్ష్మి మరింత అదిరిపోతుంది. ఇవాళే బయలుదేరి వెళ్దాం. లక్ష్మి నువ్వు స్కూలుకెళ్ళి సెలవు పెట్టుకురా. ఇవాళ సాయంకాలం బండిలో బయలుదేరుదాం." అన్నాడు రామారావు.

లక్ష్మి మతిబోయిన మనిషిలా నిల్చుంది.

"నాన్న బతికున్నంత కాలం ఆయన్ని వదిలి మళ్ళీ తిరిగి రాగలనా రామారావుగారూ" అన్నది. "నేను డాక్టరుతో మాట్లాడేను లక్ష్మీ. అంత ప్రమాదం ఏమీలేదని చెప్పేడు. ఆయనకి పెద్ద జబ్బేమీ లేదు. కేవలం బెంగే" అన్నాడు రామారావు. లక్ష్మి రామారావు భుజం మీద మొహం పెట్టి ఏడ్చింది.

"ఏం భయం లేదు లక్ష్మీ. పద బయలుదేరు స్కూలు కెళ్దాం" అంటూ రామారావు లక్ష్మిని తీసుకుని రిక్షాలో స్కూలు కెళ్ళాడు.

లక్ష్మి పది రోజులు సెలవు పెట్టింది. ఆ సాయంత్రం లక్ష్మి, గౌరమ్మ, రామారావూ ఊరికి బయలుదేరేరు. కామాక్షమ్మ స్టేషను కొచ్చింది. "మీ నాన్నగారి కేలాంటి ప్రమాదం రాదని నా కెందుకో అనిపిస్తూంది లక్ష్మీ. మరేం భయంలేదు సంతోషంగా వెళ్ళిరా

అమ్మా. మీ అందరికీ ఆయన మీదున్న అనురాగమే ఆయన్ని కాపాడుతుంది'' అన్నాది కామాక్షమ్మ. ''మీ ఆశీర్వాద బలం'' అంటూ లక్ష్మి కామాక్షమ్మకు నమస్కరించింది. రైలు కదిలింది.

* * *

లక్ష్మి వాళ్ళ యింటి కొచ్చేసరికి వీరాస్వామి నిద్దరపోతున్నాడు. ఇంటికి రాగానే లక్ష్మి తల్లిని కౌగలించుకుని ఏడ్చింది. ''మళ్ళీ నేను నాన్న మొహం ఎలా చూడగలనమ్మా. ఆయన్నింత బాధ పెట్టి మళ్ళీ ఎలాగ ఆయన దగ్గరికి వెళ్ళడం?''

పార్వతమ్మ లక్ష్మిని ఓదారుస్తూ, ''ఫరవాలేదమ్మా. నిన్ను చూస్తే ఆయన కెక్కడలేని బలమూ, సంతోషమూ వస్తాయి. ఆయన మనసు వెన్నలాంటి దమ్మా. నువ్వు కత్తితో పొడిచినా ఆయన సంతోషంగానే భరించగలరు'' అన్నాది.

''నాన్న కెలా వుందమ్మా, డాక్టరేమన్నాడూ.''

''ఇవాళ కొంచెం నయంగా వుందమ్మా. మరేం భయం లేదన్నాడు. కేవలం బెంగవల్లే నన్నాడు. మీ అమ్మాయి వచ్చేక అదే తగ్గిపోతుందన్నాడు. ఆయన నిద్రలేవనీ వెళ్ళి మాట్లాడుదువు గాని. ఈలోగా కాఫీ కాచి తెస్తాను'' అంటూ పార్వతమ్మ పొయ్యి దగ్గర కెళ్ళింది. అప్పటికే గౌరమ్మ పాత్రలు కడిగి పొయ్యి వెలిగించింది.

''గౌరమ్మా అమ్మాయి యీ నెల రోజుల్లోనూ బాగా చిక్కిపోయిందే'' అన్నాది పార్వతమ్మ.

''సిక్కి పోరటమ్మా. తిండి సరిగ్గా తినరమ్మా. ఆయమ్మే ఒండుతానంటారు. సేతులు కాల్చుకోడం, అన్నం మాడిపోడం,'' అంది గౌరమ్మ.

''పాపం, దానికి వంట అలవాటు లేదే. గౌరమ్మా పెద్దదానివి నువ్వుండి కూడా అమ్మాయి విషయం పట్టించుకోక పోతే ఎలాగే? నువ్వింత వండి పడేయ లేక పోయావా?''

''నన్ను వంటింట్లోకి రానీ రమ్మా' రోజా మా యిద్దరికీ యిదే తగువు. అందుకే బదిలీ సేయించుకు పోదాం పదండని గొడవపెట్టేను'' అంది గౌరమ్మ.


వీరాస్వామి నిద్రలేచాడు. రామారావు వెళ్ళి పలకరించి వొంట్లో ఎలా వుందన్నాడు. ఫరవాలేదు తగ్గిందన్నాడు వీరాస్వామి.

''ఇదిగోనండి మీ అమ్మాయిని తీసుకొచ్చాను'' అన్నాడు రామారావు.

లక్ష్మి ఏడుస్తూ వీరాస్వామిని కౌగలించుకుని ''నాన్నా'' అన్నాది.

''ఏం పాపా వచ్చావా?''

''నాన్నా, నిన్నొదిలి వెళ్ళిన



బెంగతో మంచ మెక్కేవా, పాపిష్టి దాన్ని'' అంటూ కళ్ళు తుడుచుకుంది లక్ష్మి.

''బాగా చిక్కిపోయా వమ్మా పాపా. ఆ వూరు నీళ్ళు నీకు పడలేదో ఏమిటో'' అన్నాడు వీరాస్వామి.

''ఇప్పుడెలా వుంది నాన్నా నీ వంట్లో'' అన్నాది లక్ష్మి.

''తగ్గిందమ్మా. ఇంతకీ ఎన్నాళ్ళు పెట్టేవు సెలవు?''

''ఎన్నాళ్ళేమిటి నాన్నా. నీ ఆరోగ్యం కుదటపడే వరకూ సెలవే. ఆ తరవాత వెళ్ళినా, నిన్నూ అమ్మనీ తీసుకునే వెళ్తాను.'' అంది లక్ష్మి.

పార్వతమ్మ కాఫీ తెచ్చి యిచ్చింది. ''మరి కాఫీ ఎందుకు పార్వతమ్మా. అమ్మాయొచ్చింది. నా కడుపు నిండి పోయింది'' అన్నాడు వీరాస్వామి.

''బాగుంది, తాక్కపోతే ఎలాగ? ఇప్పుడు కాఫీ తాగేక అరగంటపోయేక మందు తాగుదురుగాని.'' అన్నాది పార్వతమ్మ.

''ఏయే మందు లివ్వాలో చెప్పమ్మా. నే నిస్తాను.'' అంది లక్ష్మి.

''ఇదిగో, ఇక మీ సేవలన్నీ మీ కూతురే చూసుకుంటుంది. నే నింట్లో పనీ పాటా చూసుకోవాలి'' అంటూ పార్వతమ్మ వంట గదిలోకి వెళ్ళింది.

''మీ అమ్మ దేవతలాంటిది తల్లీ. నీకు తెలీదు దాని మనసు. దాన్నెప్పుడూ కనిపెట్టి వుండమ్మా.''

''అలాగే నాన్నా, ఇక మీదట నిన్నూ అమ్మనీ వదిలి ఎక్కడికీ వెళ్ళను'' అంటూ లక్ష్మి కళ్ళనీళ్ళు తుడుచుకుంది.

''ఇదేమిటీ యీ పొట్లామూ'' అంటూ పార్వతమ్మ ఏదో పొట్లాం పట్టుకు వచ్చింది.

"ఆదా, అది నాన్నకమ్మా, నాన్నా నీకు లంకపొగాకు చుట్టలు తీసుకొచ్చాను. మిఠాయి కూడా తీసుకొచ్చా నాన్నా నీ కిష్టమని," అంది లక్ష్మి.

"ఏదీ యిలా తీసుకురామ్మా తిందాం!"

"బాగుంది వరస. జ్వరంతో మిఠాయి తింటారా? రోజు రోజుకీ మరీ చిన్న పిల్లాడై పోతున్నట్టున్నారు. నూకలజావ తప్ప ఏమీ యివ్వొద్దన్నాడు డాక్టరు. మిఠాయి తింటారట. మిఠాయి" అంటూ చీవాట్లేసింది పార్వతమ్మ.

"మీ అమ్మ తిడుతూంది ఇప్పుడొద్దులేమ్మా. మీ అమ్మ నిద్రపోయాక తినేద్దాం" అన్నాడు వీరాస్వామి. అంతా నవ్వుకున్నారు.

సాయంత్రం డాక్టరొచ్చి చూశాడు. జ్వరం బాగా తగ్గిపోయిందనీ రెండు రోజులలో నయమవుతుందనీ చెప్పి వెళ్ళేడు.

తండ్రికి పళ్ళూ, మందులూ కొనడానికి లక్ష్మి బజారుకు బయలుదేరింది. రామారావు కూడా వెంట వెళ్ళేడు.

వీరాస్వామి మంచంమీద కూర్చుని పార్వతమ్మని పిలిచాడు. "పార్వతమ్మా, రామారావు చాలమంచి కుర్రోడు, ఏమంటావు?" అన్నాడు.

"అవును. బుద్ధిమంతుడే."

"మరి పెళ్ళిమాటేమిటి తలపెట్టేవు" అన్నాడు వీరాస్వామి.

"ఏమీ లేదు. పెళ్ళి చేద్దాము. ఇద్దర్నీ అడిగాను.

ఇద్దరికీ యిష్టమే. నువ్వు కొంచెం లేచి తిరిగితే ఆ ప్రయత్నం చేదాము." అన్నాది పార్వతమ్మ.

"పోనీ అందాకా మనవీధిలో వున్నాడే పురోహితుడు ఆయనకి కబురు చెయ్యి. మాటాడదాం" అన్నాడు వీరాస్వామి.

పార్వతమ్మ పురోహితుడికి కబురు పెట్టింది. పురోహితుడు ఓ పదిరోజుల్లో మంచి ముహూర్తం వుందన్నాడు. చివరికి ఆ ముహూర్తమే నిశ్చయించారు.

పురోహితుడు బయటికెళ్తూండగా రామారావు లక్ష్మి వచ్చారు.

"ఈ జోగయ్యగారు ఎందుకొచ్చారు నాన్నా" అనడిగింది లక్ష్మి.

పార్వతమ్మే సమాధానమిచ్చింది. పది రోజుల్లో ఒక పెళ్ళి ముహూర్తం నిశ్చయించామమ్మా." లక్ష్మి ఏమీ మాట్లాడకుండా రామారావు వేపు చూసింది. రామారావు చిరునవ్వు నవ్వేడు.

"బాబూ రామారావూ, నిన్నడక్కుండా ముహూర్తం పెట్టించాము, ఏమైనా అభ్యంతరమా?" అన్నాడు వీరాస్వామి.

"లేదండీ, మీ యిష్టం. నాకేం అభ్యంతరం లేదు."

వీరాస్వామి మంచంమీంచి లేచి

పిలుచుని రామారావు భుజంమీద చెయ్యి వేశాడు. "బాబూ, నీ విషయం నాకు తెలుసు. అందుకనే స్వతంత్రం తీసుకుని నిశ్చయించాను. నువ్వూ, లక్ష్మి మీ రిద్దరూ నాకు రెండు కళ్ళలాంటి వారు. మీకు వివాహమయేక కూడా మిమ్మల్ని విడిచి మేముండలేము. అదొక్కటే మా షరతు." అన్నాడు.

"అలాగే నాన్నా. ఆయన్నడిగే దేమిటి నా యిష్టం" అంది లక్ష్మి. పార్వతమ్మ నవ్వుతూ "బాగుందే నీ వరస" అన్నాది.

"మీ అమ్మాయికి నామీద సర్వాధికారాలు వున్నాయమ్మగారూ" అన్నాడు రామారావు.

"నాయనా, మా యిద్దరికీ పెళ్ళి చేసే పెద్దలు లేకపోయారు. పెళ్ళి చేసుకోకుండా మీద సమాజం తిరగబడదామను కున్నాం. కాని మీరిప్పుడు పెళ్ళి చేసు కునే సమాజంమీద తిరగబడొచ్చును. మాకు లేని యీ అవకాశం మీకుంది నాయనా. అన్యోన్యతే మీకు ప్రధానమైంది. వివాహ మనేది దానికొక చిహ్నంగా మాత్రమే వుంటుంది," అన్నాది పార్వతమ్మ.

రామారావు లక్ష్మి, వీరాస్వామికి పార్వతమ్మకూ నమస్కరించారు. వీరాస్వామి ఆనందంతో కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు. "మాలాగే మీరూ మీకు చాతనయినంతవరకు మీ బతుకు లు సార్థకం చేసుకోండి" అంటూ దీవించాడు వీరాస్వామి. అవును, వీరాస్వామీ పార్వతమ్మా ఏ లక్ష్యసాధనకు కలసి బ్రతికేరో ఆ లక్ష్యం సిద్ధించింది. అదే వాళ్ళ ఆనందానికీ గర్వానికీ కారణం.

(సమాప్తం)


◯ ప్రముఖ రాజకీయవేత్త ప్రజల్ని ఉద్బోధిస్తున్నాడు.

"ఆత్మహత్య మహాపాపం! ఆత్మహత్యలు దేశంలో లేకండా చేయగలిగితే దేశం సర్వతో ముఖాభివృద్ధి గావిస్తుంది! ఆత్మహత్యలు నిర్మూలించడానికి మా పార్టీ మహత్తరమైన ప్రణాళిక రూపొందించింది. మా పార్టీ అధికారం లోకి రాగానే 'ఆత్మహత్య' చేసుకొన్న ప్రతివ్యక్తికీ మరణ శిక్ష పడేలా చేస్తుందని వాగ్దానం చేస్తున్నాను."

ఒక వూరిలో ఒక మనిషి వుండేవాడు. అతను చాల మంచివాడు. పాపచింతన అంటే ఏమిటో ఎరుగని అతి సాధుమనిషి దేవుడంటే భయం భక్తి వున్నవాడు.

ఒక రోజు అతని దగ్గరికి ఒక భూతం వచ్చింది.

“చూడు! నీకు అమరత్వం సిద్ధించా లంటే నేను మూడు పనులు చెప్తాను. వాట్లో నీ కిష్టమైన పనిని చేస్తే నీకు చావు వుండదు.” అంది.



మనిషి ఎంత మంచివాడైనా ఆశకు మారుపేరు.

“ఏమిటా మూడు పనులు?” అడిగాడు.

ఒకటి మీ ఇంట్లో వున్న నౌకరునైనా చంపాలి. లేకపోతే రెండవది. నీ భార్యను నలుగురి ఎదుటా అవమానించాలి. పోనీ అదీ యిష్టం లేకపోతే మూడవది ఓ కప్పు వైను త్రాగాలి” అంది. అంటూనే అదృశ్యం అయిపోయింది.

మనిషి ఆలోచనలో పడ్డాడు.

మొట్టమొదటిది నౌకరును చంపడం. నౌకరు వీరాస్వామి చాల నమ్మకమైన వాడు. స్వామి భక్తి కలవాడు. అల్లాంటి వాణ్ణి తను యజమానిగా వుండి చంపడం కృతఘ్నత అవుతుంది. పాపం కూడ కాబట్టి అది చెయ్యలేడు.

రెండవది భార్యను అవమానించడం. అదీ నల్గురి ఎదుట. ఛ, తాళిగట్టి, అగ్ని సాక్షిగా పెళ్ళాడి, తన జీవిత భాగస్వామిగా చేసుకున్నాడు. అదీ గాక లక్ష్మి అంటే చాల ప్రేమ ఆ మనిషికి. తన ప్రాణం అయినా తీసుకుంటాడు గాని అల్లాంటి భార్యను పదిమంది ఎదుటా అవమానించ డమే?....

చివరిది ఓ కప్పు వైను త్రాగడం.

సారా త్రాగడం తప్పే అయినా మొదటి రెండింటి కంటే మంచిదే. ఎవరికీ హాని చెయ్యా నక్కరలేదు. “ఫర్వా లేదు ఒక కప్పేకదా!” అనుకున్నాడు.

సరాసరి బార్ కెళ్ళి ఓ కప్పు వైనుకు ఆర్డరిచ్చాడు.

ఆ కప్పు వైను త్రాగుతూనే ఏమిటోగా అయినట్లనిపించింది.

“అల్లాగే వుంటుంది సార్! యింకో రెండు పెగ్గులు వేశారంటే అలవాటయి మామూలుగా అయిపోతుంది. మరేం కాదు” అన్నాడు అక్కడున్నతను.

తెమ్మన్నాడు మనిషి. తెచ్చాడు అతను.

తూలుతూ యింటికి వచ్చాడు మనిషి. అరమూతలు పడుతున్న కనుల్లో రంగు రంగుల ప్రపంచాన్ని చూస్తూ.

రెండు ప్రశ్నలు!

1. ఒక్కొక్కరికీ ఇద్దరు కూతుళ్ళున్న ముగ్గురు తల్లులు హోటలు కెళ్ళారు. అక్కడ అయిదు సీట్లు కాళీగా కన్పించాయి. ఏ సీటు లోనూ ఇద్దరు కూర్చోవలసిన అవసరం లేకుండానే సర్దుకొని కాఫీ రాగి చక్కాబోయారు! ఎలా?!

2. మద్రాసులో ఉన్న ఓ డాక్టరుగారికి హైదరాబాదులో ఓ తమ్ము డున్నాడు. ఆయనో లాయరు. అయితే ఈ లాయరుగారికి మద్రాసులోని ఏ డాక్టరూ అన్నయ్య అవడు! ఇదెలా సాధ్యం. జవాబు ఊహించలేని పాఠకులు 67 పేజీని సాయమడగండి.

తలుపు తెరిచిన లక్ష్మి భర్తను చూస్తూనే భయపడిపోయింది.

"ఏమిటండీ యిదీ?" అని.

భార్య అలా ప్రశ్నించడం మనిషికి నచ్చలేదు.

ఉగ్రుడయిపోయేడు.

"నా యిష్టం! నీవెవరు మధ్య అడగ టానికి?" అంటూ జుట్టు పుచ్చుకొని వీధి లోకి లాగి మరీ కొట్టాడు. ఇంటి చుట్టు ప్రక్కల వున్న నల్గురు పెద్దమనుషులు చుట్టూ చేరారు.

అంతలోనే నౌకరు వీరాస్వామి కూడ వచ్చాడు.

ఓ స్త్రీ—అందులో తన యజమాని భార్య—అలా నల్గురి ఎదుట అవమానించ బడుతుంటే చూడలేకపోయాడు.

హింసించేది ఎవరో కాదు. తన యజ మానే!

"బాబూ!" అంటూ అడ్డువెళ్లాడు.

వాళ్లిద్దర్నీ విడిపించడంలో వీరాయి చెయ్యి, లక్ష్మి కొంగుని తాకింది.

అంతే. మనిషి మరీ పిచ్చివాడై పోయాడు.

అమాంతం యింట్లోకెళ్లి ఓ కత్తితెచ్చి అక్కడే వీరాయిని పొడిచేశాడు.

పైనుండి యిదంతా చూస్తున్న భూతం తృప్తిగా నవ్వుకుంది.



బయట నుండి విన్పిస్తున్న వర్షం శబ్దం వింటూ సోఫాలో వెనక్కి వాలి పడుకుంది కృపాలిని.

చెయ్యి జారిన బంతి మెట్ల మీద ఎంత వేగంగా దొర్లుతూ మెట్లని దాటుతుందో, అంత కంటె వేగంగా కృప మనస్సు గతం జ్ఞాపకాల పొరలను దాటుతూ కృప కంట్రోలు తప్పి పోతోంది.

గత స్మృతుల సందర్భో జయరాజ్ పెద్దగా బూట్ల శబ్దం చేస్తూ వచ్చినా కృపలో చలనం కలగలేదు.

రెండు క్షణాలు వేచి చూశాడు జయరాజ్. కాని లాభం లేకపోయింది. టీపాయ్ మీద వీక్లీని తీసి, తిరిగి టేబిల్ మీదకి విసిరికొట్టాడు విసుగ్గా.

వులిక్కిపడి కళ్లు విప్పి అతన్ని చూస్తూనే లేచి నిలబడ్తూ,

"ఎంతసేపయింది మీరొచ్చి?" అడిగింది కృప.

తీక్షణంగా కృప కళ్ళల్లోకి చూసి "అయితే చాలా సేపట్నించి ధ్యాన నిమగ్నులై వున్నారన్న మాట కృపాలిని గారు....వ్యంగ్య భరితంగా వచ్చాయి మాటలు.

మౌనంగా వుండిపోయింది కళ్ళు వాల్చుకుని.

రెండు క్షణాలు చూసి "ఏం? సమాధానం యివ్వడం చేతకాదా? లేకపోతే నిర్లక్ష్యమా?" రెచ్చిపోతున్నట్లుగా గట్టిగా అడిగాడు.

తలెత్తి జయరాజ్ కళ్ళల్లోకి చూసి "చాలా సేపట్నుంచి ఆలోచిస్తున్నానని అనుకున్నారు. నేను కాదన్నా మీరు అనుకున్న దాన్ని మార్చుకుని నా మాట వినరు. చెప్పి ఏం లాభం?" చాలా కూల్‌గా, మెల్లిగా అంది కృప.

. "అందుకని సమాధానం యివ్వవన్న మాట. అడగడం బుద్ధి తక్కువ. నేనో ఫూల్‌గా కన్పిస్తున్నాను నీ కళ్ళకి...." నిండుకుండలా తొణక్కుండ నిలబడ్డ కృపని చూసి వుడికిపోతూ అన్నాడు.

"మీ రనుకున్నవన్నీ నే ననుకున్నానని అనుకుని నన్నిలా దోషిలా చూడ్డం తగదు జయరాజ్. మీరీ మధ్య కొత్తగ మారారు."

"అతి తెలివిగా మాట్లాడుతున్నావు. మాటల్లో పెట్టి విషయం మార్చడం గొప్ప కాదు" గిరుక్కున వెనక్కి తిరిగి పెద్దగా బూట్లశబ్దం చేస్తూ గదిలోకి వెళ్ళిపోయాడు.

"భగవాన్ యిదో కొత్త సమస్య ఎందుకు తెచ్చిపెట్టున్నావు?" బాధగా కళ్ళు మూసుకుంది కృప.

మరో పది నిమిషాల తర్వాత డ్రెస్ ఛేంజ్ చేసుకుని డైనింగ్ హాల్‌లోకి వెళ్లాడు. భోజనాలకి ఏర్పాటుచేస్తూకన్పించింది కృప.

మౌనంగా కుర్చీలాక్కుని కూర్చున్నాడు. కళ్ళు వాల్చుకుని ప్లేటు అతని ముందు వుంచింది.



ఆరోజు 'ఆలూ ఫ్రై'. అప్పుడప్పుడే నిశ్చలతకి వస్తున్న మనస్సులో తిరిగి అల్లకల్లోలం రేగింది.

వర్షం శబ్దం ఇంకా విన్పిస్తోంది.

రికార్డర్‌లోంచి మృదుమధురసంగీతం ఆ రోజుని ఆ సమయాన్ని కళ్ళకు కట్టింది,

* * *

"ఫాదర్, మదర్ లేకుండా చూసి నాకు మీల్స్ ఎరేంజ్ చేస్తున్నావన్నమాట" డైనింగ్ టేబుల్‌మీద మీల్స్‌కి ఎరేంజ్ చేస్తున్న కృపనిచూస్తూ అడిగాడు లక్ష్మన్.

"ఎందుకలా అబద్ధాలాడ్తారు? ఎన్నిసార్లు ఫాదర్‌తో మీరు మీల్స్ తీసుకోలేదు? అదికాదు విషయం, అందరూ వున్నప్పుడు మీరెంత తింటారో నాకు తెలియదు. ఇప్పుడు ఎవ్వరూ లేరు. నేను హాయిగా ఇప్పుడు మీరెంత తింటారో, ఎంత తినగలరో తెల్సుకోవచ్చు—" నవ్వుతూ అంది కృప. షవర్‌బాత్ చేసిన జుట్టు ఫ్రీగా వదిలేసి, డార్క్ చాక్‌లెట్ కలర్ చీర వేసుకుంది. ఆ వాతావరణంలో కృప రూపం ఎంతో ఆహ్లాదకరంగా చూడ ముచ్చటగ వుంది.

తదేకంగా చూస్తూ "ఎంత తింటానో తెలిస్తే ఏమిటి లాభం నీకు?"

"ఎందుకంటే, ఎనిమిది గంటలకి ఫ్లయిట్‌కి వెళ్లాలంటే పైలట్‌గారు ఏడున్నరకి లేస్తారు. పదిహేను నిమిషాల్లో అన్నీ పూర్తిచేసుకోవాలి. కొంతమంది తొందరగా ఎంత తింటారో, నిదానంగా అంతే తింటారు. మరికొంతమంది తినలేరు. మీ తత్వం తెల్సుకుని మన పెళ్ళయిన తర్వాత మిమ్మల్నెప్పుడు లేపి, ఎంత తినిపించాలో నిర్ణయించుకునేందుకు...." నవ్వుతూనే చెప్పింది కృప.

"ఎందుకీ శ్రద్ధ?"

"వివరించాలా? ఇప్పుడు కాదులెండి. నాకాకలేస్తుంది" అంటూ కుర్చీ లాక్కుని కూర్చుంది,

"ఫైన్, ఫైన్ ఆలూ ఫ్రై—" చెప్పలేదేం కృపా? ఆలూ ఫ్రై అని తెలిస్తే నువ్వు పిలవకపోయినా యివాళ మీల్సుకి ఉండిపోయేవాణ్ణి—"

"అంత ఇష్టమా?" సంతోషంగా అడిగింది.

"చాలా.... నీ పెదాలకంటే ఆలూ ఫ్రై ఎక్కువ తెల్సా?" వెక్కిరిస్తూ అన్నాడు లక్ష్మన్.

గారాంగా పెదాలు చుట్టేసింది కృప.

* * *

ముద్ద నోట్లో పెట్టుకుంటుంటే కళ్ళ నుండి నీళ్ళు జారి బుగ్గలమీద నుండి కారిపోసాగాయి.

"ఛీ.... ఛీ .... మనుషులన్నాక జ్ఞానం వుండాలి...." ప్లేట్లో చెయ్యి కడిగేసుకుని విసురుగా కుర్చీలాగి వెళ్ళిపోయాడు జయ రాజ్.

హృదయం కలుక్కుమంటుంటె లేచి వెళ్లింది కృప అతని వెనుక.

"ఇప్పుడేమయింది జయరాజ్....నా వల్ల పొరపాటు జరిగితే క్షమించి భోజ నానికి రండి ప్లీజ్" అభ్యర్ధనగా చేతులు పట్టుకుంది కృప.

చేతులు విసిరికొట్టి మరోవైపుకి తిరి గాడు. "ఎందుకిలా మాటిమాటికీ అలిగి నన్ను బాధపెట్తారు. మీకిది న్యాయం కాదు రాజ్" దీనంగా అంది.

"ఎలా అవుతుంది? కట్టుకున్నవాడి కష్టసుఖాలతో సంబంధం లేకుండా నీ ఆలో చనల్లో, నీ పర్సనల్ ఎఫైర్స్‌లో మునిగి పోవడం నీకు న్యాయం. ఎవణ్ణో ప్రేమిం చావని తెల్సి కూడ నీమీద ప్రేమచావక నిన్ను పెళ్లిచేసుకోవడం, కాస్త నా మొహం చూడమని అడగడం అన్యాయం కదూ?"

ఏరోజూ అంత యిదిగా మాట్లాడ్డం ఎరగని కృప అవాక్కయిపోయి "రాజ్" అంది అంతకంటె ఏం అనాలో తోచక.

"హు రాజ్....రాజ్ చచ్చినా దిక్కు లేదు" ఆవేశంతో నిండిపోతూ దూకు డుగ అన్నాడు.

ఆ మాటలు వినలేక చేతుల్లో మొహం వుంచుకుని బావురుమంది కృప. కొన్ని క్షణాలు గడిచిపోయాయి.

కృప భుజాల మీద చేతులు పడ్డాయి.

"కృ... పా" మృదువుగా వినిపిం చాయి జయరాజ్ మాటలు.

○ ఇద్దరు పిల్లలున్న ఓ అమెరికన్ యువతి భర్తకు విడాకులిచ్చి మరో సుందరాపుని పెళ్ళి చేసుకొంటోంది. వివాహ వేదికవద్ద అల్లరి చేస్తున్న తన పిల్లల్ని ఆ పెళ్ళి కూతురు ఇలా మందలించింది "ఇలా అల్లరి చేస్తే ఈసారి నా పెళ్ళికి మిమ్మల్ని తీసుకురాను జాగ్రత్త!"

కన్నీళ్ళతో తలెత్తి చూసింది. "నేను నిన్ను కోరింది ఏమిటి కృపా? కేవలం నాతో సరదాగా వుండమని, నాతో కలిసి నవ్వమని...అంతే కృపా నేను నిన్ను కోరింది. మరే పెద్దవరాలూ నిన్ను కోర లేదే! ఈ చిన్న కోరిక తీర్చలేవా? నువ్వు గతాన్ని మర్చిపోవడానికి ఏం చేసినా నేను అడ్డుకోలేదే? ముచ్చటగా వుండే బారెడు జడ భుజాలవరకు కట్ చేసుకున్నా, చీరలు కట్టుకోడం మానేసి జీన్స్, బెల్‌బాటమ్స్ వేసుకున్నా, ఆభరణాలు ధరించడం మానేసినా ఏం చేసినా నేను ఒక్క చిన్న ఎక్స్‌ప్లనేషన్ కోరలేదే? ఎందుకని? నువ్వేంచేసినా ఫర్వాలేదు. కాని నువ్వు గతాన్ని మర్చిపోయి నాతో జీవితం పంచు కోమని నా ప్రార్థన కృపా—అంతే."

కన్నీళ్ళతో అతని మొహంలోకి చూస్తుండిపోయింది.

*　　*　　*

రాత్రి పదకొండు దాటింది.

కృపా, డాక్టర్ అజయ్‌ల మధ్య రౌండ్స్ తిరిగిపోతున్నాయి.

కృప కళ్ళు ఎఱ్ఱపడిపోయాయి.

అప్పటివరకు సోఫాలో జారగిలపడి చెప్తున్న కృప కళ్ళు తెరచి అజయ్‌కేసి చూసింది.

తదేకంగా చూస్తూ కన్పించాడు అజయ్.

"అజయ్, అదే మొదటిసారి జయ రాజ్ నాతో అలా మాట్లాడ్డం. ఆ తర్వాత రెండుసార్లు ఇలాంటి సంఘటనలే, ఇలాంటి సంభాషణలే జరిగాయి. మొదట దూకుడుగా మాట్లాడిన తర్వాత ఎంతో మృదువుగా లాలించి 'గతాన్ని మర్చిపో కృపా' అని బోధిస్తుండేవారు. కాని ఆపని నాకసాధ్యం అయిపోయింది అజయ్. ఏ చిన్న పలుకు కాని, పని కాని నాకు లక్ష్మన్ మధ్య సంఘటనల్ని జ్ఞప్తికి తెచ్చి నా మనస్సు నా కంట్రోల్లో వుండేది కాదు. ఎంత తప్పిద్దామని ప్రయత్నించినా ఓటమి అంగీకరించవల్సి వచ్చేది" అంటూ నవ్వి "ఇప్పటికి అంగీకరించాల్సిందే అజయ్. అది నా బలహీనతే అనుకోండి, మరే దైనా అనుకోండి, నేమిట్ ఇన్ ఎనీవే" అంటూ తిరిగి కళ్ళుమూసుకుంది.

*　　*　　*


ఆరోజు ఆదివారం.

జయరాజ్ ఎక్కడో పనుండి వెళ్ళాడు.

ఆరోజు లక్ష్మన్ బర్త్‌డే ... ఎంత మనస్సుని కట్టుదిట్టంచేసినా అదుపు తప్పు తోంది.

"మీరే యివాళ ఈ లోకంలో వుంటే ఎంత గొప్పగా మీ బర్తుడే సెలబ్రేట్ చేసుకునేవారు లక్ష్మన్. మీ పత్నిగా మీ పక్కన నిలబడి తోటి ఆఫీసర్స్ మధ్యలో మీ ఆనందాన్ని నేను పంచుకునే భాగ్యం లేకపోయింది."

పైలెట్ డ్రెస్‌లో హుందాగా, నిర్ల



క్ష్యంగా నిలబడ్డ లక్ష్మన్ మూర్తిని చూస్తూ ఈలోకాన్నే విస్మరించింది కృప.

ఎంతసేపయిందో మరి, జయరాజ్ వచ్చి ఆమె వెనగ్గా నిలబడ్డాడు.

నిమిషాలు దొర్లిపోతున్నాయి.

కాని కృపలో చలనం లేదు.

దగ్గరగా వెళ్ళి వెనకనుండి కృప చేతి లోంచి ఫోటోను తీసుకున్నాడు జయరాజ్.

వులిక్కిపడి వెనుతిరిగి చూసింది.

అతన్ని చూస్తూనే తడబాటుగా "మీ ... మీ.... రెప్పుడు వచ్చారు" అడిగింది.

"చాలా సేపయింది" ఆమె కళ్ళల్లోకి చూస్తూ చెప్పాడు.

"ఓ" ఒణుకుతున్న కిందపెదవిని మునిపళ్ళకిందికి లాక్కుంది. కొంతసేపు వాళ్ళిద్దరి మధ్య ఎలాంటి మాటలు లేవు.

"ఇవాళ లక్ష్మన్ బర్త్ డేనా? డెత్ డేనా?" టేబుల్ మీద గులాబులు చూస్తూ అడిగాడు హఠాత్తుగా. గొంతులో తీక్షణతే ఎక్కువగా విన్పిస్తోంది.

ఆ మాటలకి, ఆ మాటలు పలికిన తీరుకి కృప గుండెలు విలవిల తన్నుకున్నాయి. ఏడ్పు వుప్పెనలా వచ్చింది.

"ఇంత కఠినంగా ఎలా మాట్లాడగలుగుతున్నారు రాజ్?" అడక్కుండా వుండలేకపోయింది.

"కఠినమా? నిజమేలే. నీ లక్ష్మన్ బర్త్ డేనా, డెత్ డేనా అని అడగటంకూడా నేరమైపోయింది. నేను బయటికి వెళుతున్నాను".

"భోజనం చేసి వెళ్ళండి" కళ్ళు తుడ్చుకుంటూ అంది.

"ఓ.... మీల్స్ ప్రిపేర్ చేశావా? చేసుండవనుకున్నాను. నువ్వెందుకు? నేను పెట్టుకుంటాలే" అంటూ ఫోటో

టేబిల్ మీద పెట్టేసి డైనింగ్ హాల్ వైపు నడిచాడు.

అతని వెనకే వెళ్ళింది. "నువ్వు తీసుకున్నావా మీల్స్"

"అయిపోయింది" కళ్లు నాల్చుకుని చెప్పింది.

క్షణం ఆమె మొహంలోకి చూసి "అయితే కంపెనీ సేక్ కొద్దిగా తీసుకో. కమాన్" అంటూ కుర్చీలాగాడు.

"లేదు లేమ. ఇప్పుడే తీసుకున్నాను. జస్ట్ ఎ హాఫనవర్ బాక్" తప్పించుకోవాలని చూస్తూ అంది.

"యిట్సాల్‌రైట్. చాల కొద్దిగ కంపెనీ సేక్ అంటున్నానుగా" బలవంతంగా ఆమె కూర్చునేలా చేశాడు.

భోజనాలయిన తర్వాత "పిక్చర్‌కెళ్దాం వస్తావా?" అని అడిగాడు.

"పిక్చరా?" తటపటాయిస్తూ అంది కృప.

"అయామ్ సారీ, నువ్వు రావుగా"

"అదేం?"

"ఏమనికాదు. ఇవాళ ఎలా వస్తావు? నీ మనస్సు బాగోలేదు కదా?"

"తెల్సి అడగడం, సారీ చెప్పడం అర్థం ఏమిటి?"కృప మౌనంగా అనుకుంది.

గదిలో కెళ్ళిపోయింది.

* * *

"అజయ్! ఆ రాత్రి పన్నెండు ఆ ప్రాతంలో మెలకువ వచ్చింది. పక్కన జయరాజ్ లేరు.

టేబుల్ దగ్గర ఏదో తిరగేస్తూ కన్పించారు. లేచి వెళ్ళాను.

నా డైరీ తిరగేస్తూ కన్పించారు. అంత అర్ధ రాత్రిపూట నా డైరీ తిరగెయ్యాల్సిన అవసరం ఏమిటి నాకర్థం కాలేదు. అదే సంగతి అడిగాను.

"నీ వుద్దేశం ఏమిటో తెలుసు కుందామని...."

"ఏ విషయంలో?" "నా పట్ల నీ ప్రవర్తన." తదేకంగా అతని కళ్ళల్లోకి చూస్తూ కొన్ని క్షణాలు మాట్లాడలేదు. తర్వాత, "దొరికిందా?". అదోలా నవ్వాడు జయరాజ్. "ఎలా దొరుకుతుంది? పేజీలన్నీ వాడిపోని సజీవమైన మధుర స్మృతులతో నిండి వున్నాయి. గతంలో నీకు, నీ లక్ష్మణ్‌కి జరిగిన ప్రతిక్షణం ఒక్కో పేజీకి సరిపోవడంలేదు. ఎన్ని కాగితాల్లోనైనా అవలీలగా నిండిపోయే నీ అనుభూతుల మధ్య నన్ను గూర్చిన అభిప్రాయం అటుంచి నా పేరు రాయడానికి స్థలం వుండదు. వెతుక్కునీ లాభం లేదు."

డైరీ మూసేసి డ్రాయర్లోకి తోసి నిలబడ్డాడు.

"థాంక్యూ జయరాజ్. మీ మీదనాకు చాలా గౌరవం...అభిమానం." కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరుగుతుండగా అన్నాను.

ఆ మాటలకి అదోలా నవ్వాడు. నా

రెండు ప్రశ్నలకు జవాబులు :

1. వెళ్ళింది ముగ్గురు తల్లులే గనుక రెండు కుర్చీలు మిగుల్తాయి కూడా మరి; కాదంటారా?

2. డాక్టర్‌గారి పేరు మిసెస్ పంకజం; ఒ. కే.

కళ్ళల్లోకి చూస్తూ "నా మీద నీ కుండా ల్సింది అవి కాదు కృపా. అనురాగం, ఆరాధన," ఒక్కొక్క అక్షరం ఒత్తి పలుకుతూ అన్నాడు.

బదులుగా ఏం చెప్పాలో స్ఫురించ లేదు. అప్పటికా గొడవ అంతటితో ముగి సింది.

రోజు రోజుకి పిచ్చెక్కినట్లుగ తయా రవసాగాడు. మనస్థిమితం కోల్పోయాడు. నిరాశక్తి, నిస్పృహతో కాలం గడుపు తున్నాడు.

చాలా రోజుల తర్వాతగాని అతనిలో మార్పుని గమనించ లేకపోయాను.

"మీరీ మధ్య అదోలా వుంటున్నారు." అన్నానొక రోజు.

"ఎలా?" భావరహితంగా నా కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు.

ఏం చెప్పాలో తోచలేదు నాకు.

రెండు క్షణాలు గడిచాయి. "అదోలా పరధ్యానగా." చివరికి ఎలాగో అన్నాను.

నవ్వాడు జయరాజ్. "తోడు లేని నాకు అదే తోడుగా మారింది కృపా."

* * *

చెప్పటం ఆపి దీర్ఘంగా నిశ్వసించింది కృప.

"నా ప్రవర్తన రెండు సంవత్సరాల జయరాజ్ ట్రయల్స్‌ని నిష్ప్రయోజనం చేసింది. యిక నేను మారనని తెల్సు కున్నారు. నన్ను చూస్తూ, నా మౌనాన్ని, ఆయనపట్ల నా నిర్లిప్తతని భరించలేక పోయారు.

* * *

"కృ....పా...." చదువు కుంటున్న కృప తలెత్తి చూసింది.

"ఊఁ...."

"ఎఫ్. ఆర్. సి. పి కి సీటు వచ్చింది యింకో నెలరోజుల్లో నేను యింగ్లండ్ వెళ్తున్నాను". తెల్లబోతూ చూసింది కృప.

"యింగ్లండా?"

"ఔను...."

ఏం అనాలో అర్థం కాలేదు. "అంటే మీ రొక్కరే వెళ్తారా?"

కృప కళ్ళల్లోకి చూశాడు జయరాజ్.

"ఎవర్ని తీసుకు వెళ్ళను?"

'నన్ను అందామనుకుంది కృప.'

"యిప్పుడు యింగ్లండ్ వెళ్ళి ఎఫ్. ఆర్. సి. పి చెయ్యవలసిన అవసరం ఏమిటి?" మాట్లాడలేదు.

ఛటుక్కున లేచి దగ్గరగా వెళ్ళింది కృప. "మాట్లాడరేం రాజ్...." దీనంగా చూసింది. అప్పటికీ మాట్లాడలేదు.

"మీరు మాట్లాడండి రాజ్....మీరు వెళ్ళిపోతే నేనేం కావాలి?"

"మీ నాన్నగారు కట్టించిన నర్సింగ్ హోమ్ వుంది. నువ్వు డాక్టర్‌వి. నర్సింగ్ హోమ్‌లో ప్రవేశించు. నీ వునికి అక్కడ మంచిని, అభివృద్ధికి తెస్తుంది."

నీళ్ళు నిండిన కళ్ళతో చూస్తూ "మళ్ళీ ఎప్పుడొస్తారు?"

"బహుశా ఈ జీవితంలో నీకు నేను ఎదురవ్వకపోవచ్చు, కృపా...."

"రాజ్...." బిత్తరపోతూ చూసింది.

"ఎందుకని?" ఎండిపోయిన గొంతుతో అడిగింది.

"నిన్ను నువ్వు అర్థంచేసుకోలేని పరిస్థితుల్లో నువ్వు నన్ను పెళ్ళి చేసుకున్నావు కృపా. నీ డీప్ లవ్‌ని అర్థం చేసుకోలేకపోయావు. అర్థం చేసుకుని వున్న పక్షంలో నన్ను పెళ్ళిచేసుకుని వుండేదానివి కాదు. ఫొర్గివ్ కృపా....లీవిట్. పాస్ట్ ఈజ్‌పాస్ట్. నువ్వు గతాన్ని మర్చిపోలేవు. గతంలో జీవిస్తూ ప్రస్తుతంలో తప్పుచేసిన మనిషివి మైహాట్సాఫ్ ఫర్ యువర్ గ్రేట్ లవ్ టు వర్డ్స్ లక్ష్మన్. అతను చాలా అదృష్ట వంతుడు. కాని ఒక విధంగా దురదృష్ట వంతుడు. కృపా, యిప్పటికైనా నువ్వు కాస్త నీ లోకంలోంచి యివతలకి వచ్చి పరిస్థితుల్ని అర్థం చేసుకుని, నిన్ను నువ్వు తెల్సుకుని ప్రవర్తించు."

ఆ మాటలు ఎంతో నెమ్మదిగా, స్పష్టంగా వచ్చాయి జయరాజ్ నోటి నుండి.

అవాక్కయిన కృప శిలా విగ్రహంలా నిలబడింది.

ఆ నెల రోజులు గడిచిపోయాయి.

జయరాజ్ వెళ్ళిపోయే రోజు ఆసన్నమయింది.

గుండెల్లో ఏదో బరువు దిగినట్లుగా వుంది కృపకి.

జయరాజ్ మొహంలో ఏ భావం కన్పించటం లేదు.

చాలా గంభీరంగా వున్నాడు.

ప్లేన్ టైమ్ దగ్గరపడుతున్న కొద్దీ కృప గుండెల్నెవరో కలిచివేసినట్లుగా మారిపోయింది.

ఆపుకోలేక వెక్కి, వెక్కి ఏడుస్తూ "నేనేదైనా తప్పుచేస్తే మన్నించండి రాజ్" అంది కృప.

భావరహితంగా నవ్వి వూరుకున్నాడు జయరాజ్.

ప్లేన్ దగ్గరికి కదిలివెళ్తూ "మై బెస్ట్ విషెస్ ఫర్ యు కృపా. మేగాడ్ బ్లెస్ యు....సీక్ ఎ బెటర్ వే ఫర్ యువర్ సెల్ఫ్" అంటూ దగ్గరగా తీసుకుని రెండు క్షణాలు ఆ కళ్ళల్లోకి చూస్తూ "కృపా.... ఈ చివరి సమయంలో నిన్నొకోరిక కోరు తున్నాను. తీర్చగలవా?" ఎంతో మార్ద వంగా, అదోలా అడుగుతున్న జయరాజ్ కళ్ళల్లోకి చూస్తుంటే కన్నీళ్ళాగలేదు.

బుగ్గలమీదుగా నీళ్ళు కారుతుంటే "తప్పకుండా రాజ్....ఏమిటి?"

"సంవత్సరంనుండి నిన్ను ముద్దు పెట్టుకోడం కూడ మర్చిపోయాను కృపా. చివరిసారిగా, నీ గుడ్ బై గా, ఒక్కసారి" అంటూ ఆపేసాడు.

ఆ మాటలకి కృప హృదయం ద్రవించి పోయింది.

"తప్పకుండా రాజ్....తప్పకుండా.... ఎన్నికావాలంటే అన్ని."

కళ్ళనీళ్ళు ధారాపాతంగా కారుతుంటే, బొంగురుపోయిన గొంతుతో అంది కృప.

ప్లేన్ కదిలి వెళ్ళిపోయింది కృప కళ్ళ ముందే.

అందరు వున్నారనే ధ్యాస కూడ లేకుండ వెక్కివెక్కి ఏడ్చేసింది ప్లేన్ కనుమరుగు అవగానే.

* * *

సోఫాలో వెనక్కి వాలి వున్న కృప కళ్ళనుండి రెండునీటిబొట్లు జారిపోయాయి. వింటున్న అజయ్ గాఢంగా నిశ్వసించాడు.

"నా మూర్ఖప్రవర్తనవల్ల, నా అనాలో చితపు ప్రవర్తన మూలంగా జయరా నిండు జీవితం నిస్సారమయింది. ఆయ నిన్ను చేసుకుంటాను కృపా అనగా ఎయిమ్‌లెస్‌గా తలూపి ఆయన జీవితాన్ని బలిగొన్న పాపిష్టిదాన్ని అజయ్"పశ్చాత్తా పంతో రగిలిపోతూ చెప్తున్న కృప వైపే తదేకంగా చూశాడు అజయ్.

కొద్దిసేపటికి తేరుకుంటూ "అజయ్.... మీపట్ల ఆకర్షితురాల్ని అయింది....' అంటూ ఆపి "కారణం వుంది అజయ్.

మీరు అంతా లక్ష్మన్‌లాగ కాకపోయిన మిమ్మల్ని చూడగానే నా లక్ష్మనే జ్ఞాపకం వస్తారు. మీరు మాట్లాడ్తుంటే నా లక్ష్మనే దిగి వచ్చినట్లుగా వుంటుంది. అందుకే మీతో మాట్లాడాలని వుంటుంది. నేనిలా దగ్గరగా వుంటుంటే మీలో మరో విధమైన ఆలోచనలు రేకెత్తుతాయని నేనూహించలేదు డాక్టర్. మీరు నర్సింగ్ హోమ్‌లో చేరిన మొదటిరోజు నాకా రాత్రంతా గతం కళ్ళకి కట్టినట్లుగా అయి నరకయాతన అనుభవించాను అజయ్. ఆ యాతన మీరు రూహించలేరు." బావురుమంది మరోసారి.

కొన్ని క్షణాలు గడిచాయి.

సోఫాలోంచి లేచాడు అజయ్, "మీరు జయరాజ్‌ని చాలా క్షోభపెట్టారు కృపా. మీరు లక్ష్మన్‌ని యిష్టపడ్తున్నారని ఆయన్నుండి మీ మనస్సుని త్రిప్పుకోలేక మధనపడ్తున్నారని తెల్సి మిమ్మల్ని చేపట్టి, మీ మనస్సుని, తనువుని యధాస్థితిలోకి తిప్పాలని చూశారు. చివరికి అన్ని ట్రయల్స్ ఫెయిల్ అయిపోయి మీమీద అనురాగం చంపుకోలేక మీ నిర్లక్ష్యాన్ని భరించలేక పిచ్చెక్కి ఫారిన్ వెళ్ళిపోయారే కాని మిమ్మల్నేవిధంగా కూడ మీదారులనుండి బాధాకరంగా మళ్లించాలని చూడని ఆయన ఔన్నత్యానికి ఎలా జోహార్లు అర్పించాలో తెలియటం లేదు కృపా."

"యు ఆర్ రైట్ అజయ్. యు ఆర్ రైట్" వేదనతో రగిలిపోతూ అంది.

రాత్రి పన్నెండు దాటింది.

అజయ్ మనస్సులో కృప కోసం తెచ్చిన డైమండ్ రింగ్ తళుక్కున మెరిసింది. వెంటనే జయరాజ్ రూపం అజయ్ నిర్ణయాన్ని చెరిపివేసింది.

మెల్లగా వెను తిరిగి వెళ్ళిపోయాడు అజయ్.

శోకదేవతలా సోఫాలో కూర్చుండిపోయింది డాక్టర్ కృపాలిని.

ఆ మర్నాడు అజయ్‌కి బదులు నర్సింగ్ హోమ్‌కి ఓ వుత్తరం వచ్చింది. అది రిజిగ్నేషన్ లెటర్.

దానిలో మరో కాగితం వుంది.

"డాక్టర్ కృపా..

నా రిజిగ్నేషన్ అంది వుంటుంది. ఎక్కడికి వెళ్తున్నానో నాకే తెలియదు. ఎప్పటికైనా తిరిగి హైద్రాబాద్ అంటూ వస్తే మీకోసం రాకమానను. దయచేసి గతాన్ని మర్చిపొమ్మని నా ప్రార్థన కృపా. గతంలో ఎన్నిరోజులు గడపగలరు? జీవితంలో ఎప్పుడో మీకు ఒక తోడు అవసరం. అన్నివేళలా, ఏ రోజునైనా, ఎన్ని సంవత్సరాలకైనా మీకోసం బాహువులు చాచి సిద్ధంగా వున్న మనిషి ఒకరు వున్నారని మర్చిపోకండి కృపా. ఆవ్యక్తి ఎవరో వూహించగలరా? నేను కాదు... జయరాజ్. ఆయన ఔన్నత్యం మీకెప్పుడూ ఒంటరితనాన్ని సంభవింపచేయదు. ఏదో రోజు ఆయన దగ్గర్నుంచి వుత్తరం వస్తుంది. వచ్చి తీర్తుంది. నాకా నమ్మకం వుంది. జయరాజ్ మీ పాస్ట్‌విక్టిమ్‌గా మారడం నేసహించలేను.

ఆరోజు మాత్రం మీరు లక్ష్మన్‌ని మర్చిపోవాలి.

ఆ శుభసమయం త్వరలో రావాలని, జయరాజ్‌గారి జీవితంలో నవోదయం కావాలని దైవాన్ని ప్రార్థిస్తూ.

డాక్టర్ అజయ్.

వస్తు విశేషములు

సుగుణ

ఉల్లి

ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయ దంటారు మనవాళ్ళు. కొంతమందికి ఉల్లి వాసనే గిట్టదు. కాని నీరుల్లిపాయలలో తెల్ల ఉల్లి, వెల్లుల్లి చాలా ఉపయోగకర మైనవి.

నీరుల్లిపాయలలో చిన్న పటికముక్క పెట్టి ఉడికించి నూరి పండ్లు తోమినదంత వ్యాధులన్నీ తగ్గును. నీరుల్లిగాని, వెల్లుల్లి గాని రసము తీసి మంచినూనె కలిపి వెచ్చ చేసి చెవిలో వేసిన చెవిపోటు తగ్గును.

నీరుల్లిపాయ రసము, యూకలిప్టస్ ఆయిల్ కలిపి తేలు కుట్టినచోట రాసిన **తేలు** విషము హరించును.

పాముకాటుకు, కుక్కకాటుకు ఉల్లి రసము 2, 3 తులములు త్రాగించి, నూరిన ముద్దను గుడ్డలో పెట్టి వాసన చూపించి, కొంత ఉల్లిపాయముద్దను కాటువేసినచోట కట్టిన విషము దిగును.

ఒక ఔన్సు ఉల్లిరసములో కొంచెము చక్కెర కలిపి నిత్యము ఉదయము వేళ తీసుకొనిన మూలవ్యాధి నెమ్మదించును.

తెల్లనీరుల్లిపాయలు ముక్కలు చేసి నేతిలో వేయించి పంచదారపాకము పట్టి తినిన వేడితగ్గును. పుష్టినిచ్చును.

వడకొట్టిన మనిషికి ఉల్లిరసము వంటికి పూసిన వడతీరును, వేసవికాలము ఎండలో ప్రయాణము చేయునపుడు ఒక పెద్ద ఉల్లి పాయ జేబులో ఉంచుకొనిన వడకొట్టదు.

ఉల్లిరసము లోపలకు పుచ్చుకొనిన మూత్రములో పుట్టెడు రాతిని కరిగించును.

చిన్నబిడ్డ నొప్పికి తెల్ల ఉల్లిపాయ చితకగొట్టి వాసన చూపించిన తగ్గును. పెద్దవారి మూర్ఛలకు కూడా ఉల్లిరసము ముక్కులో వేసిన తేరుకొందురు.

ఉల్లిపాయలు కుమ్ములో ఉడికించి కట్టిన గడ్డలు త్వరగా పగులును.

ఉల్లిరసములో మంచి తేనె కలిపి కండ్లకు పెట్టుకొనిన కండ్లకు తేజస్సు కలుగును.


అతివేడికి ఉల్లిపాయ ఉడికించి జీల కఱ్ఱ, కలకండ కలిపి టీస్పూన్ నేతితో తీసుకొనిన తగ్గును. ఇది పిల్లల పెరుగు దలకు కూడా సహాయపడును. ఉల్లి పాయలు తరచుగా తినుటవలన గుండె జబ్బు తగ్గే అవకాశమున్నది.

డిసెంట్రీకి ఉల్లిపాయను చిన్నముక్క లుగా చేసి 7, 8 సార్లు కడిగి పెరుగుతో కలిపి తినిన మంచిది.

పూర్వము ఉల్లిదండలను గుమ్మము లకు తోరణములుగా కట్టెడివారు. దీని వలన విషవాయువు, దోషములు హరిం చును. నీరుల్లిపాయల రసములో యాలుక గింజల చూర్ణము కలిపి త్రాగిన షుగర్ వ్యాధి తగ్గును.

ఉల్లికాడలను కూడా కూరలలో వేసి వండుదురు. ఇది కూడా ఆరోగ్యమునకు మంచిది.

*



"తలుపులు మూస్తున్నారా?"

తాళం వేయబోతూ ఆశ్చర్యంగా వెనుదిరిగి చూసేడు శ్రీకృష్ణ.


వసుంధర ఒక్కత్తే కనపళ్ళేదు ఆమె అందమయిన అరచేతులమధ్య ఓ స్టీలు పళ్ళెం. దాన్నిండా దసరా ప్రసాదం వగైరాలు.

కళ్ళెత్తి చూసేడు.

ఆవిడ పగడపు పెదవుల మీద లాస్యవిలాసం

"ఇవన్నీ నా కోసమేనా?"

ఈమాటు ఒక వీణ పలికింది



"లేకపోతే యిదేమన్నా మంగళారతి పళ్లెం అనుకున్నారా, కళ్ళకద్దుకోండి అని చెప్పేందుకు?" నవ్వుతూ వ్యంగ్యంగా ప్రశ్నించింది.

శ్రీకృష్ణ కళ్లు ఆమె అందమయిన కపోలాలమీద, బిగించిన అధరద్వయం మీద, ఆ ప్రశ్న వేసినపుడు కళ్ళల్లోంచి జారుతున్న కాంతులవైపు తిరిగేయి

తాళం చేత్తో పట్టుకుని, మళ్ళీ తలుపులు తీసాడు.

లోపలికి అడుగు వేసాడు.

వసుంధర-అక్కడే-గుమ్మందగ్గర!

ఆశ్చర్యంగా చూసి "ఏం? లోపలికి రాకూడదూ?" అన్నాడు.

"ఊహూఁ...."

"ఎందుకని?"

"అమ్మ త్వరగా వచ్చెయ్యమంది!"

"అమ్మలెప్పుడూ అంతే! మా అమ్మా చెప్పింది—ఆడపిల్లలకేసి చూడకు, మాట్లాడకు మని."

వసుంధర కళ్ళు మరింత విశాలం చేసి "నిజం?" అంది.

"నిజం-కావాలంటే ఒట్టు వేస్తాను."

"ఒద్దులెండి. నేను వెళ్ళాలి. ప్లీజ్! పళ్లెం అందుకోండి."

"అయితే వెళ్ళిరండి—" మళ్ళీ చెప్పుల్లో కాళ్ళు దూర్చాడు.

హతాశురాలైంది.

"పళ్ళెం అందుకోరా?" అభ్యర్థన.

"లోపలికి రారా?"

"మీ పట్టుదల వదలరా?"

"మరి మీ పట్టుదల?"

"హే భగవాన్ ఊఁ. గడప దాటాను. ఇకనైనా పళ్ళెం అందుకుంటారా?"

"హే భగవాన్! ఊఁ .ఒక్క-క్షణం అలా కుర్చీలో కూర్చుంటారా?"

"మళ్ళీ అదొకటా?"

"అదొక్కటే!"

"కూర్చున్నాను."

"థాంక్స్! యిప్పుడు చెప్పండి. నేను మీ కళ్ళకి ఎలా అవుపిస్తున్నాను?"

చిన్న బుచ్చుకుంది—

"ఇదిగో మీరలాంటి ప్రశ్నలు వేస్తే నేను వెళ్ళిపోతాను."

"అదుగో మీరలా ప్రతిచిన్నమాటకీ చిన్నబుచ్చుకుంటే మరెన్నడూ పలకరించను, పలకను ఇంతకీ నేను మీకు మనిషిలా కనపడుతున్నానా లేక రాక్షసుడిలా. "

"అబ్బబ్బ ఏమి మాటలండీ మరీనూ.. "

"అవసరమొచ్చింది, అందుకని."

"శ్రీకృష్ణుడు రాక్షసుడెలా అవుతాడండీ?" అంతలోనే చిలిపితనం.

"అవడు కద? హమ్మయ్య! అయితే ఫర్వాలేదు. మీ అమ్మకీ మాట చెప్పండి, మేడ మీదున్నాయన రాక్షసుడు కాదు మనిషే... ఆయన మనుషుల్ని తినడు. కాబట్టి, భయం లేదని. తెల్సిందా? ఇహఁ ఆ పళ్లెం యిలా యిచ్చి మీరు వెళ్ళండి. క్రింద మీ అమ్మ నిముషాలు, మీన మేషాలు లెక్కిస్తోందేమో!"

వసుంధర రెండు కళ్లూ తడి అయినాయి.

గమనించాడు శ్రీకృష్ణ.

"అరరే! ఆగండాగండి. ఆ రెండు కన్నీటి చుక్కలు జారిపడ్డాయంటే నేను మనయిపోతానంతే.. "

బాధని జయించిన నవ్వు.

"ఎంత దుర్మార్గులండీ. ఆ నవ్వునలా చెఱపట్టకపోతే, స్వేచ్ఛ నివ్వకూడదూ?"

"మీతో నేను మాట్లాడలేను బాబూ!"

"మాట్లాడకుండానే జయిస్తున్నారుగా?"

పళ్ళెం కుర్చీలో వదలి పారిపోయింది.

నవ్వుకున్నాడు శ్రీకృష్ణ.

* * *

"ఓహో ఉన్నారా? లేరనుకున్నాను!"

పేపర్లోంచి తల తిప్పి చూసేడు.

తెల్లచీర—మల్లెపూలు.

మనసులో ఏదో పాటమెదలి పెదవుల మీద "ఎవరికోసమూ?" అనే అక్షరాలు కదిలాయి, చిరునవ్వు నవ్వేడు.

"అదా మీ సమాధానం?" గడుసుగా అడిగింది.

"వసుంధరా! మీ అమ్మ ఏంచేస్తోంది?"

ఆమె మొహంలో మార్పు.

'అడగవలసింది కాదు' అనుకున్నాడు తీరా అడిగేసాక.

తల దించుకుని ఓ క్షణం మౌనం. తర్వాత "వెళ్ళొస్తాను" అని వెను దిరిగింది.

"ఆగు—"

భుజం మీదనుండే చూసింది.

ఆ పెద్ద కళ్ళలోని వెలుగు, చుబుకం లోని సొగసయిన ఒంపు, ముంగురుల్లోని నలుపు చూసి "కోపం వచ్చింది కదూ?" లాలనగా అన్నాడు.

"మా అమ్మ ఎదురు చూస్తుంటుంది!" మెట్లమీద నుండే గునగున నడిచి వెళ్ళిపోతుంటే-ఆ జడకేసీ, మల్లెపూల కేసీ కనుమరుగయ్యేవరకు చూసి, గోళ్ళు కొరుక్కున్నాడు శ్రీకృష్ణ.

ఆ మర్నాడు—

తలుపు తట్టిన శబ్దం విని అమాంతం లేచి కూర్చున్నాడు.

ఎదురుగా అద్దంలో తనని తను సరిదిద్దుకుని ఉషారుగా తలుపు తీసాడు

నీలవేణమ్మ-వసుంధర తల్లి!

నీరుగారి పోయేడు.

"బాబూ! ఆయన నిన్న క్యాంప్ వెళ్ళేరు. అమ్మడికి రాత్రి నుంచీ ఒకటే జ్వరం. అసలే ఊరంతా ఫ్లూ జ్వరాలు. ఇంట్లో ఒక్క పసివెధవ తప్ప ఎవ్వరూ

○ "మంచి ఆల్సేషియన్ కుక్క అమ్మకమునకు ఉన్నది. ధర సరసము ఆహారం విషయంలో ఇబ్బంది లేదు. ఏదైనా తింటుంది. చిన్న పిల్లలన్న చాలా ఇష్టము."

లేరు....'' అప్పటికే సగం మెట్లు దిగేశాడు శ్రీకృష్ణ.

నుదురు కాలిన పెనంలా ఉంది.

చెయ్యి తగలగానే కళ్లు తెరిచింది. ఎరుపు జీరలు, పల్చటి నీటి తెర.

"తియ్యకండి, చెయ్యి అలాగే ఉంచండి" జీరపోయిన గొంతుతో అర్థించింది.

"ఇంట్లో ఉడుకులాం ఉందాండీ?"

"ఉండాలి–చూసి చెబుతాను బాబూ" లోపలికి వెళ్లింది, నీలవేణమ్మ.

ఆ చేత్తోనే. ధర్మామీటరు కూడా తెచ్చింది.

—నూటనాలుగు డిగ్రీలు!

"ఎంత ఉంది?" నీరసంగా వసుంధర గొంతు.

తడబడ్డాడు. "నూట ...ఒకటి... "

"కాదు—నాకు తెలుసు. నాకు చాలా సార్లు నూటవొకటి వచ్చింది. ఇది యింకా ఎక్కువ." ఆమె పెదవులు అదురుతున్నాయి. ఎర్రటి మొహం మరింత ఎర్రగా ఉంది.

నుదుటి మీద రెండు మడతలు వేసి 'యుడికోలోన్'తో తడిపాడు గుడ్డని.

"మీరు నుదుటిమీద చెయ్యివేస్తేఎంతో బావుంది " కళ్లు మూసుకుంటూ అంది.

"నీలవేణమ్మగారూ! నేనలా బజారెళ్లి కావలసిన మందులు తెస్తాను. మీరువసుంధర ప్రక్కన కూర్చోండి... "

మెట్లవరకూ వచ్చి "బాబూ! భయం లేదు కదు? ఆయనకి టెలిగ్రాం యివ్వమంటావా?" ఆదుర్దాగా మొహంలోకి చూస్తూ అడిగింది.

శ్రీకృష్ణ మనసులోనే నవ్వుకున్నాడు. 'ఎంతయినా తల్లి తల్లే!'

"మరేమీ భయంలేదు. నా మిత్రుడొకాయన మంచి ఫిజీషియను. కేసు గురించి చెబుతాను. అవసరమంటే వెంట బెట్టుకొస్తాను."

ఆవిడ మనసులో శంక తొలిగి, మొహం తేటపడింది.

"వెళ్లిరా బాబూ! ఏదో చాదస్తంగా అడిగి బాధ పెట్టాను."

"అదేమీ లేదు.. "

రూమ్ తాళం వేసి వీధిలోకి నడిచాడు.

* * *

ఆ వెన్నెల–నిండు పున్నమి వెన్నెల.

వెన్నెల వెలుగుల వెంట నల్లని నీడలు. వాటిని చూస్తూ కూర్చున్నాడు శ్రీకృష్ణ. చేతిలో చిన్న ఆల్బమ్ ఉంది, టేబుల్‌మీద చిన్న అట్టపెట్టె ఉంది. దాన్నిండా ఎన్నో అనుభూతుల్ని జ్ఞప్తికి తెచ్చే ఉత్తరాలు.

ఆల్బమ్‌లో మొదటి పేజీలో రాధ ఫొటో ఉంది.

అట్టపెట్టెలో మొదటి నాలుగు ఉత్తరాలు కూడా రాధవే.

రాధ తర్వాత జ్యోతి ఫొటో, ఆమె ఉత్తరాలు.

తర్వాత—భవాని:

సరోజ

సుజాత ..

సత్యవతి

విసుగ్గా టేబుల్ మీద అల్బమ్ పడే సాడు శ్రీకృష్ణ,

కళ్లు మూసుకున్నాడు.

వసుంధర—పెద్ద కళ్లు, నల్లటిముంగురులు, మల్లెపూలు, తెల్ల చీర.

నవ్వుతోంది:

"ఏమిటంత బాధ పడుతున్నారు?"

ఉలిక్కి పడ్డాడు.

"అరే! యింత నిశ్శబ్దంగా ఎలా వొచ్చావ్?" ఆశ్చర్యంతో కొట్టుమిట్టాడేడు.

"నడిచి... "

"నను లాలింపగ నడిచి వచ్చితివా!" పక పక నవ్వేడు.

పెదవి విరచి "లేదు—ఊ రి కే నే వొచ్చాను...." నవ్వు దాచుకున్నట్లు తెల్సిపోతోంది.

అల్బమ్, అట్టపెట్టె, సొరుగులోకి నెట్టేసాడు.

"కూర్చోవటానికి అభ్యంతరం ఉందా?"

కుర్చీకి అందం, నిండుదనం వచ్చాయి.

"ఒంట్లో నీరసం తగ్గి కులాసాగా ఉందా?" తలస్నానం చేసిన గుర్తుగా పొడిగా ఉన్న జుట్టు చిరుగాలికి చలిస్తోంది.

"లేకపోతే పాతిక మెట్లెక్కి సునాయాసంగా రాగలనా?"

నవ్వేడు.

"నిజం! మీ ఆడవాళ్లు చాల చిత్రమైన వాళ్లు ..."

"ఎంతమందిని చూసారేం?"

షాక్ తిన్నాడు—

"వసుంధరా...."

"అ యా మ్ సారీ! అనాలోచనగా అన్నాను, ఏమీ అనుకోకండి ప్లీ జ్ . . ."

"ఇట్సాల్ రైట్!"

క్షణాలకు కూడ మౌనం తెలుసు.

ప్రకృతికి కూడ మూగబోవటం వచ్చు.

ఆమెలేచి అలా ఆరుబయటికి, డాబా మీద పరుచుకున్న వెన్నెల్లోకి నడిచింది.

కొంతదూరం నడిచి, ఆగి యిటు చూసింది.

శ్రీకృష్ణ యింకా కుర్చీకి అతుక్కునే ఉన్నాడు.

"వెన్నెల అంటే యిష్టం లేదా?"


లేచి అటు నడిచాడు.

పిట్టగోడ దగ్గరున్న కుర్చీల్లో కూర్చున్నాక, అంది.

"ఇంకా మీరు కోపంగానే ఉన్నారు. నాకు వెన్నెల వేడిగా ఉంది అందుకే...."

నవ్వేసాడు.

"మీ అమ్మగారు...." నోరు మెదపబోయి గుటకలు వేసేసాడు.



ఎందుకనో యిదో పెద్ద జాడ్యమై పోయింది.

నోరు జారటం—బాధ పడటం. ఆ వేళ వసుంధర అలా అనకపోతే, తన మనసులో యీ మాట యిలా ముద్రలా పడి ఉండేది కాదు.

పిట్టగోడ మీద చేతులువేసి, పైన చుబుకం ఆన్చి తదేకంగా దొడ్డికేసి చూస్తోంది వసుంధర. ఎత్తుగా ఎదిగిన చెట్లు. పాడు పడిన బావి. అంతే!

"ఏదైనా మాట్లాడు వసుంధరా!"

"ఏమి మాట్లాడను?"

"ఏదో ఒకటి... "

"ఏమి మాట్లాడినా వింటారా?"

"తప్పకుండా...."

"ఒక కథ చెబుతాను."

"వెరీగుడ్ ... "

"చాలా పాత కథ. మామూలుగా జరిగే కథ, ఇంకా ఎప్పటికీ జరిగే కథ!"

"చెప్పు వింటాను."

"ఒక అమ్మాయి—పేరు వసుమతి."

"నువ్వు కథ మొదలెట్టినప్పుడు అబ్బాయితోనే మొదలెట్టాలి. అప్పుడే అందం!"

"ఆల్‌రైట్! అబ్బాయి పేరు ఆనందరావు. అందంగానే ఉంటాడు, ఆకర్షణగా మాట్లాడతాడు. అతనికి మెడిసన్‌లో సీటు వొచ్చింది. అతని సీటు పక్కన వసుమతి సీటు!

ఇద్దరికీ పరిచయాలు కలిగేయి.

నాలుగో సంవత్సరం వొచ్చేసరికి ముదిరేయి.

అన్నట్లు .ఆనందరావు వసుమతి ఇంట్లోనే ఒక రూమ్‌లో ఉండేవాడు. అతని నడవడి, ప్రవర్తన వసుమతి ఇంట్లో వాళ్ళకి కూడ నచ్చాయి. వసుమతి అత

నితో చనువుగా ఉన్నా అపార్థాలు తీసుకో లేదు।

వాళ్ళు తీసుకోకపోయినా జరగవలసిన అనర్థాలు ఆగలేదు।

ఆనందరావు మెడిసన్ పూర్తి చేసాక వీడ్కోలు చెప్పి వెళ్లిపోయేడు.

ఒక వారం తర్వాత, దొడ్డిబావిలో వసుమతి శవం తేలింది ”

వెక్కి వెక్కి ఏడుస్తోంది వసుంధర.

శ్రీకృష్ణకి మతి చలించినట్లయింది. “ఏమిటిది వసుంధరా? ఎందుకిలా ఏడుస్తున్నావ్?” గాభరాగా అడిగేడు, మొహం పైకెత్తుతూ.

“వసుమతి మా అక్క, ఆ బావి అదే! అది చచ్చిపోయింది సరిగ్గా పున్నమి రోజున. .” వేలితో దొడ్లో పాడుబడ్డ బావి చూపింది.

* * *

ఉత్తరం పూర్తి చేసేడు.

ఒక మాటు మళ్లీ చదువుకున్నాడు.

“నేను ఆనందరావు లాంటి వాడిని కాను. ఆడపిల్లల్ని చూస్తే ఆకర్షణ.ముట్టుకుంటే ఆపద! ఈ సృష్టిలో యిలా ఎందుకు ఉందో నాకు తెలియదు. చాలా మంది ఆడపిల్లలు నా చుట్టూ తిరిగేరు. కానీ, ఆనందరావు చాలా ఆడపిల్లల చుట్టు తిరిగాడు.

చాలా మంది జీవితాలతో చెలగాటా లాడేడు.

ఆడుతున్నాడు కూడ.

కానీ—

నేను అలా చెయ్యలేక పోయేను.

అసమర్థత వల్ల కాదు. అయిష్టతవల్ల!


“లేకపోతే—ఎందరో ఆడపిల్లలు కాపురాలు చేసుకో గలిగిఉండేవాళ్లు కాదేమో!

మనిషీ మనిషీ మధ్య—మంచితనం, పరస్పర గౌరవం, నిజాయితీ, పాపభీతి లాంటివి ఉండితీరాలనే విశ్వాసం నాలో వేళ్లు పాతుకుని పటిష్ఠంగా లేకపోతే నేను ఆనందరావు కేమీ తీసిపోయేవాడిని కాను. ఏ మనిషయినా అంతే.

ఆశ్చర్య పోనంటే ఆనందరావునాకు పిన్నికొడుకు—అంటే, అన్న!

నువ్వు మీ అక్క వసుమతి జీవితం గురించి విచారిస్తుంటే నేను అలాంటి ఎందరో అబలల జీవితాలు నలిగి నాశనమై పోయినందుకు తల్లడిల్లు తున్నాను. మీ కుటుంబానికి ఆనందరావు వల్ల తీరని అపచారం జరిగింది నిజం. అందుకేమన్నా నిష్కృతి ఉంటే, నేను చేయగలిగిందల్లా నీ జీవితాన్ని నాతో ముడివేసుకుని, మీలోని గాయాన్ని మాన్పటమే. వసుమతి ఆత్మశాంతి కిదొక్కటే మార్గమని నాకు తోస్తున్నది.

—శ్రీకృష్ణ”



ఆల్బమ్, అట్టపెట్టె ఒకదాని మీద ఒకటి ఉంచి అగ్గిపుల్లతో వెలిగించాడు.

మంటలు—

కాలిపోతున్న మూగ కోరికలు, వేదనలు,ఎవరివో....ఎవరెవరివో .... నుసిగా రాలుతున్న రూప చిత్రాలు.

"వసుంధరా! నీ వాడిని నేను...." మంటలు ఆరిపోతూ ఆ మాటలు విన్నాయి.

* * *

'శ్రీకృష్ణ' కాళ్లు ఆగిపోయినాయి.

ఎదురుగా వరండాలో పడకుర్చీలో కూర్చుని ఉన్న కుష్ఠురోగిని చూసి తెల్లబోయేడు. 'ఎవరితను? నీలవేణమ్మ గారింట్లో ఇంత దర్జాగా కూర్చోవట మేమి టనుకుంటూ.

"చూడండి!వసుంధర ఇంట్లో ఉందా?" పశ్నించాడు.

ఉరిమి చూసేడు అతను.

శ్రీకృష్ణ కళవళ పడ్డాడు.

అతని ధోరణి చూస్తుంటే వేపకాయంత వెర్రికూడ ఉందేమో ననిపించింది.

అంతలో—

చేతిలో కాఫీ కప్పుతో వసుంధరే బయటికి వొచ్చింది.

'ఎక్కడ కాఫీ ఒలికిపోతుందో' అన్నంత పదిలంగా పట్టుకుని, దృష్టినంతా చేతిమీదనే కేంద్రీకరించి.

శ్రీకృష్ణని గమనించలేదు.

ఎలాంటి సంకోచము, అసహ్యము లేకుండా, అతనికి—ఆ కుష్ఠువాడికి అతి సమీపంగా వచ్చి, పైగా పెదవి మీద చిరునవ్వుతో, కాఫీ అందిస్తుంటే ... అలాగే నిలబడి చూసేడు శ్రీకృష్ణ.

అందుకుంటూ "ఎవరతను?" కర్కశంగా అన్నాడు శ్రీకృష్ణకేసి చూస్తూ.

ఉలిక్కిపడి యిటు చూసింది.

మందహాసం చేశాడు శ్రీకృష్ణ.

బెదురు, బెదురుగా ఇంట్లోకి వెళ్ళి పోయింది.

విజేతలా, వికటంగా నవ్వేడు ఆరోగి!

శ్రీకృష్ణ మెల్లిగా వెనుదిరిగేడు.

"ఎందుకిలా జరిగింది? ఎవరతను? ఏమిటతనికా యింట్లో ఉన్న అధికారం? పస్పెన్సుగా ఉందే!"

మెట్లెక్కుతున్నాడు.

వసుంధర మాటలు గుర్తుకువొచ్చాయి.

"పాతిక మెట్లెక్కి ...."

"ఈ మెట్లు పాతికా? తనెప్పుడూ లెక్కపెట్టనే లేదు.... ఒకటి, రెండు."

* * *

"ఇరవై అయిదు!" చివరి మెట్టు దిగి నవ్వుకున్నాడు.

'ఈ మధ్య యిదొక పాడు అలవాటై పోయింది!' అనుకున్నాడు.

అడుగు వేయబోతున్నవాడల్లా ఆగి పొయ్యాడు.

అప్పుడే అల్యూమినియమ్ బేసిన్‌లో గోధుమరవ్వ తెచ్చి ఎండలో ఆరబెడు తోంది వసుంధర.

సమీపానికి వెళ్లేడు.

బెదురుగా కళ్ళెత్తి చూసింది.

"వసుంధరా! ఎందుకిలా దూరంగా ఉంటున్నావ్. చెప్పు—నీ కిష్టంలేకపోతే నా ఉత్తరాన్ని నా మొహానికేసి కొట్టక పోయావా? సమాధానం యిచ్చే కనీస మర్యాదకూడ మర్చిపోయేవా?" ప్రతి అక్ష రంలోనూ బాధ-గుండెలు తొలిచేసే బాధ.

లేచి, ఆదరా, బాదరా వెళ్ళబోయింది.

చెయ్యిపట్టుకుని నిలిపేడు.

వణికిపోతోంది.

కళ్ళనిండా నీళ్ళు.

"నన్ను క్షమించి వెళ్ళనీయండి!"

"లేదు వసుంధరా! కారణం చెప్పి వెళ్ళు. నన్ని యిల్లువిడిచి వెళ్ళి పొమ్మని కూడా చెప్పి వెళ్ళు."

"ప్లీజ్! నన్ను బాధించకండి."

"నేను.... నిన్ను .... బాధిస్తున్నానా వసుంధరా?" చెయ్యి వదిలేసాడు.

మెడలో సన్నటిగొలుసు పట్టుకుని "ఈ గొలుసు ...ఈ గొలుసు...." ఆవే శంతో మాటలు రాక తడబడుతోంది. బుగ్గలమీద ధారలు కట్టిన కన్నీళ్లు.

"చెప్పు ...ఏమిటి? ఆ గొలుసులో ఏముంది?" ఆత్రంగా అడిగేడు.

"ఈ గొలుసు చివర రెండు పులి గోళ్ళున్నాయి. అవి నా గుండెల్ని చీలు స్తుంటాయి.... అందుకే."


"వసుంధరా!" అయోమయంగా, అర్థం కానట్లు చూసేడు.

మరుక్షణంలో గొలుసు పైకి వొచ్చింది.

దాని చివర రెండు పులిగోళ్ళకి బదులు మంగళ సూత్రాలు!

సరిగ్గా—వసుంధర వెనక వున్న కిటికీలోంచి అనుమానంగా, ఆగ్రహంగా, సాధికారంగా చూస్తున్నాడు కుష్ఠురోగి....

అతని కలల్ని భగ్నంచేసిన కుష్ఠురోగి!



గణేష్ పాత్రో

16

(గతసంచిక తరువాయి)

రోజుకొక ఉత్తరం వంతున రాస్తూనే ఉంది సరోజిని. ఒక్క ఉత్తరానికీ జవాబు లేదు మోహన్ నుండి. జవాబు రాస్తే తప్పా? తాను అంత అసహ్యమై పోయిందా? తన రోగం తనని అంత దూరం చేసిందా బావకి.

అత్తయ్య చెప్పిందంతా నిజం.

ఇంకా తాను బావకోసం ఎదురుతెన్నులు చూడడం అనవసరం. అతను మరి రాడు. తనకు కాడు. తనకిప్పుడు ఒకటే శరణ్యం వల్ల కాడు!

చావడానికే నిశ్చయించుకుంది సరోజిని సులువుగా సుఖంగా కిరసనాయిలు పోసుకుని నిప్పంటించుకోవడానికి నిశ్చయించుకుంది. గానీ ఇలాంటి ప్రమాదాన్ని ఇంటిల్లపాదీ ఊహిస్తూనే వున్నారు జరగనిస్తారా? వెయ్యికళ్ళతో సరోజినిని వెన్నంటుతూ చావడానికి కూడా స్వతంత్రం లేకుండా చేశారు.

అమ్మ మగవాడిలాగ గదమాయించింది, కన్నీళ్ళు గుండెలలో అదుముకొని.

నాన్న ఆడదానిలాగ ఏడ్చాడు, మగ

సీరియల్

తనాన్ని మమకారంలో వదులుకొని.

స్నేహితురాళ్ళు, తెలిసినవాళ్ళు, కృష్ణ మోహన్‌నే తిట్టారు. దుయ్యబట్టారు. ఇలాంటి పని చెయ్యకూడదన్నారు. ఇంత దగాచేసిన వాడికోసం ఏడవడం వెఱ్రితనం అన్నారు. ఏడవద్దు అన్నారు, పెళ్ళి చేసుకోమన్నారు. సుఖంగా పెళ్లి చేసుకొని తను సుఖపడితే, చూసి కృష్ణమోహన్ చూడలేక కుళ్లిపోవాలన్నారు. కోటికోట్ల గొంతుకలతో కృష్ణమోహన్‌ని శపించారు స్నేహితురాళ్ళందరూ.

ఒక తెలివైన శకుంతల సరోజిని చెవిలో సుతారంగా కువకువలుపోయింది. "చూడు, అతను నీకు లేడు. అంటే నీ భాషలో, నీ ఆవేశంలో—నువ్వే లేవు! కదా? లేని నీకు పెళ్లి జరుపుకుంటామంటు న్నారు పెద్ద వాళ్ళు. కానీయ్! జరుపుకోనీ! నీకేం? నువ్వు లేవుగదా? ఇలా జరగ నిచ్చి మా అందరి మనసులకు తృప్తి కలిగించు, నీదేంపోయింది? నీది కాని ఒక జడ పదార్థంతో పనిపడింది నీ వాళ్ళకు. వాడుకోనీవోయ్! ఆ తరువాత చేవగల వాడైతే నీ మొగుడే నీకు ప్రాణం పోసు కొని దక్కించుకుంటాడు. దక్కించుకున్న తరువాత ఎలాగా నువ్వు అతని సొత్తువే! ఆ విషయం నువ్వూ కాదనవు. ఎంచేత నంటే, నీలో కృష్ణమోహన్ కొల్లగొట్టిన జీవాన్ని, ఈ క్రొత్తమనిషి నీకు ప్రసా దిస్తాడు. నిన్ను బ్రతకనిస్తాడు."

చాలా తెలివైన తర్కం. ఆ తర్కాన్ని కాదన గలిగినంత తెలివైంది కాదు సరో జిని. తనకి బావలేడు. అంటే తనేలేదు. అంతే! ఇంక తనతో ఏం జరుపుకుంటేనేం ఇది బావుంది పెళ్ళి చేసుకోడానికి సరోజిని మరేం అభ్యంతరం చెప్పలేదు.

పెళ్ళి ప్రయత్నాలు చక చకా సాగి పోయాయి.

కామాక్షి ఆర్థిక సహాయంతో ఏదీ తడుముకోవలసిన అవుసరం లేకుండా, అన్ని ఏర్పాట్లు పెద్ద పెట్టున జరిగి పోయాయి. ముహూర్తం దగ్గిర పడింది. బంధువులతో ఇల్లు బిలబిల లాడసాగింది.

"అయితే బావా. పెళ్లినాటికి కూడా మోహన్ రాడంటావా?" ఉండబట్టలేక రాజశేఖరాన్ని సీతాపతి అడిగాడు.

"రాకుండా వుండడుగాని, రాకపోతే మంచిది కాదంటావా?" తను కూడా ప్రశ్నేవేశాడు రాజశేఖరం. ఎవరి ప్రశ్నకూ తడుముకోని జవాబు ఇద్దరిదగ్గిరా లేదు. గనక ఎవరి పనులలో వాళ్లు మళ్ళా పడి పోయారు.

కృష్ణమోహన్ కోసం భగీరథ ప్రయ త్నం చేశాడు శ్యామలావు. గాని ఆచూకీ దొరకలేదు. తన పెళ్ళి ముహూర్తం వెనక్కి నెట్టాలన్నాడు తండ్రితో. రంగా రావు శివాలెత్తిపోయాడు. 'అన్నిటికీ పేచీ లేనా? అవతల పెళ్ళి ఏర్పాటులు వాళ్లొక ప్రక్క చేసేసుకొంటుంటే, శుభలేఖలు కూడా వేయించేసుకొంటే ఇప్పుడీ మడత

జరిగిన కథ:

శ్యామలరావు, కృష్ణమోహన్ స్నేహితులు. మానసికంగా బాధపడే అమ్మాయిని మాత్రమే పెళ్ళిచేసుకోవాలని శ్యామలరావు ఆశయం. కృష్ణమోహన్ ప్రేమించిన సరోజకు ఫిట్స్ జబ్బు ఉండడంతో వారి పెళ్ళికి అతని తల్లి ఒప్పుకోదు. శ్యామలరావుకు చౌదరాణి విచిత్రంగా పరిచయమయింది. ఆత్మహత్యకు సిద్ధపడిన చౌదరాణిని ఆ ప్రయత్నంనుంచి విరమించేలా చేశాడు. చిన్న వయసులోనే విధవైన తన చెల్లెల్ని చేసుకోమన్న స్నేహితుడు సాహూ కోరికను నిరాకరిస్తాడు శ్యామలరావు. ఫిట్సు జబ్బు ఉన్న సరోజను చేసుకో నిశ్చయించుకుంటాడు.

కృష్ణమోహన్‌ను తన రాజకీయ చదరంగంలో ఒక పావుగా ఉపయోగించుకున్నాడు అతని బాబాయి విశ్వనాధం. విశ్వనాథం తన ప్రత్యర్థితో లాలూచీఅవుతాడు.ఈ విషయం చెప్పి ఇరువర్గాల విద్యార్థుల మధ్య పెరిగిన వైషమ్యాలు రూపుమాపడానికి బయలుదేరతారు మోహన్, గఫూర్‌లు. శ్యామలరావు సరోజను చేసుకొంటున్నానని రాసిన ఉత్తరం చూసి నిశ్చేష్టుడయ్యాడు మోహన్. మోహన్, గఫూర్‌లను పోలీసులు అరెస్టుచేశారు.

పేచీలేంటి? అట్టే విసిగిస్తే అసలు పెళ్ళి సంబంధమే రద్దుచేసేస్తా'నంటూ రంకెలు వేశాడు. శ్యామలరావుకు కూడా తండ్రిని విసిగించడం బావులేదనిపించి మరేం మాట్లాడలేకపోయాడు. ఉత్తరాలుమాత్రం లెక్కలేనన్ని వ్రాశాడు. ఒక్కదానికీ జవాబు రాకపోతే ఆశ్చర్యపోయి మరి ప్రయత్నించటం మానుకున్నాడు.

అతని ఆశ్చర్యానికిగాని,

సరోజిని ఆక్రోశానికిగాని—

జవాబు చెప్పగలిగింది ఒక్క కామాక్షి మాత్రమే! ఆ కిటుకు ఆవిడదగ్గిరుంది. మోహన్ కొచ్చిన ప్రతి వుత్తరం తన చేతిలో పడాలని ఆదేశించింది పోస్టమేన్‌ని! ఇక్కడికి రాసినా, ఎక్కడికి రాసినా తనే అందుకొనేట్టు ఏర్పాటు చేసుకొంది. పోతే సరోజిని మోహన్‌కి రాసిన వుత్తరాలన్నీ అందకుండా పోయే ఏర్పాటు కూడా చేసింది. ఎడ్రసు తప్పు చెప్పింది గాని ఎంత పాపం చేస్తుంది తను!

తనని భగవంతుడు క్షమిస్తాడా?

భగవంతుడు దాకా ఎందుకు, రేపు అసలు విషయం తెలిసిపోతే ఈ పిల్లలు క్షమిస్తారా? తనేం జవాబు చెప్పుకొంటుంది? ఎలా తన తప్పు కప్పుకుంటుంది?

కడుపు తీపితో చేస్తున్న పాపం! అది పాపం కాదేమో! తన కొడుక్కి చూస్తూ చూస్తూ విషం పెట్టుకోలేదు. తిండిలేక

ఆకలితో మాడితే చూస్తుందిగాని, విషం కలిపిన అన్నంమాత్రం తిననియ్యదు.

పెళ్ళినాడు విశ్వనాథం ఒక్కడే బండి దిగాడు.

"మోహన్ ఏడీ?" అని ఆత్రంగా మళ్లీదినడిగింది కామాక్షి.

"సమ్మెల్లో చిక్కుకొని జైలుకెళ్లాడు" అని చల్లగా చెప్పాడు విశ్వనాథం.

"జైలుకా? ఏం సమ్మెలు?" రాజశేఖరం అడిగాడు.

"ఏం వుంది ఎలక్షన్ల పేరుతో వెనక మారుగా సమ్మెలు కూడా చేసుకొన్నారు పిల్లకాయలు! వీడేమో కాలేజీ అలవాటు గదా మరి, వాళ్ళలో కలుస్తాననిసర్దాపడ్డాడు. 'ఒద్దురా నాయనా, కొంపలు అంటుకుంటాయ్. మీవాళ్ళకి నేను జవాబు చెప్పుకోలేనని' నెత్తీ నోరూ బాదుకుంటే అసలు వింటేనా? ఏవేవో తగలెయ్యడాలూ, పగలేయడాలూ చేయించాడు. కలక్టరు జైల్లో తోయించేశాడు. చివరికి బెయిలుమీద కూడా విడిపించడానికి వీల్లేదన్నారు. జుల్మానా కడతానని చెప్పి బయలుదేరాను. అబ్బో, కలెక్టరుగారి ఆదేశం కదా? ఊర్లో అల్లర్లు కాస్త సద్దుమణిగేదాకా మీవాడు జైల్లోనే వుండడం మంచిదని చెప్పి పంపేశారు నన్ను. మీకు రాయడం ఎందుకులే, రేపో మాపో విడుదలై పోతాడని – నేను రాయలేదు."

కమ్మటి కథ అల్లి విశ్వనాథం చెప్పాడు.

"అవి మాకు తెలియాలి కదా అన్నా! నాకు నువ్వు వెంటనే ఎందుకు రాయలేదూ?"అని చిందులుతొక్కాడు లాయరు శేఖరం.

చిన్న చిరునవ్వు నవ్వాడు పాలిటీషియన్ విశ్వనాథం!!

పుస్తె కడుతూండగా సరోజినికి ఫిట్సు రాలేదు.

కట్నం కానుకల దగ్గిర పేచీలేవీ రాలేదు.

బ్రాహ్మలకి సంతర్పణ దగ్గిర కూడా లోటు పాటులు రాలేదు.

పెళ్ళికి సాహూ రానేలేదు.

గానీ, మాంగల్యధారణ సుముహూర్తాన తిరపతమ్మకి ఒక తుమ్ము మాత్రం వచ్చింది. తలెత్తి తిరపతమ్మని చూడాలనిపించింది సరోజనికి. గానీ కోరగా ఆవిడ తనవైపు చూసినట్టు అనిపించి కోరికను గుండెలోనే దాచుకుంది.


అలా జరిగిపోయింది. సరోజనీ, శ్యామలరావుల వివాహం!

పెళ్ళిలో జరగవలసిన అన్ని వేడుకలతో, విశేషాలతో, దివ్యంగా జరిగింది పెళ్ళి.

సీతాపతికి, కాంతమ్మకి గుండెల్లో బరువు దిగిపోయింది.

కామాక్షి కూడా పెద్ద నిట్టూర్పు విడిచింది.

రంగారావు భార్యని తలచుకుంటే



బావుండు ననుకున్నాడు.

రాజశేఖరానికి మాత్రం, అసందర్భంగా చెదరంగం మీదకి ధ్యాసపోయింది.

17

నల్లటి పాలరాతి సమాధిపైన పచ్చటి బంతిపూల గుత్తులు పేర్చి, పవిత్రంగా, ప్రశాంతంగా, చల్లగా బాపూజీ చిరునవ్వులాగ మెరిసిపోతూన్న రాజఘాట్ లో— సరోజని తన్మయత్వంతో "బావా!" అని పిలవబోయి పక్కనున్న శ్యామలరావుని చూసి నాలిక్కరుచుకుంది.

కుతుబ్ మీనార్ ఆవరణలో — తురుష్కులు సగం చెరిచిన హిందూ శిల్ప విన్నాణంలో ఇప్పటికీ ఎప్పటికీ చెరగని, చెక్కుచెదరని ఇనప్పస్తంభం— వెనకనుండి కావులించుకుని తన అదృష్టం పరీక్షించుకుంది. రెండు చేతుల వేళ్లూ కలిసిపోయాయి! ఆనందాతిరేకంతో "బావా!" అనేసింది సరోజని, ఎదురుగా తమాషా చూస్తున్న భర్తతో.

కొసవరకూ కుతుబ్ మీనార్ అధిరోహించడానికి ప్రభుత్వం అనుమతించ లేదట. భూమిమీద బ్రతుకు బెదరించినప్పుడు ఆకాశానికెగిరిపోయే కోరికతో అసమర్థులెందరో ఆ చివరి అంచుదాకా వెళ్ళి, దూకి ఆత్మహత్యలు చేసుకున్నారట. ఇప్పుడు అనుమతిస్తున్న మూడవ అంతస్థులో సరోజని నిలబడింది. ఎదురుగా ఇంతకు నాలుగింతలు సమకట్టి, పూర్తికాకుండా వుండిపోయిన కట్టడం, పూర్తిగవక అయితే ఎంతపొడవుండేదో ఊహించిన సరోజని– ఊహకే కళ్లుతిరిగిపోయి 'అమ్మో, బావా' అని శ్యామలరావు భుజం పట్టుకోబోయి, అలాగే నిభాయించుకుంది! అప్పుడు సరోజని కర్ధ్రవయింది. ఎందుకు కుతుబ్ మీనార్ చివరి

కెక్కకూడదని ప్రభుత్వం కట్టడిచేసిందో. అవును. ఆ అవకాశమే ఇంకా వుంటే, ఇప్పటికిప్పుడు తానాకొనకెళ్లి దూకేసుం డేది. ఎదురుగా తన బావ ఉండవలసిన చోట శ్యామలరావున్నందుకు.

బిర్లామందిర్. పాలరాతి లక్ష్మీనారా యణుల పాలవెన్నెల నవ్వుల వానల్లో తడిసిపోయి, తనిసిపోతూ, మందిరసుంద రతకు మనసారా పులకించిపోతూ, పాల రాతి రథం చూసి పరవశించిపోతూ, దేవ దేవుని సమక్షాన గానవినోదాది సేవలకు కరగిపోతూ, కుడ్యాలపై నుండి సేసలు కురిపించే దేవతల చిత్రాలు చూసి ఆగి పోతూ, ఆ దేవాలయ శోభకు మెరుగులు దిద్దటానికి బౌద్ధమతస్థులు బహూకరించిన మద్దెలను చూడగానే- ఆ మద్దెల పరి మాణం చూడగానే సరోజకి గుండెలే ఆగి పోయాయి. "ఇదిగో, ఇటు చూడు బావా' అని పిలిచింది, ఎటోచూస్తున్న శ్యామల రావుని.

అబ్జర్వేటరీ తనకేమీ అర్థంకాకపో యినా, గేటు బయట పాములవాడు చూపించి డబ్బులు వసూలు చేస్తూన్న రెండు తలల పాము మాత్రం సరోజని నెక్కువ ఆకర్షించింది.

సరళంగా, మృదువుగా, గంభీరంగా, అతి సాధారణంగా వున్న జుమ్మా మసీ దులో, ఎత్తున తేనెపట్లు వేలాడటంఇబ్బం దిగా తోచింది సరోజనికి. ఎందుకీ దేవళం ఇలా నిర్లక్ష్యం చెయబడిందో శ్యామల్రా వును అడగాలని అనిపించింది. గానీ అతని నేమని పిలవాలో తోచక ఆ ప్రయత్నం విరమించుకుంది. మసీదు మధ్యనున్న కొలనొడ్డున పాలరాతి ఫలకం మీద కూర్చుని. ఏది కలో ఏది నిజమో వేర్పరిచే వెర్రి ప్రయత్నం చెయ్య బోయింది.

ఒకప్పుడు అత్తరు పరిమళాల నడుమ నవరత్న ఖచితమైన నెమలి సింహాసనంపై ఆసీనుడై పాదుషా వినోదాలు జరుపుకునే చోటు-మరొకప్పుడు, ఒక దీపమే అద్దాల ముక్కల మీద పరావర్తనం చెంది, కోటి దీపాల కాంతులు కుమ్మరించే శయనా గారంలో ముద్దులరాణితో ప్రభువు సుద్దులు చెప్పుకునే చోటు, ఇంకొకప్పుడు రారాజు మంత్రి సామంతులతో సమావేశమై పాలి తులకు న్యాయ భిక్ష నిడే దర్బారు— ఎప్పుడూ రవి యస్తమించని సామ్రాజ్య మేలిన బ్రిటిష్ చక్రవర్తి ఈ ఢిల్లీ పౌరు లకు తొలి దర్శన మిప్పించిన గవాక్షం—

వింతలతో, వింత కథలతో, వింత కథల గొంతు దాటక విలవిల లాడే శిలలతో ఎర్రకోట దిగ్భ్రాంతి గొలుపుతూంది.

గాని అక్కడ కూడా సరోజిని స్మృతి పథంలో కృష్ణమోహనే వున్నాడు. శ్యామల రావు కేవలం సరసన మాత్రమే వున్నాడు.

దంపతుల వినోదయాత్ర ఎంత సుఖ ప్రదంగానో, ఎంత శోభాయ మానంగానో

జరగవలసింది. శ్యామలరావు యాత్ర మాత్రం చాలా ముక్తసరిగా, అంటీ అంట నట్టుగా జరుగుతోంది.

ఢిల్లీ నగరమంతా చూశాడు, చూపించాడు భార్యకి. అద్భుతమైన, చరిత్రాత్మక మైన ఆ మహానగరంలో తనివిదీరా పదిహేను రోజులు గడిపాడు. ఇంక చలికాలం ప్రవేశించబోతోంది. తట్టుకోవడం కష్టం. తాను చూడవలసిన తాజమహలు ఒకటి మిగిలిపోయింది. వెన్నెల రాత్రుళ్లు గడిచి పోకముందే ఆగ్రా బయలుదేరాడు, శ్యామలరావు.

కొత్త దనంవల్ల సరోజని ముభావంగా వుంటుందని సరిపెట్టు కుంటున్నాడు శ్యామలరావు.

ఆగ్రాలో దిగారు.

వెన్నెలకే తాజమహలు పన్నెలు దిద్దుతున్న వేళ ప్రియంగా భార్యని చేరదీయ బోయినప్పుడు—భోరుమని విలపించింది సరోజిని. కడుపు కరువుదీరా ఏడ్చింది. శ్యామల్రావు వూరడించబోయి, చేతగాక తాజమహల్‌ని తిట్టాడు.

సరోజని కూడా తాజమహల్ని తిట్టింది. బావని పెళ్ళి చేసుకుని, బావతో ఈ తాజ మహాలుకి రావాలని, వెన్నెలలో గడపాలని, ఎప్పటి నుండో కోరుకుంటూంది సరోజని! ఇప్పుడు నిలువెత్తు తాజమహలు సమక్షాన ఇంకెవరో తన భుజం మీద చేతులు వెయ్యడాన్కి సహించలేక, అసహాయంగా తాజమహల్నే తిట్టింది.

18

కృష్ణమోహన్ జైలునుండి విడుదలయ్యాడు.

ఆవురావురంటూ ఇంటి కొచ్చి అమ్మ మీద యుద్ధం ప్రకటించాడు.

"ఎందుకిలా జరిపించావు? నేనేమైపోవాలి? నా కోసం, నా కోసమంటున్నావు గానీ నేను మీకు మాత్రం దక్కుతానని సరోజని లేకపోతే? నాన్నగారు ఎలా అంగీకరించారు? ఈ విషం నాకు నువ్వు ఏ చేతుల్తో పెట్టగలిగావు? ఇప్పుడు నా ఎదురుగా ఏ ముఖంతో నిలబడ గలుగుతున్నావు?" ఆవేశంతో వెర్రివాడై పోయి ఆక్రోశించాడు.

కామాక్షి చాలా నెమ్మదిగా సమాధాన మిచ్చింది. కొడుకు జైలుకెళ్ళి చిక్కిపోయి నందుకూ కొండంత విలపించింది గానీ, జైలు నెపాన తాను మోహను కివ్వవలసిన సమాధానాలు స్థిరపరచుకొనే వ్యవధి దొరికి నందుకూ కొండంత సంబర పడింది కూడా.

"నీకు పాలన్నం పంచదార కలిపి వెన్నెట్లో చల్లగాలిలో తిప్పుతూ గోరు ముద్దలు తినిపించిన చేతులతోనే ఈ విషం గూడా పెడుతున్నాను! గానీ ఇది విషం కాదు. మందు. నీ జీవితమంతా ఆరోగ్యంగా కాపాడే భయంకరమైన మందు."

"ఆరోగ్యం, ఆరోగ్యమని పదిమార్లు

ఎంట్రీఫీజు లేదు - మీరు బహుమతిని గెలుపొందగలరు.

మొదటి బహుమతి : ఒక స్కూటరు వెస్పా లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్. 2 వ బహుమతి; ఒక టేప్ రికార్డరు లేక ఆటోమేటిక్ కెమెరా లేక రేడియోగ్రాం. 3 వ బహుమతి : (100) టోషిబా జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్లు, ధర రు. 275-00 4 వ బహుమతి : (10) టోషిబా జూనియర్ జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర 250-00

మీరు చేయవలసినది ?

9 (తొమ్మిది) నుంచి 24 (ఇరువదినాలుగు) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా 66 (అరువదిఆరు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు ఎంట్రీఫీజు లేదు. ఇది ఒక పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ : 2-7-73. ఫలితం తేదీ : 7-7-73

సహాయము కొరకు 4 నుంచి 19 వరకు అంకెలతో 46 మొత్తముగల నమూనా.

15	5	18	8
6	10	17	13
16	12	7	11
9	19	4	14

పోటీకి నిబంధనలు : (1) సాదా కాగితము ఉపయోగించాలి. (2) సవరణలు, దిద్దులు, కటింగులుకల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైన షరతు (4) ఎంట్రీల యొక్క సక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్ తో పరిపోల్చి ఖచ్చితముగా చూడబడును. నగదుగా బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి (1) అఫిషియల్ సొల్యూషన్ తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (1) పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి: (100) మా అఫిషియల్ సొల్యూషన్ తో ఏ వరుసతోనైనా, సంఖ్యలోనైనా, సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) నాల్గవ బహుమతి. డ్రాలో ప్రమోటరుకు సంతృప్తినిచ్చిన పది (10) ఎంట్రెంట్స్ కు ఇవ్వబడును. (9) గెలుపొందిన వారికి సదరు బహుమతులు పొందుటకు పోస్టేజీ, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించవలయును. (10) 3వ మరియు 4వ బహుమతి గెలుపొందినవారుకూడా పైన తెల్పిన ఖర్చులతోకూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు, షరతులకు లోబడి వుండాలి. (11) ఫలితములు పొందుటకు 45 పైసలు పోస్టలు స్టాంపులు పంపాలి. (12) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (13) అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయాలి. (14) కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము మీవద్ద ఉంచుకోండి. ఆఖరు తేదీని మార్చుకొనే హక్కు ప్రమోటర్లకు గలదు.

CONTROLLER CONTEST :

FOREIGN AGENCIES (6)

JYOTI P. O. Box No. 1456. DELHI—6. JUNE '73

బిడ్డ పిల్లి బతుకుతుంది వెల్లడిని ముందు ఆ శాసిస్తే, ముందు మీరు బతకడానికి వీల్లేదు మీఇరుకుగుండెల్లో పేరుకు పోయిన జబ్బు తరతరాల్నికలుషితంచేస్తుంది.కష్టాలపాలు చేస్తుంది. రెండు నాలుకలతో మాటాడి, రెండు ముఖాలతో, రెండు మనస్సులతో జీవించడం చాలా దుర్భరమైన జబ్బు లక్షణమమ్మా! ఏం, నువ్వు వారానికొక మారు కీళ్ళ నొప్పులని మంచమెక్కుతావు అది జబ్బు కాదూ? ఏడాది కిందట నేను టైఫాయిడు పడి ఛస్తానా, బతుకుతానా అనుకున్నారే మీరు? అది జబ్బు కాదా? నీ మాటకి తాళం వేస్తూ ఇంతపెద్ద అన్యాయం జరిగినా నిమ్మకి నీరెత్తినట్టు ఊరుకున్నారే నాన్న. మరి నాన్నది జబ్బు కాదూ? మనందరం జబ్బు మనుషులం కామా? గానీ మనం మాత్రం సుఖపడ టానికి టిక్కెట్లు దొరికేశాయి. సరోజని ఒక్కదానికే మన మధ్య చోటులేకుండా పోయింది" తల్లిని మాటాడనియ్యడం లేదు మోహన్.

"సరోజనికేం నాయనా? సరోజని తప్పక సుఖపడుతుందిరా. మనకంటే చాలాబల్లు ఎుంచబాయి దాని ముఖంగాయి. పోతే ఆ భర్త కావాలని సరోజనిని కోరి కోరి చేసుకున్నాడు. ఒక ఆడది అన్యా యమై పోవడం చూడలేక ఆదరించాలనే మంచి మనసుతో చేసుకున్నాడు. దాని సుఖానికేం?"

"ఔనమ్మా! అదంతా నాకు తెలుసు. ఆ కుర్రాడు నా స్నేహితుడే. ఏరి కోరి మంచి చెయ్యడం కోసం కష్టాలు వెతు క్కొచ్చాడు మనూరు. గానీ ఎంత అవ కాశమున్నా మనం దూరంగా పారిపోయి చ్చేశాం! మంచి పని పట్ల మనమెంత పిరికివాళ్ళమో అర్థమయిందా?"

"శ్యామలరావు నీ గురించి చాలా వాకబుచేశాడు."

"చేశాడా, ఏం చెప్పావు?" ఆత్రంగా అడిగాడు.

"అప్పటికే నువ్వు జైలుకెళ్ళినట్టు మీ చిన్నాన్న చెప్పాడు. ఆ సంగతి అత నితో చెప్పలేకపోయాను. ఎక్కడికెళ్ళి పోయావో నాకే తెలియదని అబద్ధ మాడాను."

○ భజగోవిందం భార్య తాయారుకు సాయంత్రం 5 గం॥లకు ఫోన్ చేశాడు.

"హలోవ్! కొత్త సినిమాకు రెండు టిక్కెట్లు బుక్ చేశాను."

"ఎంత మంచివారండీ! నేనిప్పుడే తయారవటం మొదలుపెడతాను."

"గుడ్! అయితే సినిమా వేళ కందుకోగలమన్నమాట—అహ ఏం లేదూ టిక్కెట్లు రేపు మాట్నీకిలే."

"అబద్ధమాడావా? ఇంకా ఎంతమంది తో ఎన్ని అబద్ధాలాడావు? ఎంతసేపు దాగుతాయని ఆడావు? మరికొన్నిరోజుల్లో ఇంత మంచి మా అమ్మ- చాలా కుత్సితురాలిగా, స్వార్ధపరురాలిగా, బలహీనురాలిగా మాకందరికీ కనిపించి, చెడ్డది అనిపించుకునే అబద్ధాలన్నీ ఎందుకోసం ఆడావమ్మా? ఒక పెళ్ళి జరపడానికి నూరు అబద్ధాలు ఆడొొచ్చునన్నారు, గానీ నాపెళ్లి చెరపడానికి నువ్వు నూట నూరు అబద్ధాలు చెప్పావు. ఈ అబద్ధాలన్నీ అబద్ధాలని ఇప్పుడే నేను చాటిచెప్తాను. ఊరుకోను, ఊరుకోలేను."

"ఐతే నేను నీకు చేసిన మంచే నా మీద ఎదురు తిరుగుతుంది, నీ కోసం నీ మంచి అమ్మ- నీతివిడిచి ప్రవర్తించిందని- నీకు శత్రువై పోయిందేంరా? సరే! తియ్యి! నా పరువు తియ్యి! నన్ను పది మంది మధ్యా చెడ్డదాన్నని నిరూపించి చెంపలు వాయించు జుట్టుపట్టి ఇంటి నుండి బైటికీడువు. ఊరందరిచేతా నా ముఖంమీద ఉమ్మి వేయించు. గానీ మోహన్, ఎన్నడయినా చేయించు, సరోజనిని నీకిచ్చి పెళ్లిమాత్రం చేయించలేవు మీ అమ్మచేత! నా కొడుకు జబ్బు మనిషితో వేగలేక బాధపడటం నేను చూడలేనురా. ఎంత అవమానం జరిపించగలవో, అంతా జరిపించు! గానీ నువ్వు కష్టపడడం జరగరాదు" అమ్మ కన్నీళ్ళమయమయిన కళ్ళతో తన సుఖంకోసమని తన మంచికోసమని భ్రమపడి తప్పుచేసి తన ఎదుట దోషిలాగా నిలబడితే, ఆ దృశ్యాన్ని మోహన్ భరించలేకపోయాడు. అమ్మ కన్నీరు కార్చడానికి తాను కారణం కావడం చాలా క్రూరమనీ, అపచారమనీ అనిపించింది మోహన్‌కి. గానీ అమ్మదెంత క్రూరం? అమ్మ చేసిందెంత పెద్ద అపచారం?

తల్లికేం జవాబియ్యలేక అక్కడ్నుండి లేచివెళ్లాడు మోహన్. ఇప్పుడు తనేం చెయ్యగలడు? ఎలా బ్రతగ్గలడు? శ్యామలరావుకి తమ విషయం తెలియదు. తెలిస్తే సరోజనిని చేసుకోడు. సరోజని తనకే కాదు, మరెవరికి మనసిచ్చినట్టు తెలిసినా- శ్యామలరావు ఆ పాపం పోసుకోడు.

ఆలోచనలతో యాంత్రికంగా నడిచి వెళ్తూన్న మోహన్, ఆగి గుమ్మం తలుపు తట్టబోయి- తాను వచ్చింది సీతాపతిగారి ఇల్లని గమనించాడు. తలుపు తట్టే ప్రయత్నం విరమించుకుని నిల్చున్నాడు. ఇప్పుడు తాను లోపలికెళ్ళి అత్తయ్యను పలకరించాలా? సరోజనో? లేదు! ఎక్కడికెళ్లింది? అత్తారింటికి! అత్తవారెవరు? ఐతే తనెవరు? మరి తానెందుకు ఇంత దూరం కాళ్ళీడ్చుకొొచ్చినట్టు?

వెనక్కి- మళ్లబోతున్నవాడిని, చెయ్యి పట్టుకుని ఆపాడు అప్పుడే బడినుండి పరుగెత్తుకొస్తూన్న బాజ్జీ.

"బావా! వచ్చేశావా! అక్క పెళ్లయి పోయింది!"

మరెందుకు నువొచ్చావన్నట్టు అడుగుతున్నాడు వీడు.

"రా! లోపలికి రా! అమ్మా! మోహన్ బావొచ్చాడు తలుపు తియ్యి, తలుపు తియ్యి!" దబదబా తలుపులు బాదాడు బాబ్జి. మోహన్ తప్పించుకోలేక పోయాడు.

కాంతమ్మ తలుపుతీసింది. మోహన్ని చూడగానే ఆశ్చర్యపోయింది. "ఎప్పుడొచ్చావు మోహన్?" అంది లోపలికి దారితీస్తూ.

"సరోజిని పెళ్లయిపోయిన వెంటనే!" అంతకంటే సరైన జవాబుకోసం ప్రయత్నించి, మౌనం వహించాడు. లోపలికి నడిచాడు.

"మావయ్య ఆఫీసుకెళ్లారా?"

"ఆఁ.. లేదు శెలవుపెట్టారు. కొంచెం సామాన్లు కొనాలని బజారుకెళ్లారు."

సామాను కొనడం కోసం సెలవు పెట్టారా? విచిత్రంగా వుంది.

"సరోజినితోనే సారెసామాను పంపడానికి వ్యవధి చిక్కలేదు. మేము కొని పట్టుకెళ్ళాలని, రేపు మంగళవారం బయల్దేరుతున్నాం."

ఇంకా సరోజిని పెళ్లికబుర్లే.

ఇంకా సరోజిని పెళ్ళి వాతావరణమే!!

"ఉండు. కాఫీ కలిపి తీసుకొస్తాను" అంతకంటే అనువైన మిష కాంతమ్మకి దొరకలేదు. మోహన్ వ్యధిత హృదయాన్నుండి కళ్ళగుండా దూసుకొస్తూన్న బాణాల్లాంటిచూపులు తప్పించుకునేందుకు.

అలా వెళ్ళిన కాంతమ్మవేపు తదేకంగా చూశాడు. పాపం తల్లి! ఆవిడకి ఎంత బాధగావుందో! తానిక్కడికి రావడమే పొరపాటు. గాయాన్ని జ్ఞాపకం చెయ్యడమౌతుంది.

"పెళ్ళికి రాలేదేం బావా?" బాబ్జి అన్నాడు, "కొత్త బావ చాలా మంచివాడు, నీలాగే వుంటాడు. నాచేత మతాబాలు ఎన్ని కాల్పించాడో తెలుసా? అబ్బో, చాలా మంచివాడులే! కాదు! కాదు, మంచివారు. అక్కచెప్పింది."

"ఏం చెప్పింది?"

"మంచివారని."

"మంచివారని చెప్పిందా?"

"ఛ ఛ కాదు బావా! మన బావతో అన్నట్టు వచ్చాడు, తెచ్చాడు అన కూడదు– వచ్చారు, తెచ్చారు అని గౌర వంగా మాటాడాలి అని అక్క చెప్పింది నాకు."

"అక్కే చెప్పిందా?"

"అవును. అక్కే చెప్పింది. ఎందు కంటే మరి అతను మన బావ కాడుగదా" అని 'మనబావ' భుజంమీద వేలాడుతూ చెప్పాడు బాబ్జి.

"అతను మనబావ కాడనికూడా అక్క చెప్పిందా?"

"ఆఁ. చెప్పింది."

జవాబు విన్నతరువాత కృష్ణమోహన్‌కి భయంవేసింది! ఏమిటి తన స్వార్థం? పెళ్లయి అత్తారింటికెళ్లిన ఒక ఆడపడుచు తన గూర్చి ఏమను కుందో, ఏమందో అన్న ఆరాటమా? తప్పుగదూ? 'తప్పే' అనుకుంటూనే బాబ్జిని ప్రశ్న వేశాడు.

"అక్క అత్తారింటికెళ్ళినప్పుడు ఎలా గుంది?"

"ఇలా!" పెళ్ళికొడుకు తురులాగా కూచుని చూపించాడు బాబ్జి.

"అది కాదు. సరదాగా వుందా?"

"ఓ. వుంది. నాకు పది రూపాయ లిచ్చింది. అమ్మ చేతికిచ్చాను దాచమని. గానీ దాచదు బావా! ఇంటికింద ఖర్చు పెట్టేస్తుంది. చూడు, నువ్వు మొన్నటి మారు నా పుట్టినరోజుకి విశాఖపట్నం నుండి పదిరూపాయలు పంపించావు గదా? అది కూడా అమ్మకే ఇచ్చాను. అదీ ఖర్చు పెట్టేసింది అబ్బో, ఇలా ఎన్నిమార్లో."

"అది సరేలేరా, అక్క సరదాగా వుందా వెళ్ళినప్పుడు? అందరితో నవ్వుతూ మాట్లాడిందా?"

"ఓ యస్! చాలా సరదాగా మాటా డింది. నాతో నైతే మరీను ." ఇంకేదో పురాణం చెప్పబోతున్నాడు బాబ్జి.కాంతమ్మ కాఫీ టిఫిను పట్టుకుని రావడంతో తల్లి నే సాక్ష్యానికి పిల్చాడు, "ఏ వమ్మా అక్క సరదాగానే వెళ్ళింది గదే కొత్త బావ గారింటికి? నవ్వుతూ వెళ్లింది. నాన్నచేత నేను దెబ్బలు తినకుండా బుద్ధిగా చదువు కోవాలని చెప్పి బుగ్గమీద ముద్దు కూడా పెట్టింది. కదూ?"

ఆ ప్రస్తావన ఎలా వచ్చిందో వూహిం చిన కాంతమ్మ మరేం జవాబియ్యలేదు. టిఫిన్ ప్లేటు మోహన్ చేతికిచ్చింది.

"సరోజిని పెళ్లి లడ్డూలా అత్తయ్యా?"

"ఔను." ముభావంగా జవాబు చెప్పింది.

గోడల మీద రంగురంగుల రంగ వల్లులు.

చిరిగిపోయి, బాబ్జీ ఆటకి పనికి వస్తూన్న రంగు కాయితాల బుట్టలు,

ఒక మూల చుట్ట చుట్టిన పెళ్లి చాప.

పచ్చదనం వసివాడని కొబ్బరాకుల పెళ్లి పందిరి.

"పెళ్లి బాగా జరిగిందా?" పెళ్లికి రాలేకపోయిన చుట్టంలాగా ప్రశ్నించాడు మోహన్.

కాంతమ్మకి జవాబేం తోచలేదు. ప్రతి ప్రశ్న వెనక, ప్రతిచూపు వెనక, సుళ్ళు తిరిగే మోహన్ మనసు ప్రస్ఫుటంగా కనిపిస్తోంది ఆమెకు. ఎందుకలా ప్రశ్నలు వేసి, జవాబులు విని తన్ను తాను హింసించుకుంటున్నాడో కూడా తెలుసు.

"ఏవత్తయ్యా మాటాడవేం? కట్నాల గూర్చి పేచీలేవైనా,"

"లేదు మోహన్! చాలా సవ్యంగా జరిగింది పెళ్లి. అమ్మ, నాన్న మాకు చాలా సాయం చేశారు."

సాయం చేశారా?

తమకి తామే సాయం చేసుకున్నారు. తమ దౌష్ట్యానికి డబ్బుతో మద్దతు చేకూర్చుకున్నారు.

"సరే. నే వెళ్తానత్తయ్యా! ఒక మారు చూసి పోదామనొచ్చాను. మావయ్యతో కూడా చెప్పు, నే నొచ్చి వెళ్లానని!..." యాంత్రికంగా మాటల్ని ఉచ్చరిస్తున్నాడు మనసు బరువుగా పాతాళానికి క్రుంగిపోతోంది.

"ఒక నిమిషం, కూచో మోహన్!" లోపలికెళ్లింది కాంతమ్మ వెళ్ళబోతున్న మోహన్ ఆగినిలుచున్నాడు.

ఒక నిమిషంలోనే కాంతమ్మ చేతిలో పెద్ద పేకెట్టు పట్టుకుని తిరిగొచ్చింది. మోహన్ చేతికిచ్చింది.

"సరోజని నీ కిమ్మంది"

"ఏవిటిది?" తనలో తనే అనుకుంటూ పేకెట్టు విప్పాడు. బంగారు గాజులు, పాలరాతి తాజమహల్ మోడలు, మారుతీరావు రాసిన తెలుగు నవల. రాళ్ళ వుంగరం, విశాఖ పట్నంలో తానుకొన్న టాయ్‌లెట్ బాక్స్, మొన్న మొన్న తాను సరోజినికి ప్రజెంటు చేసిన పట్టుచీర - మోహన్ దిగ్భ్రాంతుడయ్యాడు. ఏవిటిది? ఎందుకిలా చేసింది? తాను చిన్నప్పటినుండి సరోజనికి అనేక సందర్భాలలో కానుకలుగా ఇచ్చిన వీటినన్నింటిని—ఇప్పుడు తన ముఖాన కొడుతోంది సరోజిని ఒక్కసారి తనకి చూపమనడిగితే చూపేదికాదే? అపురూపంగా దాచుకునేది?

ఒక్కొక్కటే తీసి చూస్తున్న మోహన్‌కి, అట్టడుగున "బావకి" అన్న ముత్యాల్లాంటి అక్షరాలతో కాగితం కనిపించింది. ఆత్రంగా కాగితాన్ని చదివాడు.

"ప్రియంగా బహూకరించిన వస్తువుల్ని వెనక్కి ఇచ్చేస్తున్నానని బాధపడకు. ఇంతకంటే ప్రియమైన నీ మనసు నువ్వు వెనక్కి తీసుకున్నావు. ఇదేపాటి గానీ నువ్వేం లాక్కున్న నీ మనసును నువ్వేలా వాడుకున్నా—నేను నీకు తిరిగిస్తున్న వీటిని మాత్రం వాడుకునే స్వేచ్ఛ నీకు లేదు. ఇవి నావి! నా యిష్టం వచ్చినప్పుడు నేను తిరిగొచ్చి నా వస్తువుల్ని నా వశం చేసుకుంటాను, అంతవరకూ నీ వద్ద దాచమని మాత్రమే కోరుకుంటున్నాను. ఇవి నాకు చాలా పవిత్రమైన జ్ఞాపికాలు. చాలా తియ్యటి బహుమానాలు ప్రతిదాని వెనక చక్కిలిగింతలు గొలిపే శృంగార కథలున్నాయి. నీకు జ్ఞాపకం లేకపోయినా, నాకున్నాయి! ఆ కథల్ని—గౌరవంగా మరొకరింటికి కోడలికం వెళుతూ మోసుకు పోవడం పాపమని జడిచి, నీ దగ్గర విడుస్తున్నాను.

సరోజిని"

(సశేషం)



చలి గాలికి నరాలు జివ్వుమంటున్నయ్. ఉదయం ఆరున్నర కావొస్తున్నా, మంచుతెర పడలేదు. పదిగజాల దూరాన వున్న వాళ్ళు కూడా స్పష్టంగా అగుపించడం లేదంటే, ఆశ్చర్యం కాదు.

కిల్లీకొట్టుముందు నుంచొని, సిగరెట్ వెలిగిస్తున్నాడు నారాయణ. స్టేషన్ ప్లాట్ ఫాంమీద ప్రయాణీకుల హడావిడి స్పష్టంగా వినిపిస్తోంది. మద్రాసుపోయే మెయిల్ వచ్చేవేళయింది. రోడ్డుకేసి దీక్షగా చూస్తున్నాడు నారాయణ. దూరంలో రిక్షా వస్తున్నదీ, లేనిదీ అగుపించడంలేదు. కాలం దొర్లిపోతూ వుంటే, అతనిలో విసుగు చోటుచేసుకుంటోంది. అతని మెదడులో యెన్నో ఆలోచనలు... ఇంతకీ రా

ద

వస్తుందా? వస్తానని మాటిచ్చి, తనని దద్దమ్మని చేసిందేమో? మంచిగా తనని మోసగించిందేమో! ... ఈ సందేహాలు అతనిలో మెదిలేసరికి ఒక్కసారిగా అతని వొళ్లు వేడెక్కింది. సిగరెట్ దమ్ము గట్టిగా ఓసారి లాగి, తీక్షణంగా రోడ్డుకేసి చూశాడు. ఏదో రిక్షా దగ్గరపడుతుండటం చూసి, ఆశతో, ఆసక్తితో రెండడుగులు ముందుకేశాడు. ఆ రిక్షాలో బొర్రమీసాలాయన అగుపించేసరికి నీరుగారిపోయి, నీరసంగా ఓ నిట్టూర్పు వదిలాడు నారాయణ.

అగ్ని మీద ఆజ్యం పోసినట్టయ్యింది నారాయణకి. అయినా, అంతకోపాన్నీ బాహ్యంగా వ్యక్తం చేసుకోవడం యిష్టం లేకపోయింది.

"మా స్నేహితుడికోసం యెదురు చూస్తున్నానోయ్....అతడు రానిదే నేను వెళ్ళలేను." మనసులో వుప్పెనలా పొంగే కోపాన్ని దిగమ్రింగుకోడానికి ప్రయత్నిస్తూ, ముక్తసరిగ అన్నాడు.

మద్రాసు మెయిలు, కూతకూస్తూ కదిలింది.

నారాయణ, కసిగా వెళ్ళిపోతున్న రైలు

ముద్దంశెట్టి హనుమంతరావు

మద్రాసు మెయిలు 'బఁయ్'మని కూత కూసుకుంటూ రానేవచ్చింది. ఇప్పుడేం చెయ్యడమో నారాయణకి పాలుపోవడం లేదు. తన ఆశలన్నీ నిరాశలైనందుకు, తను మోసపోయినందుకు అతనిలో నిప్పురవ్వలు ప్రజ్వరిల్లినై. కోపాన్ని అరికట్టుకోలేక, మరేం చెయ్యాలో బోధపడక, కాలుస్తున్న సిగరెట్‌ని కసిగా, విసురుగా నేలకేసి కొట్టాడు.

కిళ్లీ కొట్టాయన నారాయణకేసి వింతగా చూశాడు.

"బండి వచ్చేసింది బాబూ! ఇంకా యిక్కడే నిల్చున్నారేటి?" అన్నాడు కిళ్లీకొట్టువాడు. ఆ ప్రశ్న వెయ్యడంతో కేసి చూశాడు! అతని కళ్ళల్లో యెర్రని చారలు యేర్పడినయ్. మరో సిగరెట్ వెలిగించి, రిక్షాని పిలిచాడు, సూట్‌కేసు విసురుగా రిక్షాలో పడేసి, తనూ కూచున్నాడు.

"వూళ్లోకి పోవోయ్...." అన్నాడు.

"ఎక్కడికి బాబూ!" రిక్షావాడి ప్రశ్న.

"తిన్నగా పోనీయ్....నే చెప్తాగా!" విసుక్కున్నాడు.

రిక్షా కదిలింది. నారాయణ మెదడు నిండా ఆలోచనలే. ఆ ఆలోచనల్లో, తను జారవిడుచుకున్న అదృష్టం, ప్రతీకార వాంఛ, అన్నీ వున్నయ్.

వెళ్లి పోతున్న రిక్షాకేసి చూస్తూ, కిళ్ళీ కొట్టువాడు నవ్వుకున్నాడు.

*   *   *

ఆ రోజు సాయంత్రం, నారాయణ కాస్త పెందరాళే పార్కుకి వెళ్ళాడు. రాధని నిలదీసి అడగాలన్న వుద్దేశంతోనే వెళ్లాడు. ఆమె వస్తుందని, చాలా సేపు నిరీక్షించాడు. కాని, ఆమె రాలేదు. రోజూ అదే పార్కులో కలుసుకునే వాళ్లు వాళ్లిద్దరూను. ఆ రోజు యెందుకామె రాలేదో నారాయణకి అర్థం కాలేదు. ఆమె, కావాలని తనని వెర్రివెంగళప్పని చేసి మోసగించిందో, లేక పరిస్థితులు యెదురు తిరగడం వల్ల రాలేక పోయిందో, అతనూహించలేక పోతున్నాడు. అయితే వివరాలు తెలుసుకోవడం యెట్లా? ఆలోచించిన మీదట ఒక్కటే మార్గం అగుపించింది. ఆమె ఇంటికేసి వెళ్ళాలనుకున్నాడు. అటుకేసి నడిచాడు అయితేనేం, ఇంటి బైట ఆమె జాడే అగుపించలేదు. ఇంట్లో పలికి వెళ్ళడానికి గుండె ధైర్యం చాల్లేదు.

మరుసటిరోజు పార్కుకి వెళ్లాడు నారాయణ. రాధ అగుపించలేదు. అతనిలో విసుగు పెరుగుతోంది. మూడో రోజు, వాళ్ల చిన్న తమ్ముణ్ణి తీసుకుని రాధ వచ్చింది పార్కుకి. ఆమెను చూడగానే నారాయణ మనస్సు ఓ ప్రక్క ఉత్సాహంతో ఉప్పొంగిపోయినా, మరో ప్రక్క తనకి జరిగిన అవమానాన్ని తల్చుకొని కుమిలిపోయింది. ఏమైనా ఆమె రాకపోవడానికి కారణం ఏమిటో తెలుసుకోవాలన్న తహతహ అతనిలో పురకలు వేసే సరికి హుషారుగా అడుగులువేసి ఆమెని కలుసుకున్నాడు.

"హల్లో రాధా!" అన్నాడు మామూలు ధోరణిలో.

"హలో " అంది ముక్తసరిగ మంద హాసాన్ని అందిస్తూ. ఆమె ముఖంలో ఏ విధమైన తొట్రుబాటుగాని, భయంగాని ద్యోతకం కాలేదు.

"రామూ! నువ్వెళ్ళి కాస్సేపు ఆ పిల్లలతో ఆడుకునిరా!" అంటూ తమ్ముణ్ణి, అక్కణ్ణించి పంపివేసింది.


రాము, మరేం ప్రశ్నలు వెయ్యకుండా చల్లగా అక్కణ్ణించి జారుకున్నాడు.

"నన్నెందుకిలా మోసం చేశావు, రాధా?" ఆవేశంతో అడిగాడు నారాయణ. అతనికళ్ళల్లో ఎర్రని చారలు అస్పష్టంగా అగుపిస్తున్నయి.

రాధ ఆశ్చర్యపోలేదు, భయపడనూ లేదు. నారాయణకేసి సూటిగ చూసింది. సన్నగా మందహాసం చేసింది.

"మిమ్మల్ని నేనేం మోసగించలేదండీ నారాయణగారూ! కాని, నేను మోస పోకండా భగవంతుడే నన్ను రక్షించాడు. పతనావస్థకి దగ్గరగా పోతూ, మూఢమై, నన్ను నేను కాపాడుకున్నాను" అంది మెల్లగ.

నారాయణ మొహంలో రంగులు మారాయి.



"అంటే, యేమిటి రాధా నీ అభిప్రాయం? నిన్ను నేను మోసం చేస్తాననా నీ అనుమానం?" అన్నాడు. తన కలవరపాటుని పొక్కనీయకుండా.

"మోసం చేస్తారని కాదు నా భయం. పరిస్థితుల పరిణామానికి యెప్పుడూ బలి అయ్యేది స్త్రీయేగా! ఎందుకో మరి, ఆ భయం నాలో చోటు చేసుకున్నందువల్ల, ఆరోజు సాహసించి ఇంట్లోంచి బైటపడలేకపోయాను."

నారాయణ ఆమె మాటల్ని పూర్తిగ విశ్వసించలేకపోయాడు.

"మరి, ఆ భయం మనసులో పెట్టుకొని, నాతో యెందుకు చెప్పావ్, ఆ వుదయం మెయిలుకి వెళ్ళిపోదామని" విసురుగానే అన్నాడు. ఆమె కళ్ళల్లోకి కరకుగా చూస్తూ.

రాధ బరువుగా ఓ నిట్టూర్పు విడిచింది.

"అలా నేను చెప్పడం నిజమే అయితే, ఆరోజు రాత్రి నేనో కథ చదివాను. ఆ కథలో నాలాంటి ఓ యువతి ఓ అబ్బాయితో ప్రేమలో పడి, తన వాళ్ళందర్నీ విడిచి, ఆ అబ్బాయితో లేచిపోతుంది. అయితే, ఆమె త్యాగం బూడిదలో పోసిన పన్నీరయ్యింది. ఆ అబ్బాయి ఆమెను మోసగిస్తాడు. మరో గత్యంతరం లేక, ఆమె ఆత్మహత్య చేసుకుంది. ఆ కథ నాకు జ్ఞానోదయం కలిగించింది. నేను తప్పటడుగు వెయ్యబోతున్నానని, పతనమవ్వబోతున్నానని, ఆ క్షణంలోనే తెలుసుకోగలిగాను. అందుకే నా నిర్ణయాన్ని మార్చేసుకున్నాను" అంది నిబ్బరంగా.

నారాయణ మొహం క్రోధంతో ఎరుపెక్కింది. ఆమె చెప్పిందంతా అతను

నమ్మలేదు. కావాలనే ఆమె తనని మోస గించిందని అనుకున్నాడు. "ప్రతీ విషయం లోనూ మంచీ, చెడూ అన్నవి వుంటాయి రాధా! అన్నీ మనం పట్టించుకుంటు న్నామా! ఎవరో కల్పించి రాసిన ఏదో కధ, నీకు జ్ఞానోదయం కలిగించిందంటే, నేను నమ్మలేకండా వున్నాను. అటువంటి కథలు, యింతకుమునుపు యెన్నో చదివుంటావు. అటువంటివే కావు. ప్రేమించుకున్న యువతీ యువకులు, తమవాళ్ళకి దూరంగా యెగిరిపోయి, స్వేచ్ఛగా, సుఖంగా, సంసార జీవితాన్ని సాగించే కథలు కూడా చదివుంటావు. అటువంటి కథల్ని ఎందుకు నువ్వు ఆదర్శవంతంగా తీసుకోవు? అటువంటి కథలు నిన్ను ఉత్తేజపర్చడం లేదా? అందుకనే నీ మాటల్ని నేను నమ్మలేకపోతున్నాను" సూటిగా అన్నాడు నారాయణ.

"అంటే- మిమ్మల్ని నేను మనసారా వంచించానంటారా?" యెదురు ప్రశ్న వేసింది రాధ.


నారాయణ అప్పటికే చాలావరకు సహనాన్ని కోల్పోయాడు. తనలో రగులుతున్న అవమానాన్ని ఏదోవిధంగా చల్లార్చాలి అనుకున్నాడు.

"అది వేరే చెప్పనవసరంలేదు. నన్ను ప్రేమించినట్లు నీవు నటించావు. కేవలం కాలక్షేపానికి మాట్లాడుకున్నట్టుగ, లేచిపోవాలన్న నిశ్చయానికి తలూపి, నన్ను వట్టి దద్దమ్మను చేసి వంచించావు. ఇంత వరకూ నీగురించి నాకో సదభిప్రాయముండేది, కాని, యిప్పుడిప్పుడే నీ నిజరూపాన్ని తెలుసుకుంటున్నాను" నోటికొచ్చినట్టు వాగాడు నారాయణ. అది అతని తప్పుకాదు. అతను జారవిడుచుకున్న అదృష్టం ప్రభావమది.

నారాయణలో పెరుగుతోన్న అసహనానికి, రాధ నవ్వుకుంది.

"అయితే, మీరు చాలా పొరబడుతున్నారు నారాయణగారూ! ఎవరిశ్రేయస్సు వాళ్ళు చూసుకోవడం అవసరం కదా! మీరు మగవాళ్లు.. .మీరు దేనికీ భయపడనవసరం లేదు, ఏ విమర్శకి అయినా మీరు గురికానక్కర్లేదు. కాని, నాలాంటి అవివాహితులైన యువతుల జీవితం అరిటాకులాంటిది, అందుకే భయం. నిజం చెప్పాలంటే, మిమ్మల్ని నేను మనసారా ప్రేమిస్తున్నాను. అందుకు నిదర్శనం కావాలంటే, మిమ్మల్ని చట్టబద్ధంగా వివాహం చేసుకునేందుకు నేనెప్పుడూ సిద్ధమే. వివాహం జరిగాక, మనం వెళ్ళిపోదాం యెక్కడికైనా...." అంది ధైర్యంగా.

నారాయణ మొహం మాడిపోయింది. ఆ పరిస్థితిని యెట్లా యెదుర్కోవడమో అతనికి అర్థంకాలేదు. రాధను తను పెళ్ళి చేసుకోవడమా? ఆ ఆలోచనే అతనికి వింతగా తోచింది. ఆమె బాధ్యత స్వీకరించే తాహాతు తనకెక్కడిది? నిజానికి



ఆమె బలహీనత ఆధారంగా తీసుకుని, ప్రేమపేరిట ఆమెను వలలో వేసుకుని ఆనందించాలనుకున్నాడేగాని, మనసా, వాచా, ఆమెని భార్యగా స్వీకరించి సంసార కూపంలో కూరుకుపోవాలన్న అభిప్రాయం తనకెప్పుడూ లేదు. అయితే, ఇప్పుడేం చెప్పడం? ఆమెని యెట్లా నమ్మించడం? ఆలోచనలతో కాస్సేపు సతమతమయ్యాడు.

"ఏమిటండీ ఆలోచన? జవాబు చెప్పరేం?" అంది రాధ మళ్ళీ.

కాస్తంత తడబడ్డాడు నారాయణ. "నిన్ను వివాహం చేసుకోడానికి నాకేం అభ్యంతరం లేదనుకో. అయినా అది ప్రస్తుతం అంత అవసరమా అని! ఉన్న ఊళ్లోకంటే యెక్కడికయినా పోయి, అక్కడే రిజిష్టరు మారేజ్ చేసుకోవచ్చునుగా! చదువుకున్న నువ్వుకూడా మరీ యింత ఛాందసంగా వుండడం బాగోలేదు" అన్నాడు పరిస్థితి తన అదుపులోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూ.

నారాయణ వాదన రాధని నమ్మించలేకపోయింది.

"ఉన్న ఊళ్లో అయితే తప్పేమిటి చెప్పండి? ఆడదాన్ని నేనే సిద్ధపడుతూ వుంటే, మీకు అభ్యంతరం వుండడంలో అర్థంలేదు. అంటే నన్ను మనస్ఫూర్తిగా భార్యగా స్వీకరించే అభిప్రాయం మీకు లేదన్న విషయం వ్యక్తమవుతోంది. అంతేకదండీ?" అంది ధైర్యంగానే నారాయణ మొహంలోకి చూస్తూ.

నారాయణ షాక్ తిన్నాడు. తన నిజ స్వరూపం బైటపడిపోతుందేమోనని కలవరపడ్డాడు. "నువ్వు నన్ను అర్థంచేసుకోవడంలేదు రాధా!" మరో సమాధానం దొరక్క అలా అన్నాడు.

నారాయణ [illegible]
యిప్పుడు అవగతమయ్యింది. తీక్షణంగా అతని మొహంలోకి చూసింది.

"మిమ్మల్ని యిప్పుడిప్పుడే అర్థంచేసికుంటున్నానండీ. అనవసరంగా మనం వాదించుకోవడంవల్ల ప్రయోజనం లేదు. నా మనసు విప్పి చెప్పాను నాతో మీరు ఏకీభవిస్తే, నేనెప్పుడూ వివాహానికి సంసిద్ధురాలినే. ఆ తిరువాతనే యెక్కడికైనా వెళ్ళడం ప్రసక్తి వస్తుంది. నా అభిప్రాయంతో మీరు ఏకీభవించకపోతే మీతో పరిచయానికే స్వస్తిచెప్పాల్సి వుంటుంది ఆలోచించుకోండి" నిబ్బరంగా అంది.

నారాయణ నిర్ఘాంతపోయాడు. అనుకూలంగా ఉండే కథ, అడ్డం తిరిగినట్టనిపించింది. ఆమెను మరోవిథంగా భయపెట్టే మార్గానికి తీసుకురావడానికి, ఆమెను బ్లాక్‌మెయిల్ చెయ్యడానికి ఆమె రాసిన ఉత్తరంకూడా తనదగ్గరలేదు. నిరుత్సాహపడిపోయాడు మనిషి. "మరీ మొండికెత్తిమాటాడుతున్నావు రాధా! పర్యవసానం ఆలోచించావా?" ఓ చిన్న బెదరింపులాంటిది విసిరిచూశాడు.

అమాయకురాలిలా అగుపించినా, అంత త్వరగా భయపడిపోయి కంగారుపడే మనిషికాదు రాథ.

"పర్యవసానం ఏమిటో నా కంటే ముందు మీరే ఆలోచించుకోవాలి నారాయణగారూ! మీ అర్థంలేని బెదరింపుకు [illegible]
అనుకుంటే అది కేవలం భ్రమే అవుతుంది. మీరు రాసిన ఉత్తరం ఒకటి నా దగ్గర పదిలంగా వుంది, అది చాలు మిమ్మల్ని ఇరికించడానికి. ఇంక మీతో వాదన నాకు అనవసరం. మీ అసలు రూపం తెలిసిపోయింది నా అదృష్టం బావుందిగాబట్టి, నేను తొందరపడలేదు, ఇక సెలవ్ ... నాలో ఆపాటి నిబ్బరాన్ని కలిగించినందుకు ఆ భగవంతుణ్ణిమొక్కుకుంటున్నాను. నాతో కనీసం మాట్లాడటానికయినా ఇంకెప్పుడూ ప్రయత్నించకండి వస్తా" అంటూ తమ్ముణ్ణి కేకేసి, విసురుగా యింటికేసి నడిచింది.

నారాయణ తెల్ల మొహం వేశాడు. ఇలా జరుగుతుందని అతనూహించలేదు, వెళ్ళిపోతున్న రాధ కేసి కళ్ళప్పగించి చూస్తూ శిలావిగ్రహంలా క్షణంసేపు నిలుచుండిపోయాడు, చేజారిన అవకాశాన్ని తల్చుకుంటుంటే అతనికి ఏడుపొచ్చినంత పనయింది, అంతలోనే రాధపై కోపమూ వచ్చింది. కాని ఏం చెయ్యగలడు? భగవంతుడ్ని తిట్టుకుంటూ అక్కడ్నుంచి నిష్క్రమించాడు నారాయణ.



సరాగమాల పోటీ 9

రూ 1260·00 ల బహుమతులు

శ్రీధర్ ప్రొడక్షన్స్ — **జీవితం**

పది బహుమతులు	480–00
నగదు బహుమతులు	150–00

శ్రీ గౌరీ ఎంటర్‌ప్రైసెస్ — **కన్నె వయసు**

పది బహుమతులు	480–00
నగదు బహుమతులు	150–00

ప్రవేశ రుసుము లేదు! టిక్కెట్లముక్కలు, కత్తిరించిన కూపన్లు పంపనవసరం లేదు.

అతి సులభం! సినిమా సంగీతంపై మీ అమూల్యాభిప్రాయాలు నిర్మాతల దృష్టికి తీసుకువస్తూ చక్కని బహుమతులు గెల్చుకొనటానికి మరొక అవకాశం!!

మూడే నిబంధనలు.

1. పాటలను ప్రత్యేకంగా గమనిస్తూ పై చిత్రాలను చూచి సంగీత' సాహిత్య, సన్నివేశాల దృష్ట్యా మీకు బాగా నచ్చిన పాటయేదో' ఏమీ నచ్చని పాటయేదో సకారణంగా నిరూపిస్తూ మీ విమర్శ ఇన్‌లాండ్ కవరులో ఒక ప్రక్కనే వ్రాయండి.
2. ఒక కవరులో ఒక సినిమా సంగీతం గురించి మాత్రమే వ్రాయాలి. కవరుపైన సినిమా పేరు, దిగువ విలాసం ఇంగ్లీషులో వ్రాసి గడువులోగా చేరేటట్లు పంపాలి. కవరు వెనుక మీ పూర్తి పేరు, విలాసం వ్రాయాలి (మీ పిన్‌కోడ్ నంబరుతోసహా.)
3. ఇన్‌లాండ్ కవరు రెండవ పేజీలో (అంటే కవరు ఒంటి పొరను ఉండగా అడ్రసు వ్రాసే చోటికి యెడమప్రక్క వుండే జాగాలో)

మీరు యింతకు ముందు నేను నడిపిన యే యే పోటీలలో గెలు పొందారో ఆ చిత్రాల పేర్లు వ్రాయాలి. ఇలా వ్రాస్తే అందిన బహుమతులే తిరిగి అందకుండా చూచుకోగలను.

పై వాటిలో ఏ ఒక్క నిబంధనా అతిక్రమించగూడదు.

ముగింపు తేదీ జూలై అయిదు, జూలై 15 వ తేదీకంతా నగదు మనియార్డరు ద్వారా, తక్కిన బహుమతులు (రూ. 48-00 ల విలువ చేయు పుస్తకాలు, రికార్డులు,) రిజిస్టర్ పోస్టులో విజేతల కంద గలవు. ఆగస్టు సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

V. A. K. RANGA RAO
2, SIXTH MAIN ROAD,
BHAKTAVATSALUNAGAR
MADRAS-600020.

సరాగమాల పోటీ (7) విజేతలు

దేశోద్ధారకులు: రూ 100-00 నగదు ఎమ్. షణ్ముగం, విద్యానగర్, రూ 50-00 నగదు కె. హరిప్రసాద్, తెనాలి. 1. డి. డి. ప్రియం, కర్నూలు. 2. కె. పెంచలయ్య చెట్టి, బంగారుపేట. 3. ఎస్. కృష్ణమూర్తి, తెనాలి 4. వి. సత్యనారాయణ, బాపట్ల 5. కె. వీరన్నశాస్త్రి, తె నా లి, 6. కొలాచలం సత్యవతి, తెనాలి. 7. ఎన్. గిరిజాదేవి, కవితం 8. ఎ. శేష గిరిరావు, బళ్ళారి 9. ఎస్. బలరాములు, హైదరాబాదు 10. జి. బి. మురళీకృష్ణ, విజయవాడ.

మల్లమ్మ కథ: రూ 100-00 నగదు వై. నరసింహారావు, కాసింకోట, రూ 50-00 నగదు జి. బలరామకృష్ణ 1. తీడ సూర్యనారాయణ. పిఠాపురం 2. డి. వీరాస్వామి, కత్తులగూడెం 3. డి. రాఘవేంద్రరావు కాకినాడ 4. కె. సత్యవతి, తెనాలి 5. పి. ఎస్. వారుపూడి 6. విశ్వనాథుని వెంకటసుబ్బారావు, గుంటూరు 7. డి. శేషగిరిరావు, పిఠాపురం 8. జి. తమ్మి రాజు, పిఠాపురం 9. ఎస్. వెంకటాచలం 10. ఇనుగంటి రామప్రకాశ్ కాకినాడ.

నిబంధనలను గమనించక యెన్నో పత్రాలుపరిశీలనార్హతను కూడ కోల్పోయినవి. ఈ సారయినా జాగ్రత్తగా చదివి అర్థం చేసుకొని వ్రాసిపంప మని కోరిక. కలకత్తానుంచి రికార్డులు సరిగ్గా రావటంలేదు కనుక కొందరికి బహుమతులు ఆలస్యంగా అందవచ్చు.

సినిమా

'భక్తతుకారాం'

అంజలీ పిక్చర్స్‌వారు అధిక వ్యయ ప్రయాసల కోర్చి అపూర్వ కళాఖండంగా రూపొందించిన 'భక్తతుకారాం' చిత్రం వెనుక ఆసక్తి కలిగించే ఎన్నో విషయా లున్నాయి. 'అంజలీ పిక్చర్స్' బ్యానర్ క్రింద 'భక్తతుకారాం' చిత్ర నిర్మాణం జరిగితే బాగుంటుందని సూచించినవారు ఆ చిత్ర కథానాయకుడు నటసామ్రాట్ నాగేశ్వరరావుగారే అవటం విశేషం. 'ఛత్రపతి శివాజీ' పాత్రకు ప్రముఖ తమిళ సినీనటుడు శివాజీగణేశన్‌ను అంజలీ పిక్చర్స్ అధినేతలు శ్రీ ఆదినారాయణ రావు, శ్రీమతి అంజలీదేవి కలిసినప్పుడు ఆయన సంతోషంగా ఒప్పుకోవడమే కాకుండా "నేనీ చిత్రంలో నటించినందుకు మీరేమీ పారితోషికం ఇవ్వరాదు. ఆఖరుకు నా సిగరెట్లు, మంచినీళ్ళు కూడా నేనే తెచ్చుకుంటాను" అన్నారట. తుకారాం చిత్ర నిర్మాణాన్ని ప్రారంభించేముందు, ఇదివరలో మరాఠీలోనూ, కన్నడంలోనూ తీసిన 'తుకారాం' చిత్రాలను చూసి 'The life and teaehings of Thukaram' అనే పరిశోధక గ్రంథంతో పాటు మరెన్నో గ్రంథాలు పరిశీలించటం జరిగింది. ఇదివరకటి చిత్రాలకు భిన్నంగా ఇప్పుడు సమర్పించబోయే 'తుకారాం' చిత్రకథను భక్తిరస ప్రధానమైనదిగానే కాక, మానవతా విలువలకు ప్రాధాన్యం ఇచ్చేలా చిత్రీకరించటం జరిగింది.

ఈ బృహత్తర ప్రయత్న ఫలితంగా ఒక అద్భుత చలనచిత్రంగా రూపొందించ బడిన ఈ చిత్రంలో 'తుకారాం' పాత్రలో పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు,



కల్పనాలయా వారి 'మేమూ మనుషులమే' చిత్రంలో జమున.



శ్రీ గౌరీ ఎం..ప్ ప్రైజస్ న్యూవేవ్ చిత్రం కన్నె వయసు" చిత్రంలో
రోజారమణి, లక్ష్మీకాంత్

ఆయన సరసన కథానాయకిగా అంజలీదేవి నటించారు చరిత్ర ప్రసిద్ధిగాంచిన శివాజీగా చలనచిత్ర పరిశ్రమ ప్రసిద్ధిగాంచిన శివాజీ గణేశన్ నటన ప్రత్యేకాకర్షణగా గల ఈ చిత్రానికి దర్శకత్వ బాధ్యత శ్రీ వి మధుసూదనరావు నిర్వహించగా, రచన వీటూరి చేపట్టారు నిర్మాత ఆదినారాయణరావే ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు ఈ చిత్రం త్వరలో లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలవబోతోంది.

డాక్టరే యాక్టరే కథకుడు!

చిత్రంగానే ఉంది మరి! డాక్టరు వృత్తికి యాక్టరు వృత్తి దగ్గరేమో గాని రచనా వ్యాసంగం కొంచెం దూరమంటారు! అది డాక్టరు ప్రభాకరరెడ్డి విషయంలో నిజం కాలేదు మరి. తెలుగు ప్రేక్షకులకు మంచి కథలు రెండింటినిప్పటికీ అందించారాయన విజయవంతమైన 'పచ్చని సంసారం' చిత్రకథ, అఖండ విజయం సాధించిన 'పండంటి కాపురం' చిత్రకథ యీ డాక్టరు యాక్టరు విరచితాలే! ఇప్పుడు మరో మంచి కథ రాసి దాన్ని మంచి చిత్రంగా మలుస్తున్నారు 'గాంధి పుట్టిన దేశం'గా మీ ముందుకొచ్చే యీ చిత్రంలో లత, జయంతి, ప్రమీల, కృష్ణం




రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ "డాక్టర్ బాబు"లో శోభన్ బాబు, జయలలిత

రాజు, డా॥ ప్రభాకరరెడ్డి, కె. వి. నాగేశ్వర రావు, త్యాగరాజు ముఖ్య తారాగణం లక్ష్మీదీపక్ డైరెక్ట్ చేస్తున్న యీ చిత్రానికి మాటలు ముద్దిపట్ల సూరి, పాటలు దాశరధి, నారాయణరెడ్డి, శ్రీ శ్రీ, గోపి. సంగీతం కోదండపాణి. ఛాయ అనంతరామ్ నిర్వహిస్తున్నారు పూర్ణా పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం విడుదలవుతుంది

అసలు! కొసరు!

పేరు సార్ధకం చేసుకొన్న దయానిధికి అసలు కొడుకుతోపాటు కొసరుగా పెంపుడు కొడుకు వున్నాడు. వచ్చిన చిక్కల్లా పెంపుడుకొడుకు బుద్ధిమంతుడై తండ్రిని సంతోష పెడుతుంటే, కన్నకొడుకు నీచుడై తండ్రికి బాధలు కొనరుతోసహా బహూకరిస్తున్నాడు మంచీ-చెడూ మధ్య, కన్నకొడుకు, పెంపుడు కొడుకు మధ్య సతమతమవుతున్న తండ్రిగా కళావాచస్పతి జగ్గయ్య నటన చూపిస్తోన్నది వాసంతి బి.ఎ. సమర్పించే 'మేమూ మనుషులమే' చిత్రంలో జమున, కృష్ణంరాజు నాయికీ నాయకులుగా తయా



సమత చిత్ర వారి "ఇదా లోకం"లో నాగభూషణం, ఆరతి, కాంతారావు.

రవుతున్న ఈ చిత్రంలో చంద్రమోహన్, ప్రమీల (తమిళంలో విజయఢంకా మ్రోగిస్తున్న 'అరంగేట్రం' చిత్ర కథానాయకి) రెండు ముఖ్య పాత్రలు ధరిస్తున్నారు. కె బాపయ్య దర్శకత్వమూ, పినిశెట్టి మాటలూ, ఆత్రేయ పాటలూ, ఎం ఎస్ విశ్వనాథన్ సంగీతమూ గల కల్పనాలయా వారి యీ చిత్రం శ్రీ ఫిలింస్ ద్వారా విడుదల అవుతుంది

తలిచేది ఒక్కటి...

అయితే జరిగేది మరొకటిగా ఉంటుంది, చాలా మంది విషయాల్లో అలాగే రాముడు ఒకడు ఈ రాముడు దశరథతనయుడు కాడు ఫల్గుణా కంబైన్స్ వారి చిత్ర కథానాయకుడు. మంచి ఆశయంతో మంచి పని ప్రారంభించిన రాముడు ఎన్నెన్నో మలుపులు తిరగవలసి వచ్చింది ఈ మలుపులన్నీ అద్భుతమైన కథగా రూపొందించింది జి వి జి ఆ కథను వెండితెరకెక్కిస్తున్నది పి ఏకామ్రేశ్వర రావు వెండితెరపై కన్పించబోయేది చలం, వాణిశ్రీ, యస్వీ రంగారావు, జగ్గయ్య, నాగేష్, సాక్షి రంగారావు, రామదాసు, కె. వి చలం, విజయలలిత మరియు జ్యోతిలక్ష్మి చిత్రం పేరు